Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 164 Issue No :164 | గురువారం Thursday | నవంబర్ 6, 2025 6 November 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

» శ్రీకాకుళం విమెన్స్ కాలేజీలో అదనపు గదులకు ప్రారంభం

» విద్యార్థులతో ముచ్చటించిన కేంద్రమంత్రి రామ్మోహన్

ప్రజాభూమి ప్రతినిధి, శ్రీకాకుళం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు. అందుకు వారికి తన సహకారం ఉంటుందని అన్నారు. బుధవారం శ్రీకాకుళం పట్టణంలో ఉమెన్స్ కళాశాలలో అదనపు భవనాల ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు.

- మిగతా 2లో..


## డిఇఓలు, ఎంఇఓలు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే

### విద్యా విధానంలో మార్పు రావాలి

» ఈనెల 27న సింగపూర్ కు ఉత్తమ ఉపాధ్యాయులు!

» డిసెంబర్ 5న మెగా పిటిఎంకు ఏర్పాట్లు చేయండి

» విద్యాశాఖపై రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఆధునాతన విద్యావిధానాలపై అధ్యయనానికి రాష్ట్రంలో 78మంది బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతలను ఈనెల 27వతేదీన సింగపూర్ పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై మంత్రి లోకేష్ బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...

ఈనెల 27నుంచి డిసెంబర్ 2వతేదీ వరకు వారంరోజుల పాటు ఉత్తమ ఉపాధ్యాయులు సింగపూర్ లోని ప్రముఖ స్కూళ్లను సందర్శించాలి, అక్కడి అధునాతన సాంకేతికలతో అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, క్లాసు రూముల్లో వాతావరణం తదితరాలపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి, రాష్ట్రంలో విద్యాప్రమాణాల మెరుగుకు

2 పేజీలో..



## బీహార్‌లో ఎన్‌డిఎ కూటమిదే విజయం

» మరోమారు ప్రజలు పట్టం కట్టబోతున్నారు

» ప్రజల్లో మార్పు గమనించానన్న మోడీ

ప్రజాభూమి ప్రతినిధి,న్యూఢిల్లీ : బిహార్‌లో గత ఇరవై ఏళ్లలో కనీవినీ ఎరగని విజయాన్ని ఎన్డీయే కూటమి ఈసారి సాధించబోతోందని, ఓటర్లు ఆ మేరకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. మరోమారు ఎన్‌డిఎదే బీహార్ అని అన్నారు. ప్రజల్లో కనిపిస్తున్న మార్పునకు ఇది సంకేతం అన్నారు. 'ఆటవిక రాజ్య' నేతలు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు.

2 పేజీలో..

## కార్తీక దీపాల కాంతిలో మెరిసిన ఇంద్రకీలాద్రి




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీ దుర్గా మల్లేశ్వరులకు బుధవారం ప్రదోషకాలంలో దీపోత్సవం వైభవంగా జరిగింది. కార్తీక దామోదరునికి ప్రీతిపాత్రమైన దీపోత్సవ దీప కాంతితో ఇంద్రకీలాద్రి మెరిసింది.

2 పేజీలో..

## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోస్టులు మృతి



ప్రజాభూమి ప్రతినిధి,ఛత్తీస్‌గడ్ : ఛత్తీస్‌గడ్‌లోని బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. బీజాపూర్‌లోని అనారం, మర్రిమల్ అడవుల్లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులను సైనికులు హతమార్చారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ముగ్గురు నక్సల్స్ మృతదేహాలను, ఘటనా స్థలం నుంచి భారీ సంఖ్యలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని ఎస్పీ పేర్కొన్నారు.



## రైతు చేయి పెట్టేదిగా ఉండాలి

### చేయి చాచే వాడిగా ఉండరాదు

» ఇదే మా ప్రభుత్వ విధానం. ఆ దిశలోనే పని చేశాం

» అందుకే విత్తనం నుంచి విక్రయం వరకు అండగా నిలిచాం

» రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం

» మద్ధతు ధర కోసం రూ.7800 కోట్లు ఖర్చు చేశాం

» బొత్స సత్యనారాయణ స్పష్టీకరణ

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం : ప్రజలు, రైతుల పట్ల కూటమి ప్రభుత్వం కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తోందని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖ పట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది తలెత్తినప్పుడు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడల్లా చేతులెత్తేయం చంద్రబాబు ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో

## ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

» రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం » పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అంటే రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు.

- మిగతా 2లో..

## పర్యాటకంగా మంగినపూడి అభివృద్ధి

» సముద్రతీరంలో సాగరహారతి పట్టిన మంత్రి



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో భక్తులు సముద్ర స్నానాలు చేసారు. సాగర సుప్రభాత హారతితో మంత్రి కొల్లు రవీంద్ర సముద్ర స్నానాలను ప్రారంభించారు.

- మిగతా 2లో..

## డబ్బులకు టికెట్లు అమ్ముకునే సంస్కృతి టిడిపిది కాదు

### రాష్ట్ర మంత్రి టీజీ భరత్



ప్రజాభూమి ప్రతినిధి,కర్నూలు : తెలుగుదేశం పార్టీకి కానీ టీజీ కుటుంబానికి కానీ డబ్బులకు టికెట్లు అమ్ముకోవాల్సిన అవసరం లేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఈమేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కార్పొరేటర్ ఎన్నికల్లో పార్టీకి డిపాజిట్లు ఇస్తేనే టికెట్లు ఇస్తారన్న పుకార్లపై ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఎవ్వరూ నమ్మొద్దని ఆయన తెలిపారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల్లో నమ్మకం పొందిన వారికే టికెట్లు కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు.

- మిగతా 2లో..

## అవినీతి నరేంద్ర సామ్రాజ్యంలో.. పార్ట్..1




» ప్రజాభూమి వార్తకు స్పందించిన అధికారులు

» ఇబ్రహీంపట్నం తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్వో నరేంద్రను నిలదీసిన పొలం తాలూకా వ్యక్తులు

» ఉండండి మీ స్థలం మీకు రాసిస్తాను... వీఆర్వో నరేంద్ర



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ(ఇబ్రహీంపట్నం) : ఇబ్రహీంపట్నం మూలపాడు తిలోచనాపురానికి చెందిన ఆళ్ల చిన్న రాము కు చెందిన రెండెకరాల 30 సెంట్లు స్థలం ఉందని చిన్న రాములు చనిపోగా నలుగురు కొడుకులు ఇద్దరు కూతుర్లు రెండు ఎకరాల 30 సెంట్లు తమ పేర్ల మీదకు రాయించుకుందామని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్ళగా అక్కడ అసలు విషయం బయటకు పోకింది. దీంతో చిన్న రాములు కుమారులు ఒక్కసారిగా కంగుతున్నారు. తమ తండ్రి కాయ కష్టం చేసి సంపాదించిన స్థలం వేరే వ్యక్తులకు ఎలా వెళ్లిందని ఆశ్చర్యపోయారు.

2 పేజీలో..

ప్రజాభూమి
గురువారం, నవంబర్ 6, 2025


# సంపాదకీయం

## అభినందనలు కాదు...ప్రోత్సాహం
# అందించండి !



మనదేశంలో క్రీడల్లో గెలిచాకనే అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతాయి. కానీ ఆడుకోవడానికి పాఠశాల స్థాయిలో లేదా కాలేజీ స్థాయిలో ప్రోత్సాహం మాత్రం అంతంత మాత్రమే. ఏ ప్రభుత్వం వచ్చినా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం అంటుందే తప్ప..ఆచరించి చూపడం లేదు. ఈ విధానం మారలి. క్రీడలకు ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలి. ఆర్థికంగా వారికి అండగా నిలవాలి. క్రీడ ఏదైనా నేర్చుకునేం దుకు అవసరమైన వసతులు కల్పించాలి. అప్పుడే భారత్ ప్రపంచస్థాయిలో సగర్వంగా నిలబడగలుగు తుంది. క్రీడాకరులు అందుకు సిద్దంగా ఉన్నారు. ఇటీవలి మహిళా క్రికెట్ కప్ విజేతల ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. ఇందులో ఆడిన వారంతా దేశం కోసం చెమటోడ్చారు. తాము పడ్డ కష్టాన్ని మరచిపోయి, దేశ కీర్తిపతాకను రెపరెపలాడించారు. ఈ క్రమంలో ఐదు దశాబ్దాల కలను భారత మహిళలు సాకారం చేశారు. ఆకాశమే హద్దుగా అద్భుత ప్రదర్శనతో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని అమ్మాయిల జట్టు ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచింది. అడ్డంకులన్నీ అధిగమించి, బలమైన దక్షిణాఫ్రికా జట్టును 52 పరుగులతో ఓడించడం ద్వారా భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించింది. దీంతో దేశం గర్వించింది. అయితే దీని వెనక ఒక్కో అమ్మాయి వ్యథాభరిత జీవితం ఉంది. క్రికెట్‌లో తాము రాణించడానికి వ్యక్తిగతం గా ఎంతో శ్రమించారు. ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. 1973లో మనదేశంలో మహిళా క్రికెట్ సంఘం ఏర్పడిన తర్వాత అంతర్జాతీయ పోటీల్లో భారత మహిళల ప్రస్థానం మొదలైంది. తొలితరం క్రికెటర్లు సొంత బ్యాటు, కిట్టు లేకపోయినా, జనరల్ బోగీల్లో ప్రయాణిస్తూ సొంత డబ్బులపైనో, చందాల పైనో ఆధారపడి దేశం తరపున ఆడారు. ఆ తరువాత స్పాన్సర్లు ముందుకు రావడం, 2005లో బిసిసిఐ పరిధిలోకి రావడం జరిగాయి. 2022లో పురుషుల, మహిళల జట్ల మధ్య వేతన సమానత్వాన్ని, మహిళల ప్రీమియర్ లీగ్‌ను ప్రవేశపెట్టడం, అంతర్జాతీయ క్రికెటర్లతో ఆడే అవకాశం లభించడం, ప్రతిభావంతులైన క్రికెటర్లు వెలుగులోకి రావడం వంటి పరిణామాలతో మహిళల క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లాయి. ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న కష్టనష్టాలు అన్నీ దేశం కోసమే అని చెప్పక తప్పదు. తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసమో లేదా డబ్బు సంపాదన కోసమో వారు ఆడలేదు. వారు భారత పతకాను ఎగరేయడం వెనక ఉన్న కష్టాలను తెలుసుకుని ప్రోత్సాహనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాలి. అవసరమైతే కేంద్రమే క్రీడలకు సంబంధించి ప్రోత్సాహక కమిటీని ఏర్పాటు చేసి ఇలాంటి కష్టాలను అధిగమించేలా చేయాలి. ఇకపోతే వరుసగా రెండుసార్లు అండర్- 19 అమ్మాయిల జట్టు ప్రపంచకప్ నెగ్గడం, తాజాగా సీనియర్ జట్టు విజయం సాధించడం మహిళా క్రికెట్‌లో ఉజ్వల భవితకు పునాది. ప్రపంచకప్‌లో వరుసగా మూడు పరాజయాలతో డీలాపడిన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో అమోల్ మజుందార్ కోచ్‌గా, మెంటార్‌గా అందించిన ప్రోత్సాహం ఆటగాళ్లలో మానసిక దృఢత్వాన్ని తీసుకొచ్చింది. వన్డే ప్రపంచకప్ టైటిల్ కొట్టడం లో ఆటగాళ్ల పాత్ర ఎంత కీలకమో.. తెర వెనుక కోచ్ పాత్ర అంతకుమించి ఉంటుంది. క్రీడాకారిణుల ఫిట్‌నెస్, జట్టు ఎంపిక, కెప్టెన్, ఆటగాళ్లకు దిశా నిర్దేశం, డ్రింక్స్‌బ్రేక్ సమయంలో కెప్టెన్‌కు ఎత్తుగడలను చేరవేయడం.. ఇలా ప్రతి విభాగంలో కోచ్ పాత్ర మరువలేనిది. ఇందుకు నిదర్శనమే వన్డే ప్రపంచకప్‌ను సాధించిన వెంటనే టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ పరిగెత్తుకొని వెళ్లి ఒక వ్యక్తి కాళ్లకు నమస్క రించి, ఆలింగనం చేసుకొని కన్నీళ్లు పెట్టుకోవడం. అతడు మరోవరో కాదు.. టీమిండియా హెడ్ కోచ్ అమోల్ మజుందార్. క్రికెటర్‌గా 21ఏళ్ల ప్రొఫెషనల్ కెరీర్‌లో ఏనాడూ జాతీయ జట్టుకు ఎంపకవ్వని ఆయన, ఇప్పడు కోచ్‌గా మహిళా జట్టుకు దిశానిర్దేశం చేస్తున్న తీరు అభినందనీయం. ఈ విజయంలో అతనిదీ ప్రత్యేక పాత్ర అని చెప్పక తప్పదు. మజుందార్ దేశవాళీ క్రికెట్ ఆడే క్రమంలో భారత క్రికెట్ జట్టులో మరో సచిన్ అవుతాడని భావించారు. దేశవాళీ క్రికెట్లో ముంబయి తరపున పరుగుల వరద పారించాడు. 'ది వాల్'గా పేరు తెచ్చుకున్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 171 మ్యాచుల్లో 11,167పరుగులు చేశాడు. ఇందులో 30సెంచరీల, 60అర్ధసెంచరీలు ఉన్నాయి. ఇక 113 లిస్ట్-ఎ క్రికెట్ మ్యాచుల్లో 3,286 పరుగులు కొట్టాడు. 3సెంచరీలు, 26అర్ధసెంచరీలు చేశాడు. కానీ ఆయనకు ఒక్కసారి కూడా టీమిండియా తరపున ఆడే అవకాశం దక్కలేదు. అయినా నిరుత్సాహానికి గురికాలేదు. భారత మహిళలజట్టుకు కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాక తన పూర్వ వైభవాన్ని రంగరించి క్రీడాకారిణులను మెరికల్లా తీర్చిదిద్దాడు. దీంతో భారత మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్ గెలవడంలో కోచ్‌గా కీలక పాత్ర పోషించాడు. భారత జట్టు కప్ గెలవడం వెనుక ఆయన కృషి, పట్టుదల ఎంత ఉందో అర్థం అవుతుంది. భారత జట్టుకు ఆడలేక పోయినప్పటికీ.. కోచ్‌గా తన కలను సాకారం చేసుకుని సంతృప్తిని పొందాడు. డిఫెండింగ్ ఛాంపియన్, అప్పటికే ఓసారి ఓడించిన ఆస్ట్రేలియా సెమీ ఫైనల్స్‌లో 338 రన్స్ చేయడంతో భారత్ ఓడిపోతుందని క్రీడా పండితులు అంచనా వేశారు. ప్రత్యర్థులంతా చుట్టుముడుతున్నా సహచరులు ఒక్కొక్కరు అవుటవుతున్నా అవరోధాల కు ఎదురొడ్డి ఆస్ట్రేలియాపై అజేయంగా 127 పరుగులుచేసి భారత్‌ను విజేతగా నిలపడంలో కీలక పాత్ర జెమీమా రోడ్రిగ్స్‌దే. 'ఐ వుడ్ లైక్ టు థాంక్ జీసస్' అన్న ఆమె మాటలను బట్టి ఆమె దైవబలంతో ముందుకు సాగారని గుర్తించాలి. కడపజిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల నల్లపురెడ్డి శ్రీచరణి లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా 9 మ్యాచ్‌లు ఆడి, 14 వికెట్లు తీయడం ద్వారా ప్రపంచకప్‌లో నాలుగో స్థానంలో నిలవడం ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లుసైతం ఆమె బౌలింగ్‌ను ఎదుర్కోవ డానికి ఆపసోపాలు పడటం ఆమె నైపుణ్యానికి నిదర్శనం. 22 వికెట్లతో మన దేశానికే చెందిన దీప్తిశర్మ మొదటిస్థానాన్ని దక్కించుకుని, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను సొంతం చేసుకుంది. అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణిగా వైస్ కెప్టెన్ స్మృతి మందాన నిలిచింది. గ్రూప్ దశలో బ్యాటింగ్‌లో స్మృతీ మంధాన, ప్రతీకా రావల్, అమన్‌జోత్, రిచా ఘోష్, బౌలింగ్‌లో దీప్తి శర్మ, క్రాంతిగౌడ్, రేణుకాసింగ్ సత్తా చాటారు. ఫైనల్స్ లో షఫాలీ వర్మ సూపర్ ఇన్నింగ్స్, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో, హర్మన్ ప్రీత్‌కౌర్ కెప్టెన్సీ ఇలా అందరి సమిష్టి కృషే జగజ్జేతగా నిలిపింది. జట్టులోని చాలామంది దిగువ మధ్యతరగ తివారే. శ్రీచరణి తండ్రి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో చిన్న ఉద్యోగి. గ్రామీణ నేపథ్యం నుంచి కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్ ఎదిగారు. మూడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న రేణుక, పోలీస్ కానిస్టేబుల్ కుమార్తె క్రాంతిగౌడ్, తన తండ్రి చెక్కిన బ్యాట్‌తో కెరీర్ మొదలు పెట్టిన అమన్‌జోత్ లాంటి వారంతా అనేక కష్టాలను ఎదురొడ్డి నిలిచిన వారే. ఇన్ని కష్టాల మధ్య కుటుంబ సభ్యులు, కోచ్‌లు లేదా ఇంకెవరైనా ప్రోత్సాహంతో రాణిస్తున్నారే తప్ప ప్రభుత్వ తోడ్పాటు, ప్రోత్సాహం కరువవుతున్నాయి. క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు, క్రీడాకారులు రాణించడానికి కావలసిన ప్రోత్సాహం ప్రభుత్వాల నుంచి రావాలి. వారిని రంగం మీద నిలిపి గెలుపుగుర్రాలుగా మలచాలి.

## డిఇఓలు, ఎంఇఓలు
# క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే

మనం ఏం చేయగలమో నివేదిక రూపంలో అందజేయాలని అన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి. గత ఏడాది మాదిరిగానే డిసెంబర్ 5వతేదీన మెగా పేరెంట్ టీచర్ మీట్ ను రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావ రణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి. ఇందులో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలి. విద్యార్థుల పనితీరును తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా లీప్ యాప్ ను డిజైన్ చేశాం, దీని పై విస్తృతంగా ప్రచారం చెయ్యాలని అన్నారు. డిఇఓ, ఎంఇఓలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలి. ఈ-ఆఫీసును బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలి. లీప్ -1 గైడ్ లైన్స్ కు అనుగుణంగా ఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ)పై వందరోజుల కార్యాచరణను సిద్ధం చేయండి. రాష్ట్రవ్యాప్తంగా కడప మోడల్ స్మార్ట్ కిచెన్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. నేషనల్ బెంచ్ మార్క్కు అనుగుణంగా పరక్, ఇతర విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా భవిత ఆటిజం సపోర్టు సెంటర్ల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీపై దృష్టిపెట్టాలి. ఇందుకోసం ఏర్పాటుచేసిన శాసనసభ్యుల కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్పులకు ఎంపికకు అవసరమైన 8వతరగతి విద్యార్థులను చైతన్యపర్చి వారికి ప్రోత్సాహం కల్పించాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు సూచించారు. అమరావతి లో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు, పబ్లిక్ లైబ్రరీల బలోపేతం, పాఠశాలల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరులశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయ రామరాజు, సమగ్రశిక్ష స్టేట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు చేయి పెట్టేదిగా ఉండాలి



తుపాన్ ప్రభావంతో రైతులు నష్టపోతే, నష్టం అంచనాకు క్షేత్రస్థాయిలో కనీసం పర్యటించలేదని ఆక్షేపించారు. పంటలు కోల్పోయిన రైతులకు ఇప్పటి వరకు ఒక్క రూపాయి పరిహారం కూడా ప్రకటించలేదన్న ఆయన, తెస్తున్న అప్పంతా ఏమవుతోందని నిలదీశారు. కాశీబుగ్గ ఆలయ ఘటన పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమన్న బొత్స సత్యనారాయణ, శాంతి భద్రతల పరిరక్షణలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తేల్చి చెప్పారు.

**ప్రెస్‌మీట్‌లో బొత్స సత్యనారాయణ** " అన్నం పెట్టే రైతన్న చేయి పెట్టేవాడిగా ఉండాలే తప్ప.. చేయి పట్టేవాడిగా ఉండదరాన్న స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలే వైయస్సాస్ కాంగ్రెస్ పార్టీ విధానం. మా హయాంలో అదే తరహాలో రైతులకు అన్ని రకాలుగా అండగా ఉన్నాం. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి అడుగులో రైతుల చేయి పట్టించుకుని నడిపాం. విత్తనం మొదలు పంటల అమ్మకం వరకు ఆర్బీకేలు రైతులకు తోడుగా నిలబడ్డాయి. ప్రతి ఎకరాకు పక్కాగా ఈ-క్రాప్ చేశాం. తద్వారా పంట పండించిన రైతులు అధిక వర్షాలు, కరువు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నష్టపోతే వారికి, ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందించే ఏర్పాటు చేశాం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు సంక్షేమాన్ని పూర్తిగా పక్కన పెట్టింది. ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించే విధానానికి స్వస్తి చెప్పి.. మరలా పూర్వపు పద్ధతిలో పంట ఇన్సూరెన్స్‌ను రైతులే కట్టాలనే నిబంధన తీసుకొచ్చారు. ఒకవేళ రైతులు కట్టకపోతే వారిని ప్రోత్సహించి.. కట్టేలా చేయాల్సిన ప్రభుత్వం ఆ పని చేయలేదు. ఇవాళ తుపాన్ ప్రభావంతో అధిక వర్షాలు వల్ల రైతులు పంట నష్టపోయారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తుపాన్ ప్రభావం ఉంది. వరి, అరటి, ప్రత్తి, చెరకు, పూలతోటలు అన్ని రకాల రైతులు నష్ట పోయారు. వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన మంత్రులు మాటలు మాత్రమే చెబుతున్నారు. ఎక్కడా చేతలు కనిపించడం లేదు. పంట పొలాల్లో నుంచి నీరు పోయినా ఇప్పటి వరకూ పంట నష్టంపై ప్రకటన చెయ్యలేదు. నష్టపోయిన రైతులకు ఎకరాకు ఇంత సాయం చేస్తామని భరోసా కల్పించే ప్రకటన ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకూ లేదు. రైతు శ్రేయస్సు గురించి ఆలోచించే మనస్సు ఈ ప్రభుత్వానికి లేదు. దీనిపై మాట్లాడితే మా మీద బురద జల్లుతున్నారు.ప్రభుత్వం మాపై బురద చల్లినా మేం ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటాం. మా పరిపాలనలో గత ఐదేళ్లలో మేం రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఇప్పుడూ అలాగే జరగాలని, రైతు నష్టపోకూడదన్నది మా విధానం. రైతులు కూటమి ప్రభుత్వానికి అవసరం లేదు. మీరు కరపత్రాలు వేసి మరీ ఇచ్చిన హామీలనే ప్రశ్నిస్తున్నాం? రైతులకు మంచి చెయ్యండి. అది మానేసి విమర్శలు చేస్తే ఎలా?.ఇక ఎల్లో మీడియాను చూస్తుంటే నవ్వాలో ఏడాలో కూడా అర్థం కావడం లేదు. చంద్రబాబు శక్తి ఉంటే తుపాన్ ను ఏపీ నుంచి దూరంగా విసిరికొట్టేవాడని మాట్లాడుతూ... చివరకు పాలనను అపహాస్యం చేస్తున్నారు. ప్రభుత్వం వచ్చి 18 నెలల కాలంలో అధిక వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఏ జిల్లాకు ఎంత నిధులిచ్చారు? రైతులకు ఏ మేరకు మేలు చేశారో ప్రభుత్వం ప్రకటించాలి. ఇన్సూరెన్స్ చేస్తే ఆ వివరాలు, ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లిస్తే ఆ వివరాలు వెల్లడించాలి?వ్యవసాయం, విద్య, వైద్యం మా ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలు. అది మా పార్టీ విధానం. ఉచితంగా రైతుల ఇన్సూరెన్స్ ప్రభుత్వం కట్టాలనేది మా విధానం. కూటమి విధానం రైతులే ఇన్సూరెన్స్ కట్టుకోవాలి. ఏ వర్గానికి ఏమి వద్దు అనేది కూటమి విధానం. విద్య, వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత. అధికారం ఉంది కదా అని వైద్య విద్యను అమ్మేస్తామనడం సరికాదు. పేదవాడు వైద్యవిద్యను ఎలా అభ్యసిస్తాడు? కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట అత్యంత దురదృష్టకరం. 15 నుంచి 20 వేల మంది భక్తులు వచ్చారు. కనీస పోలీసు భద్రత కల్పించలేదు. లా అండ్ ఆర్డర్ నిర్వహించే పరిస్థితి లేదు. ఇదేమని అడిగితే, ముఖ్యమంత్రి, మంత్రులు బాధ్యతారాహిత్యంగా అది ప్రైవేట్ ఆలయం అంటున్నారు. ఇవేం మాటలు!. ఏకాదశి పర్వదినాన జనాలు పెద్ద ఎత్తున వస్తారన్న చోట రక్షణ కల్పించాల్సింది ప్రభుత్వం కాదా? కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిరుపతి, సింహాచలంలో ఇదే రకమైన ఘటనలు జరిగాయి. రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం ఏమిటంటే, చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా ఇలాంటి ఘటనలే జరుగుతాయి. వైయస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో వైయస్.జగన్ హయాంలో ఎప్పుడైనా ఇలాంటి ఘటన ఒక్కటైనా జరిగిందా? కారణం.. ఏ పండగలు, ప్రత్యేక సందర్భాలు వచ్చినా తగిన ముందస్తు ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకున్నాం కాబట్టే ఇలాంటి ఘటనలు లేవు. ప్రజలు చనిపోయిన తర్వాత వచ్చి మాట్లాడుతున్నారు. ఇందుకేనా మీకు ప్రజలు అధికారం ఇచ్చింది? ప్రజలు ఒకసారి ఓట్లేసి గెలిపించిన తర్వాత అందరికీ ముఖ్యమంత్రే. ఆ స్థాయిలో ఉన్న వ్యక్తి అది ప్రైవేటు దేవాలయం అని మాట్లాడ్డం ఎంతవరకు సమంజసం? తిరుపతి, సింహాచలంలో ఇలాంటి ఘటనలు జరిగితే వాటి నుంచి మీరు ఏమి నేర్చుకున్నారు? ఎలాంటి చర్యలు తీసుకున్నారు? భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం ఏదైనా నిర్దిష్ట విధానం (ఎస్ఓపీ) రూపొందించుకుందా? దాన్ని విడుదల చేసిందా?. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ప్రజల కోసం పని చేయాలి. అది కాకుండా రాష్ట్రంలో ఏం జరిగినా వైయస్సార్సీపీ వారిని ఎలా ఇరికించాలా అని ప్రభుత్వం పని చేస్తోంది. మొంథా తుపాన్‌లో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవడంతో పాటు, కాశీబుగ్గ దుర్ఘటనకు కారణాలు ఏంటో, బాధ్యులెవరో సమాధానం చెప్పాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు.

# ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమైన సంస్కరణ చేశామని.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో రైతులను ఆదుకోవాలని నిర్ణయిం చామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడిం చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక సందర్భాల్లో ఏ విధంగా దళారులను ప్రోత్సహించినా పరిస్థితులను మార్చేందుకు కృషి చేశామన్నారు. రైతులతో మాట్లాడి ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తేమ శాతంలో పారదర్శకత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను.. 6 కోట్ల గోతాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కొన్ని సందర్భాలలో 6 నెలలు నుంచి 9 నెలల వరకు బకాయిలు ఇవ్వలేదని గుర్తుచేశారు. దాదాపు రూ.1670 కోట్ల బకాయిలు గత ప్రభుత్వం వదిలి వెళ్ళిందని విమర్శించారు. దాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో ఇచ్చామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే పేమెంట్ చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉదయం, 12 గంటలకు, 2 గంటలకు, 4 గంటలకు, 7 గంటలకు ధాన్యం అమ్మినా రోజు వారికి పేమెంట్ చేస్తున్నామని.. అంటే కేవలం 2 గంటల్లోనే డబ్బు చెల్లిస్తామన్నారు. సెలవు రోజుల్లో మాత్రం తదుపరి రోజు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. మాయిశ్చర్ రీడింగ్ విషయంలో బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఇస్తున్నామని... ఈ సీజన్‌లో రైతులు ఇప్పటికే ఈ సౌలభ్యాన్ని వాడుతున్నారని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 11 లక్షలు, డిసెంబర్‌లో 25 లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో మరో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. జనవరి నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌లలో గోధుమ కేజీ 18 రూపాయలకు అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. దీపం 2 పథకం విషయంలో నవంబర్ 30 వరకు 3వ విడత కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డ్‌లు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కౌలు రైతులకు 50 వేలు టారపాలిన్‌లు ఉచితంగా అందిస్తామని మంత్రి అన్నారు. చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. అసలు గతంలో వారు ఎంతమంది దగ్గర నుంచి కొనుగోలు చేశారో ఆ పార్టీ నేత చెప్పాలని డిమాండ్ చేశారు. 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమవి కాని ఆస్తులు రేషన్ కార్డు జారీలో చూపిస్తున్న మాట నిజమే అని అదంతా లెగసీ వల్ల వచ్చిందని.. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కందిపప్పు విషయంలో ప్రైస్ ఇంటర్వెన్షన్ అవసరం లేదని భావిస్తున్నామన్నారు. గోధుమ 1 కేజీ కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ రైస్ విషయంలో 5 నిముషాల్లో నిర్ధారణ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# కార్తీక దీపాల కాంతిలో మెరిసిన ఇంద్రకీలాద్రి

శ్రీ అమ్మవారి పంచహారతులు అనంతరం ఆలయప్రధాన రాజగోపురం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయచైర్మన్ బొర్రా రాధాకృష్ణ(గాంధీ) దంపతులు, ఈవో వీకే శీనానాయక్ దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు కోటి వత్తుల దీపాన్ని వెలిగించి హర హర మహా దేవ అంటూ మల్లేశ్వరస్వామిని కీర్తించారు. ప్రధాన ఆలయం ప్రాంగణం, ఘాట్ రోడ్ వినాయక స్వామి ఆలయం, సుబ్రహ్మణ్యస్వామి, నటరాజస్వామిఆలయప్రాంగాణాల్లో, మల్లేశ్వరస్వామి ఆలయప్రాంగణం, మహా మంటపం ముందు నుండి కనక దుర్గా నగర్ వరకు ఏర్పాటు చేసిన దీపాలను మొదటగా ఆలయఅర్చకులు పూజాకార్యక్రమం నిర్వహించి వెలిగించగా, భక్తులు మిగతా దీపాలు వెలిగించి దుర్గా మల్లేశ్వరులకు ప్రణతులు సమర్పించారు. భక్తుల భద్రత రీత్యా దేవస్థానంలో నాలుగు ప్రదేశాల్లో ప్రత్యేక వైద్య శిభిరాలు, అగ్నిమాపకశాఖ వారి ఆధ్వర్యంలో యంత్రాలు ఏర్పాటు చేసినట్లు, వైదిక శాస్త్రోక్తంగా కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ)తెలిపారు.కార్తీక మాసంలో భక్తులకు విశేషఫలం అందించే దీపోత్సవం కార్యక్రమం ను ఆధ్యాత్మిక వైశిష్యం తో, ఆలయ స్థానాచార్య, వైదిక కమిటీ ఆధ్వర్యంలో సంప్రదాయబద్దంగా నిర్వహించినట్లు ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలమండలి సభ్యులు బడేటి ధర్మారావు, గూడపాటి సరోజినీ దేవి, అవ్వారు శ్రీనివాసరావు, మోరు శ్రావణి, పి. రాఘవరాజు, ఎస్. సరిత, ప్రధాన అర్చకులు ఎల్. దుర్గా ప్రసాద్, ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకరబాబు, స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు శ్రీధర్ శర్మ పాల్గొన్నారు.

# అవినీతి నరేంద్ర సామ్రాజ్యంలో పార్ట్...1

ఈ విషయంపై సంబంధిత అధికారుల చుట్టూ తిరిగి తమ గోడును విన్నవించుకున్నారు. అయినా కూడా వారికి కనికరం కలగలేదు. కలెక్టర్ కార్యాలయంలో తమ యొక్క గోడును అర్జీ రూపంగా తెలియపరచగా సంబంధిత ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో కార్యాలయానికి తమ అర్జీ అందింది. కానీ అక్కడ కూడా వారికి న్యాయం జరగలేదు... అక్కడ వ్యక్తులే తమ స్థలాన్ని వారికి తెలియకుండా వేరే వ్యక్తులకు పని చేశారని, రెండు ఎకరాల 30 సెంట్లు గాను, 66 సెంట్లు భూమి ఉండటంతో , తమ భూమి కోసం పోరాటం చేశారు. ఇబ్రహీంపట్నం తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసే వీఆర్వో నరేంద్ర కనుసన్నల్లో నే తమ స్థలం కబ్జాకు గురైందని, తమ స్థలాన్ని తమకు ఇవ్వమని కోరినప్పటికీ మూడు లక్షల రూపాయలు డిమాండ్ చేసినట్లు, మీ స్థలం వేరే వ్యక్తులకు వెళ్ళింది వారికి కొంత మొత్తంలో డబ్బులు చెల్లించాలని, మీ స్థలం మీకు రావాలంటే స్థానిక ఎమ్మార్వో కి కూడా ముడుపులు అందించాలని, వీటన్నిటికీ కలిపి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలనిడిమాండ్ చేసినట్లు బాధితులు వాపోతున్నారు. కూలి నాలి చేసుకొని జీవిస్తున్న మమ్ములను మూడు లక్షలు అడిగితే ఎక్కడి నుంచి తేవాలని ఇబ్రహీంపట్నం తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం వీఆర్వో నరేంద్రను నిలదీశారు. దీంతో ఆయన నీళ్లు నమిలారు. పొలం తాలూకా వ్యక్తులు వీఆర్వో నరేంద్రను ప్రశ్నిస్తున్న సమయంలో అక్కడకు మీడియా రావటంతో ఆయన అక్కడ నుంచి జారుకున్నారు. బాధితులు చుట్టుముట్టి తమకు సమాధానం చెప్పాల అని నిలదీయడంతో ఎమ్మార్వో వస్తారు.. మీ స్థలం మీకు రాసిస్తానని సమాధానం ఇచ్చిన ఆయన మాటలకు నమ్మకం కుదరక , గత ఆరు నెలలుగా ఇదే మాట చెబుతూ, తమకు చదువు సంధ్యా రాదని, మమ్మలను మభ్యపెడుతూ మమ్ములను ఈ వయసులో మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మీడియాతో వారు వాపోయారు.దీనిపై ఉన్నతాధికారులు చొరవ చూపి నిజాలు నిగ్గు తేల్చి బాధితులకు న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరం ఎంతయినా ఉంది. దీనిపై తహశీల్దార్ వివరణ కోరేందు కు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేకపోవడం గమనార్హం.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాలలో తన తల్లి కూడా చదివారని తెలిపారు. స్టేట్‌లో అధికంగా ఈ మహిళా కళాశాలలో విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. రూ. 99 లక్షలతో 5 అదనపు తరగతి గదులు నిర్మించామని తెలిపారు. పిల్లల మైండ్ అభివృద్ధి చెందాలంటే అందరూ ఆటలు ఆడాలని కేంద్రమంత్రి అన్నారు. కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయసహ కారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల నుంచి కోరుకునేది ఒక్కటే అని.. యూత్ అంతా రాణించాలని ఆకాంక్షించారు. పిల్లలంతా పెద్ద పెద్ద లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పిల్లలంతా చదువు సమయంలో చదువు పైనే దృష్టి పెట్టాలని సూచించారు. వేదిక ఎదురుగా విద్యార్థులతో కలిసి నేలపైన కూర్చుని మరీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ముచ్చటించారు. అనంతరం కల్లేపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్రమంత్రి ప్రారంభించారు. కోతకు గురైన పెద్ద గనగళ్లవానిపేట వద్ద సముద్ర తీరాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించారు.


# డబ్బులకు టికెట్లు అమ్ముకునే సంస్కృతి టిడిపిది కాదు

ఇదే విషయాన్ని ఇప్పటికే నాలుగైదు సార్లు సమావేశాల్లో నాయకులు, కార్యకర్తలకు స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పినట్లు తెలిపారు. కార్పొరేటర్ టికెట్ ఇచ్చే ముందు సర్వేలు చేయించి అందులో మొదటి స్థానంలో ఉన్న వారికే టికెట్ కేటాయింపు జరుగుతుం దన్నారు. కార్పొరేటర్‌గా పోటీ చేసేందుకు అర్హత డబ్బు ఎంత మాత్రం కాదని, ప్రజల మనసు గెలిచిన వారికే టికెట్లు ఇస్తామని, ఇందులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. నాయకులు, కార్యకర్తల్లో గందరగోళం సృష్టిం చేందుకు పనికట్టుకొని ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తుంటారని మండి పడ్డారు. ఇలాంటి తప్పుడు మాటలు నమ్మొద్దని పార్టీ నాయకులు, కార్యకర్తలకు మంత్రి టీజీ భరత్ చెప్పారు. నాయకులం దరూ ప్రజల సమస్యలు, వార్డులో అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని ప్రకటనలో ఆయన కోరారు.

# బీహార్‌లో ఎన్‌డిఎ కూటమిదే విజయం

బిహార్లో తాను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రతిచోటా మునుపటి సభ కంటే భారీగా ప్రజలు వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. బిహార్‌లో భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తల్ని ఉద్దేశించి మంగళవారం ఆయన నమో యాప్ ద్వారా ప్రసంగించారు. 'మేరే బూత్.. సబ్‌సే మజ్‌బూత్' అనే సంకల్పంతో భాజపా మహిళా కార్యకర్తలు అమోఘమైన కృషి చేస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. బిహార్ ఎన్నికలను నేనెంతో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాను. అందువల్ల ఎన్డీయేదే గెలుపు అని ఖాయంగా చెప్పగలను. విజయంపై నాకెలాంటి సందేహం లేదు. పోలింగ్ మాత్రం ఇంకా పెరగాలని కోరుకుంటున్నాను. మహిళల సులభతర జీవనాన్ని మెరుగుపరడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్డీయే విజయం కోసం బిహార్ ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని చెప్పిన ఓ మహిళతో మోదీ మాట్లాడుతూ- పేదలు, దళితులు, మహా దళితులు, బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాల్లోనూ ఇదే భావన ఉందని అన్నారు.

# పర్యాటకంగా మంగినపూడి అభివృద్ధి



ప్రముఖ వేదపండితుల ఆధ్వర్యంలో సముద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర పవిత్ర సముద్ర స్నానం ఆచరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సముద్ర స్నానాలకు విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. లక్ష మంది పైబడి భక్తులు వస్తారని అంచనా వేసామని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సాగర హారతితో ఓ చక్కటి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టామన్నారు. తీర ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు నదీ స్నానాలు చేసి శివయ్యను దర్శించుకున్నారు. మహిళలు దీపాలకు వెలిగించి నదిలో వదులుతూ నదీ పూజలు చేస్తున్నారు. రాష్ట్రంలోని శివాలయాలు అన్నీ భక్తులతో కిటకిట లాడాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆ దేవదేవుడిని స్మరించుకుంటున్నారు.

# కూటమి ప్రభుత్వములోనే రైతులకు న్యాయం

❖ 6 కోట్ల గోతాలు సిద్ధం
❖ జనవరి నుండి గోధుమపిండి పంపిణీ
❖ ఇప్పటివరకు స్మార్ట్ కార్డ్లు 92% పంపిణీ పూర్తి
❖ రైతులకు 50 వేల టార్పాలిన్‌లు ఉచితంగా
❖ ఖరీఫ్ సీజన్‌కు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
❖ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**— మంత్రి నాదెండ్ల మనోహర్**

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి

కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణల తోనే రైతుకు న్యాయం జరిగిందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.బుధవారం విజయవాడ సివిల్ సప్లై భవన్ లో మంత్రి నాదెండ్ల మనోహర్మీడియాతో మాట్లాడుతూ ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని మంత్రి నాదెండ్ల తెలిపారు. అంటే రూ.12,200 కోట్లు విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. ఈ ఏడాది ధాన్యం కొనుగోలుకు 4041 రైతు సేవా కేంద్రాలు,3803 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, 16700 మంది సిబ్బందితో ధాన్యం కొనుగోలు సిద్ధమవుతున్నట్టు తెలిపారు.గత ఏడాది అనుభ



వాల దృశ్య 6 కోట్ల గోతాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం దాదాపు రూ.1670 కోట్ల బకాయిలు వదిలి వెళ్ళిందని, కొన్ని సందర్భాలలో రైతులకు చెల్లించాల్సిన ఆంబకాయలను 6 నెలలు నుంచి 9 నెలల వరకు ఇవ్వలేదని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతదాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో రైతు ఖాతాల్లో జమ చేసామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే రైతు ఖాతాలో నగదు జమ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. తేమ శాతం రీడింగ్ విషయంలో రైతులకు ఇబ్బంది లేకుండా ఒకే రకమైన కంపెనీ మిషన్లు వాడాలని నిర్ణయించినట్టు తెలిపారు. అవసరమైన చోట బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తన చేతిలోని ఫోన్ ద్వారా వాట్సాప్ లో " HI" అని మెసేజ్ చేసి ధాన్యం కొనుగోలుకు రైతు షెడ్యూల్ చేసుకున్న అవకాశం కల్పించామన్నారు. ఇక నుంచి ప్రతినెల, ప్రతి వారం ధాన్యం కొనుగోలు పై సమీక్షిస్తామన్నారు..ధాన్యం కొనుగోలు క్యాలెండర్నవంబర్ – 11 లక్షల మెట్రిక్ టన్నులుడిసెంబర్ – 25 లక్షలుజనవరి – 8 లక్షలుఫిబ్రవరి – 3 లక్షలుమార్చి – 4 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధమయ్యేలా క్యాలండర్స్ తయారు చేశామన్నారు. జనవరి నుండి రైస్ కార్డు దారులకు ఒక్కో కుటుంబానికి 1 కిలో గోధుమపిండి 18 రూపాయలకు పంపిణీ చేస్తామని మంత్రి ప్రకటించారు. ఇందుకోసం 2400 మెట్రిక్ టన్నుల గోధుమపిండి సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

దీపం -2 పథకం 3వ విడత లో ఇప్పటివరకు 90 లక్షల మంది లబ్ధి పొందారున్నారు. నవంబర్ 30 వరకు 3 వ విడత కొనసాగుతుందన్నారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ 2 లక్షల 39 వేల 169 మంది కుటుంబాలకు నిత్యావసరాలు అందించిందన్నారు.

ఇప్పటికే స్మార్ట్ కార్డ్లు 92 శాతం పంపిణీ పూర్తి అయిం దని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరి న వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. నవంబర్ మాసంలో వర్ష సూచనలు కారణంగా రైతులకు ఇబ్బంది లేకుం డా 50 వేలు టారపాలిన్‌లు ఉచితంగా అంది స్తామని మంత్రి అన్నారు.చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. . 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అది అబద్ధం ప్రచారం అన్నారు.. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు , డైరెక్టర్ గోవింద్ పాల్గొన్నారు.

## లండన్ లో సీఎం చంద్రబాబును కలిసిన ఎంపీ బీకే తనయుడు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని లండన్ పర్యటన లో తాజ్ హోటల్ లో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి తనయుడు బి కే సాయి కళ్యాణ్ కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్ప గుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ గా పరుగులు పెడుతున్న నేపథ్యంలో 75 ఏళ్ల వయసులో సీఎం చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన చేసి మన రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడానికి చేస్తున్న కృషి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రకంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పన దొరకడం అదృష్టమన్నారు. ఈ సందర్భంగా సాయి కళ్యాణ్ ను సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు.

## ఉచిత కంటి శిబిరముల కరపత్రాలు విడుదల.. రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగభూషణ

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం ఈనెల 9వ తేదీ పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ, వాటికి సంబంధించిన కరపత్రాలను రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ, రోటరీ క్లబ్ సభ్యులతో కలిసి పట్టణంలోని సాంస్కృతిక మండలి లో విడుదల చేశారు. వారు మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ కంటి శిబిరాలతో పాటు మరెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ పట్టణ గ్రామీణ ప్రజలలో



స్థిరస్థాయిగా మంచి గుర్తింపు పొందింది అని తెలిపారు. ఈ శిబిరం రోటరీ క్లబ్ తో పాటు శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు గోరకాటి పుల్లన్న, గోరకాటి పెద్దారెడ్డి, వారి కుమారుడు కోడళ్ళు గోరకాటి ప్రమీలమ్మ గోరకాటి రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. బీపీ, షుగర్ ఉన్నవారు పరీక్షలు చేయించుకుని రావలెనని తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత ఆపరేషన్, ఉచిత భోజనం, ఉచితంగా అద్దాలను కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి పట్టణాలలో పల్లెలలో శిబిర విజయవంతముకు కృషి చేయాలని తెలిపారు. శిబిరానికి వచ్చువారు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డు రెండు జిరాక్స్ కాపీలు మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు , మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.హరినాథ్, వి.శివయ్య ఎం. చంద్రశేఖర్ పెద్దారెడ్డి వై సుదర్శన గుద్ద తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

-బీఎస్పీ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా



ప్రజాభూమి, హిందూపురం టౌన్

జిల్లా కేంద్రానికి అన్ని అర్హతలు ఉన్న హిందూపురాన్ని వెంటనే జిల్లా కేంద్రంగా ప్రకటించాలని బహుజన సమాజ్ వాది పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ సర్కిల్ లో పెద్ద ఎత్తున బిఎస్పీ కార్యకర్తలు



నినాదాలతో అంబేద్కర్ సర్కిల్ నుండి మెయిన్ బజార్ గుండా తహసిల్దార్ కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించి అనంతరం రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఎస్పీ కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా హిందూ పురం టిడిపికి కంచుకోటగా మారిందనే ధీమాతో నందమూరి కుటుంబం వుందని పేర్కొన్నారు. అయితే అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యిందని విమర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలు ఇతర ప్రాంతా లకు తరలిపోతున్నప్పటికీ ఎమ్మెల్యేగా బాలకృష్ణ ఏమిచేస్తున్నారో అర్థం కాని పరిస్థితి దాపురించిందన్నారు. జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు మాట్లాడుతూ, నందమూరి బాలకృష్ణ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ కనీసం జిల్లా కేంద్రం సాధించుకోలేని అసమర్థ ఎమ్మెల్యేగా చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో నూతనంగా ఆరు జిల్లాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అందులో హిందూపురం పేరు లేకపోవడం దురదృష్టకరమన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో హిందూపురం జిల్లా కేంద్రం కావాలని డిమాండ్ చేసిన అప్పటి ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉన్న ఆయన హిందూపురం జిల్లా కేంద్రం సాధించడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం తగదన్నారు. నియోజవర్గ ప్రజల ఓట్లతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ కనీసం జిల్లా కేంద్రం కూడా తీసుకు రాలేదంటే ఆయనకు హిందూపురం ప్రాంతం ప్రజల పట్ల ఎంత అభిమానం ఉందో చెప్పనక్కర్లేదన్నారు. ఓట్ల కోసం ప్రతిప క్షంలో ఉన్నప్పుడు ఓ మాట అధికారంలో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడే ఎమ్మెల్యే బాల కృష్ణకు అలవాటైపోయిందని, అయితేహిందూపురం ప్రాంత ప్రజల గుణపాఠం చెప్పే సమయం ఆసన్న మైందని హెచ్చరిం చారు. శ్రీ సత్య సాయి జిల్లా పేరుతోనే హిందూపురం జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు బీఎస్పీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిఎస్పీ అధ్యక్షు లు రామాంజినప్ప, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణప్ప, సీనియర్ నాయకులు, న్యాయ వాది లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, సుబ్బరాయప్ప, మౌలాలీ ఖలందర్, బాబు, రాచపల్లి మూర్తి, కొండప్ప, నరసింహ మూర్తి, అనిల్, రవికుమార్, క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## రైతుల దీర్ఘకాల సమస్యకు పరిష్కారం

–పీఏబీఆర్ డ్యామ్ గేట్ల మరమ్మత్తులు త్వరలో ప్రారంభం
.పీఏబీఆర్ డ్యామ్ కుడి కాలవ గేట్ మరమ్మత్తులకు రూ.29 లక్షల నిధుల మంజూరు
-రైతుల కష్టమే మా కర్తవ్యం
–పీఏబీఆర్ గేట్ల మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేస్తాం..
మంత్రి సత్యకుమార్ యాదవ్



ప్రజాభూమి, ధర్మవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగా, అనంతపురం జిల్లాలోని పెన్నా అహోబిలం బ్యాలెన్స్ రిజర్వాయర్ (బి ఏ బి ఆర్) డ్యామ్ కుడి వైపు హెడ్ స్లూయిస్ గేట్ల అత్యవసర మరమ్మత్తుల కోసం ప్రభుత్వం రూ.29 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ ఆమోదం రాష్ట్ర ప్రభుత్వ జలవనరుల శాఖ తరఫున జారీ చేయబడింది. ఈ పరిపాలనా అనుమతితో ప్రభుత్వం నీటి నిల్వ సామర్థ్యాన్ని కాపాడుతూ, సాగునీటిని సమయానికి రైతులకు అందించే దిశగా చర్యలు ప్రారంభించింది. పీఏబీఆర్ డ్యామ్ అనేది ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు మండలాల రైతులకు జీవనాధారం. అయితే గేట్ల లోపాల కారణంగా గత కొన్నేళ్లుగా సాగు నీటి విడుదల ఆలస్యమవుతోంది. ఈ సమస్యను ప్రాధాన్యతగా తీసుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, వరుసగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అధికారులను పునరావృతంగా ఆదేశిస్తూ, అవసరమైన సాంకేతిక వివరాలను సేకరించి, నిధుల మంజూరుకు వ్యక్తిగతంగా కృషి చేశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్‌కు తక్షణ నిధుల విడుదలకు ఆదేశాలు జారీ అయ్యాయి. యుద్ధ ప్రాతిపదికన (వార్ ఫ్లోటింగ్) మరమ్మత్తు పనులు ప్రారంభమవుతున్నాయి. పనులు పూర్తయిన వెంటనే కుడి కాలవ ద్వారా సాగునీటి విడుదల జరగనుంది. ఈ చర్యలతో వేలాది ఎకరాల పంటలకు నీటి సరఫరా సాధ్యమవుతుందనే ఆశాభావం రైతుల్లో నెలకొంది. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "పీఏబీఆర్ డ్యామ్ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల వ్యవసాయానికి ప్రాణాధారం. గేట్ల సమస్యల వల్ల సాగు నీరు ఆలస్యం కావడం రైతులకు ఇబ్బందికరమైంది. ఈ పరిస్థితి కొనసాగకుండా అత్యవసరంగా చర్యలు తీసుకుని రూ.29 లక్షల నిధులు మంజూరు చేయించాం. పనులు త్వరగా పూర్తి చేసి నీటిని రైతుల పొలాలకు చేరేలా చర్యలు తీసుకుంటాం. రైతుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం," అని తెలిపారు.

## అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

బస్సులో ప్రయాణిస్తున్న జిల్లా పరిషత్ విద్యార్థులు మరియు కస్తూర్బా గాంధీ స్కూల్ విద్యార్థులు
9 గ్రామాలకు ఒకే బస్సు





బస్సు సర్వీసులు పెంచాలన్న విద్యార్థుల తల్లిదండ్రులు

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని చింతకుంట గ్రామానికి సమీపమున విద్యార్థులతో వెళుతున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది పుట్లూరు నుండి ఏపీ మోడల్ స్కూల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఎక్కించుకొని మడ్డిపల్లెకు బయలుదేరింది. చింతకుంట గ్రామం వద్ద బస్సు స్టీరింగ్ స్ట్రక్ కావడంతో బస్సు అదుపుతప్పి పక్కకు దూసుకెళ్లింది విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు కాగా 9 గ్రామాలకు ఈ ఒక్క బస్సు దిక్కని ఒక్క బస్సు కావడంతో అధికలోడుతో వెళ్తుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సు సర్వీసులు పెంచాలని సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే ప్రమాదం నాలుగు అడుగుల ముందు జరిగి ఉంటే విద్యుత్ స్తంభాలు ఉండడంతో పెను ప్రమాదం జరిగేదని ఆర్టీసీ వారు ఇప్పటికైనా సర్వీసులను పెంచాలన్నారు. ఉదయం విద్యార్థులు స్కూలుకు బయలుదేరటానికి మరియు స్కూలు వదిలిన తర్వాత తమ ఇళ్లకు వెళ్లాలంటే తొమ్మిది గ్రామాలను కలుపుతూ వెళ్లేసరికి చాలా సమయం పడుతుందని కావున ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు సర్వీసులను పెంచి విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా చూడాలని ఆయన సూచించారు.

## ముదిగుబ్బలో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

ప్రజాభూమి, ముదిగుబ్బ

కార్తీక పౌర్ణమి సందర్భంగా ముదిగుబ్బలో భక్తి ప్రపత్తి ఉట్టిపడింది. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు భక్తులు పోటెత్తారు. శ్రీ గణేశ హరిహర దేవాలయం, మలకవేముల శివాలయం, సప్త శేష శ్రీ సుబ్రమణ్య స్వామి ఆలయాలలో విశేష పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప, శివమాల, భవాని శెట్టి మాలధారణ దీక్షలు స్వీకరించిన భక్తులు వేదపారాయణం, మహా నీరాజనం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాయంత్రం లక్ష దీపోత్సవం, ఆకాశ దీపం, జ్వాలాతోరణం వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా జరిగాయి.



## జీవ ఎరువులతో భూమాతకు రక్ష

రసాయన ఎరువుల వల్ల నష్టాలపై అవగాహన కల్పించాలి
సబ్ డివిజన్, గ్రామస్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేయాలి
జిల్లాస్థాయి భూమాత రక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

రసాయన ఎరువుల స్థానంలో జీవ ఎరువులను (బయో ఫెర్టిలైజర్స్) ప్రోత్సహించాలని, వీటిని విరివిగా వాడేలా రైతుల్ని చైతన్య పరచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో జరిగిన జిల్లాస్థాయి భూమాత రక్షణ కమిటీ (మదర్ ఎర్త్ ప్రొటెక్షన్ కమిటీ) సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ... నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం భూమాత రక్షణ కార్యక్రమాన్ని (మదర్ ఎర్త్ ప్రొటెక్షన్ ప్రోగ్రాం) చేపట్టిందని చెప్పారు. ఇందులో భాగంగా జిల్లా, సబ్ డివిజన్, గ్రామస్థాయిలలో వివిధ శాఖల అధికారులతో భూమాత రక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. 12వ తేదీ నాటికి కమిటీలను ఏర్పాటుచేసి గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల వారీగా, సొసైటీల వారీగా ఎరువుల వినియోగాన్ని పరిశీలించాలన్నారు. రైతులకు రసాయన ఎరువుల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కలిగించాలని చెప్పారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు.డ్రోన్లు ఉన్న గ్రామాలలో లిక్విడ్ యూరియా/నానో యూరియా వినియోగించాలని చెప్పారు. ఎరువులు పక్కదారి పట్టకుండా ఈ కమిటీలు చర్యలు చేపట్టాలని, గతంలో కేసులు నమోదైన గ్రామాలు, సరిహద్దు గ్రామాలలో తప్పనిసరిగా కమిటీ సభ్యులు పర్యటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాస్థాయి భూమాత రక్షణ కమిటీ సభ్యులయిన జడ్పీ సీఈవో కె.కన్నమ నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి డిఎంఎఫ్ విజయ కుమారి, పోలీస్ అధికారి తిరుమలేశ్వర రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి త్రినాథ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవి కిషోర్, ఏ డి ఏ అనిత, ఎరువుల కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా వేదాద్రి, ముక్త్యాల క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

ప్రజాభూమి ప్రతినిధి, జగ్గయ్యపేట



పావన కృష్ణానదీ తీరమున ప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై నెలకొనియున్న ఎన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము నందు మరియు ముక్త్యాల శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానము కు బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినమును పురస్కరించుకొని తెల్లవారుజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పావన కృష్ణా నదిలో స్నానమాచరించి దీపాలు వెలిగించుకొని, శివాలయములో అభిషేకములు జరిపించుకొని వేదాద్రిలో శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారిని, ముక్త్యాలలో శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారిని దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించుట జరిగినది. అదేవిధముగా వేదాద్రి దేవస్థాన ప్రాంగణములో భక్తుల సహకారముతో శ్రీ నృసింహ నామ సంకీర్తన ఏకహ భజన కార్యక్రమమును ఏర్పాటు చేయుట జరిగినది. వేదాద్రి దేవాలయమునకు విచ్చేసిన



యాత్రీకులందరికి దాతల సహకారముతో అన్నదానము ఏర్పాటు చేయుట జరిగింది. భక్తులకు అవసరమైన త్రాగునీరు ఏర్పాటు చేసి, దేవస్థాన పరిసరముల నిరంతర పారిశుద్ధ్యము కొరకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగినది. వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరా దత్తు పర్యవేక్షణలో కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు అధ్వర్యంలో పై కార్యక్రమములను నిర్వహిం చారు.శాంతి భద్రతలను ప్రత్యేకంగా పర్యవే క్షించిన పోలీస్ బృందాలు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలైన వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి, ముత్యాల భవాని ముక్తేశ్వర స్వామి వారి దేవాలయాలకు వేలాదిగా భక్తులు విచ్చేస్తారన్న అంచనాలతో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది నదిలో భక్తులు స్థానమాచరించే చోట ,దేవాలయంలో స్వామి వారి దర్శనానికి వెళ్లే ప్రాంతాలలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లను చేపట్టారు.

## తిరుమలగిరి లో కొత్త బీటీ రోడ్డు ప్రారంభించిన నెట్టెం రఘురాం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

ప్రజాభూమి ప్రతినిధి, జగ్గయ్యపేట



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి గ్రామం నుండి గోపినేనిపాలెం ఆర్ అండ్ బి రోడ్డువరకు బిటీ రోడ్డును డి ఎం ఎఫ్ టి నిధులతో, అంచ నా వ్యయం ₹1 కోటి రూపాయలతో నిర్మిం చినబీటీ రోడ్డును బుధవారంకేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సంయు క్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నెట్టెంరఘురాం ఎమ్మెల్యే రాజగోపాల్ లు మాట్లాడుతూతిరుమలగిరి గ్రామం అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ప్రతి అడుగు ప్రజల సౌకర్యార్థమే నని పేర్కొన్నా రు. గ్రామస్థుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన ఈ బీటీ రోడ్డు పూర్తయినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ రహదారి ద్వారా గ్రామస్తులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్‌కి తరలించుకోవచ్చని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభు త్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గం అంతటా రహదా రులు, విద్య, ఆరోగ్యం, నీటి సదుపాయాలు వంటి ప్రాథమిక వసతులను మరింతగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.అలాగే కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం సమగ్ర దృష్టితో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తున్నారని, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నారని చెప్పారు.పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.ప్రజల ఆశీర్వాదాలతో కూటమి ప్రభుత్వం మరింత బలపడుతుందని, ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 6, నవంబర్ 2025

## ఏ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుస్మిత రామనాథన్

**-శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు**




**ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం**

జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుస్మిత వారిని బుధవారం పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ అధ్వర్యంలో టీడీపీ నాయకులు స్థానిక డీఎస్పీ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేశారు ఈ సందర్భంగా పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ టీడీపీ సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు మాట్లాడుతూ పట్టణ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని సంఘ విద్రోహ శక్తులను అరికట్టే క్రమంలో ప్రభుత్వం తరపున పార్టీ తరపున అన్ని విధాల సహకరిస్తామని తెలియజేసారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరరావు సొసైటీ డైరెక్టర్ పాతూరి అంబేద్కర్ చెరుకూరి శ్రీధర్ గెడా సుబ్రహ్మణ్యం ఎన్ రాంబాబు శివశంకర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వడ్లపల్లి స్టేజి వద్ద "యమ" ద్వారం ఆహ్వానం

**-ఆర్ అండ్ బి అధికారులు స్పందించండి**

**ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట**



వడ్ల పల్లి అడ్డ రోడ్డు వద్ద ఏలూరు జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారిపై యమద్వారం అవగాహ పలుకుతుంది. ఉన్న గుంత ప్రమాద సూచిక కూడా లేదు. చిన్న కంచి వేసి సరిపెట్టేసారు స్థానికులు. రాత్రి వేళల్లో పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం పుష్కలంగా ఉంది. చీకట్లో ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్న వేగంగా వచ్చే వాహనాలకు ద్విచక్ర వాహనదారులకు పెద్ద ప్రమాదం తప్పదు? ఇప్పటికై ఈ రహదారి వద్ద అనేక ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం కూడా పెద్ద ఎత్తున జరిగింది. ఈ ప్రాంతం మూడు రోడ్లు, ఫ్యాక్టరీ జోను రాకపోకలు అనేకం జరుగుతూ ఉంటాయి. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక పంచాయతీ అధికారులైన, ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలు కాపాడాలని ఈ ప్రాంతపు వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు. అందుకు ప్రభుత్వ అధికారులు ముందుకు వస్తారని ఆశిద్దాం!.

## కోళ్ల వ్యర్థాల వాహనం సీజ్

**-ముగ్గురిపై కేసు నమోదు చేసిన దెందులూరు పోలీసులు**



**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**

కోళ్ల వ్యర్థాల రవాణాదారుల పైన చేపల చెరువులో వేసే కోళ్ల వ్యర్థాలను మేతగా వేసే యజమానుల పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని దెందులూరు ఎస్సై ఆర్ శివాజీ అన్నారు. బుధవారం 16 వ నెంబర్ జాతీయ రహదారి సత్యనారాయణపురం సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా హైదరాబాదు నుండి నిడమర్రు వెళుతున్న కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న ఐచర్ వ్యాన్ ను దెందులూరు ఎస్సై ఆర్ శివాజీ తనిఖీ చేసి పట్టుకున్నారు. పెదపాడు మండలం పెదపాడు గ్రామానికి చెందిన డ్రైవర్ తోపాటు గ్రామానికి చెందిన వాహన యజమాని వినయ్ రావు, నిడమర్రు చేపల చెరువు యజమాని విజయకృష్ణ లపై మొత్తం ముగ్గురిపై కేసు నమోదు చేసి ఐచర్ వ్యాన్ వ్యాన్ లోని చికెన్ వ్యర్థాలను సీజ్ చేయడం జరిగిందని దెందులూరు ఎస్సై ఆర్ శివాజీ తెలిపారు.

## కార్మికుల పని గంటల పెంచడం తప్పు

**ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ సంఘం టౌన్ ప్రెసిడెంట్ ఐఎఫ్ టి యు కాకర్ల శ్రీను**

**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**




కార్మికుల పనిగంటలు రెండు గంటలపాటు పెంచుతూ కార్మిక శాఖ రాష్ట్ర కమిషనర్ లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేయడం పట్ల ఏలూరు టౌన్ ప్రెసిడెంట్ కాకర్ల శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం దెందులూరులో విలేకరులతో మాట్లాడుతూ శ్రమను నమ్ముకుని ఎనిమిది గంటలపాటు నిరంతరం కార్మికులు పనిచేయటమే గగనమైన ఈ రోజుల్లో ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోకుండా అదనంగా మరో రెండు గంటలు పెంచడం పట్ల కార్మికులు, కర్షకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు అన్నారు. ప్రభుత్వం కార్మికులు వారి కుటుంబ సభ్యులు భద్రత భవిష్యత్తు పరిగణలోనికి తీసుకొని తక్షణమే ఇచ్చిన జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మొండి వైఖరితో ఇదే జీవోను అమలు చేయాలని చూస్తే రాష్ట్రంలో అన్ని కార్మిక సంఘాలను భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రకటిస్తామని కాకర్ల శ్రీను హెచ్చరించారు.

## ఘనంగా ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**

తెలుగుదేశం పార్టీ యువ నేత, దెందులూరు గ్రామానికి చెందిన దెందులూరు ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం తనయుడు, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు),తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, టిడిపి సీనియర్ నాయకులు బ్యాంక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్, బిసి సెల్ నాయకులు నున్న లక్ష్మణ్, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, యలమర్తి శ్రీనుబాబు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ జహీర్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లాయర్ భాస్కరరావు, గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు మహేష్ యాదవ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**కళింగగూడెం గ్రామంలో శ్రీవారి సేవకుల ఆధ్వర్యంలో**

# ఘనంగా శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

**ప్రజాభూమి ప్రతినిధి-ఆకివీడు**


ఆకివీడు మండలం కళింగ గూడెం గ్రామం నుంచి నేటికీ తిరుమల తిరుపతి శ్రీవారి సేవ ప్రారంభించి 18 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీవారి సేవకుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం 8-11-2025 స్థిరవారం స్థానిక శివాలయం సెంటర్ వద్ద జరిపించనున్నారు. కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్రపంచం నలుమూలల నంచి భక్తులు తరలివస్తారు. స్వామిని దర్శించుకోవడం గొప్ప భాగ్యంగా భావిస్తారు. ఇక దేవదేవుని సన్నిధిలోనే ఉండి ఆయన సేవలో పాలుపంచుకునే అవకాశం వస్తే అంతకంటే అదృష్టం ఏముంటుంది. శ్రీవారికి సేవ చేసే గొప్ప అవకాశం తిరుమల తిరుపతి దేవస్థానం కల్పిస్తుంది. అది అందరికీ తెలిసిన విషయమే అయితే ఈ గ్రామంలో ప్రప్రథమంగా పొన్నాడ సింహాచలం అనే వ్యక్తి భగవంతుని పట్ల భక్తి, విశ్వాసం, మరియు భక్తితో కూడిన అంకితభావంతో 2008 వ సంవత్సరంలో తిరుమల తిరుపతి శ్రీవారి సేవకు శ్రీకారం చుట్టారు. క్రమేపి కొన్ని బృందాలను ఏర్పరిచి ఆరోజు మొదలు ఈరోజు వరకు ప్రతి సంవత్సరం 50 మంది సేవకులు తగ్గకుండా ఈ గ్రామం నుంచి శ్రీ తిరుమల శ్రీవారి సేవకు తీసుకు వెళుతుండడం విశేషం. అంతే కాకుండా ఈ 50 మందిని 15 మందితో బృందంగా ఏర్పరిచి అనంతరం వీరు శ్రీవారి సేవలు (జనరల్) పరకామణి సేవ, లడ్డు ప్రసాద సేవ, అన్నప్రసాద వితరణ, ఉద్యోగుల క్యాంటీన్, కూరగాయలు తరగడం, ఫుడ్ కోర్టు, గోసేవ, పూలంగి సేవ, వైకుంఠం-2లో అన్నప్రసాదం, క్యూ లైన్లు, ఆరోగ్యం,



విజిలెన్స్, కల్యాణకట్ట, ఏఎన్సీ విచారణ, సప్తగిరి సత్రాలు, కొబ్బరికాయలు, పుస్తకాల విక్రయం, హెల్ప్‌డెస్క్, పాల పంపిణీ, ఆలయ శుభ్రత, తిరునామం ఇలా జనరల్ విభాగం లోని మరెన్నో సేవలలో పాల్గొనవలసి ఉంటుంది. అందుకని వీరు ఒక్కొక్క బృందానికి కొందరు బృంద నాయకులుగా వ్యవహరిస్తూ ఎవరికీ ఎటువంటి ఆపద కలగకుండా గ్రామం నుంచి తీసుకువెళ్లిన దగ్గర నుంచి గ్రామానికి తీసుకొచ్చేంత వరకు తగుజాగ్రత్తగాలు తీసుకుంటూ నిర్విరామంగా శ్రీవారి సేవలో కొనసాగుతూ నేటికీ 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం జరిపించుటకు నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమం దిగ్విజయం చేయడంలో శ్రీవారి బృందం నాయకులుగా వ్యవహరిస్తున్న టువంటి పొన్నాడ సింహాచలం, పొన్నాడ శివ శంకర్ ,పేడాడ రామ్మూర్తి, బగాతి శివ, కెల్లి నాగబాబు,బొడ్డుపల్లి చిన్నారావు ,సూర హరి బాబు, చింతాడ నాగరాజు, గురువెల్లి నారాయణ రావు, తాండ్ర రంగారావు, పైల సతీష్ , మెట్ట ఉమా మహేశ్వరరావు, ?బెండి వెంకన్న, తాండ్ర వేంకటేశ్వరరావు కళింగ గూడెం గ్రామస్తులు చుట్టుపక్కల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనున్నారు.

# మత్స్యకార సొసైటీ సభ్యులకు రేషన్ పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**



ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామంలో ముంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న మత్స్యకార సొసైటీ సభ్య కుటుంబాలకు రేషన్ సరుకులు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పంపిణీ చేశారు. ఏలూరు జిల్లా లో ఇటీవల ముంథా తుఫాన్ ప్రభావం వల్ల మత్స్యకార కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. జీవనాధారం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ, పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు బుధవారం బొర్రంపాలెం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మత్స్యకార సొసైటీలో సభ్యులైన కుటుంబాలకు ఆయన నిత్యావసర రేషన్ సరుకులు ం బియ్యం, కందిపప్పు, నూనె, కూరగాయలు, మరియు అవసరమైన వస్తువులు పంపిణీ చేశారు. తుఫాన్ ప్రభావంతో ఇళ్లు, పడవలు, వలలు దెబ్బతిన్న మత్స్యకారులకు ఆర్థిక మరియు సామాజిక పరంగా సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు.

"ప్రతి విపత్తు సమయంలో ప్రజలతో భుజంతో భుజం కలుపుకొని నిలబడ్డది మన కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. తుఫాన్ కారణంగా ఎవరూ ఆహారం, ఆశ్రయం లేక ఇబ్బంది పడకుండా ప్రతి కుటుంబానికి సరుకులు చేరేలా చర్యలు చేపట్టాం. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. మత్స్యకారులకు ప్రత్యేక ప్యాకేజీ అందించే దిశగా ప్రభుత్వానికి నివేదిక అందజేశాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన మండల అధ్యక్షులు ఆడప నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామ్మూర్తి, కూటమి నాయకులు కంపసాటి రమేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ అధ్యక్షులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా గౌడ సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్ చలమోల అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**

బీసీ సంఘం నాయకులు, గౌడ్ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ చలమోలు అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు దెందులూరు నియోజకవర్గం, ఏలూరు నియోజకవర్గం జిల్లా వ్యాప్తంగా అశోక్ గౌడ్ అభిమానులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అశోక్ గౌడ్ జన్మదినం సందర్భంగా చలమోల అశోక్ గౌడ్ కుటుంబ సమేతంగా పెద్ద తిరుపతిలోని స్వామివారి తొలిగడప దర్శనం కుటుంబ సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరు బాగుండాలని అతి వృష్టి అనావృష్టి కలగకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ బాగుండాలని అశోక్ గౌడ్ కోరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు విద్య, వైద్య ,రాజకీయ, బీసీ సంఘం పలు సంఘాల నాయకులు, రాజకీయ ప్రముఖులు ఫోన్ ద్వారా గౌడ సంఘం జాతీయ నాయకులు చలమోలు అశోక్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ అమరవీరుల స్మారక సభ

**ప్రజాభూమి ప్రతినిధి- బుట్టాయగూడెం**



సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో తగరం బాబురావు అధ్యక్షతన ఎంఎల్ పార్టీ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం పి.రామ నరసయ్య భవనంలో బుధవారం నిర్వహించిన సంస్మరణ సభలో ముందుగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధర్ముల సురేష్ పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం జరిగిన సభలో ధర్మల సురేష్, న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు కారం రాఘవ లు మాట్లాడుతూ న్యూ డెమోక్రసీ పార్టీ భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ పేద ప్రజల విముక్తి కోసం 1969వ సంవత్సరం నుండి ఈ ఏరియాలో పేద ప్రజల పక్షాన ఆదివాసీల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు. ఈ పోరాటాలలో పార్టీ నాయకులు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ రాజ్యం చేతిలోను, అనారోగ్యాలతోనూ మరణించడం జరిగిందన్నారు. అట్టి అమరవీరుల ఆశయ సాధన కోసం నేటి యువతీ యువకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి. భారతి. కె. పోతిరెడ్డి. అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి. అంతర్వేది గూడెం ఎంపీటీసీ సభ్యులు కొవ్వాసు గోవిందరాజు., సరియం మల్లయ్య. గోగుల పండు. చింతల కృష్ణ. కనుముల రాముడు. కురం నరసింహ. గురుగుంట్ల లచ్చిరెడ్డి. ప్రతాపరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో అధికారులు,**

## ప్రజా ప్రతినిధులు, స్థానిక కూటమి నాయకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్**



**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**

అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు నిర్వహణ పట్ల సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక కూటమి నాయకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. పెదవేగి మండలం వంగూరు గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న రోడ్లు, డ్రెయిన్లు నిర్వహణ పనులను స్వయంగా పర్యవేక్షించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో ఎప్పటికప్పుడు డ్రెయిన్లలో నిలిచి ఉన్న మురుగునీటిని తొలగించడం, సిల్టు తొలగింపు పనులు చేయడంతో పాటు రహదారుల పక్కన ఉండే గ్రాస్ కటింగ్, పిచ్చి మొక్కల తొలగింపు పనులను కూడా నిర్వహించడం పట్ల సంబంధిత పంచాయతీ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తద్వారా గ్రామాల్లోని ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఉండేలాగా కూడా చర్యలు చేపట్టవచ్చని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కూటమి నాయకులతోపాటు సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గోపన్నపాలెంలో వన సమారాధన



**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**

దెందులూరు మండలం గోపన్నపాలెం కనక దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా వన సమారాధన కార్యక్రమం జరిగింది. అమ్మవారికి పలు రకాల ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి, నూతన వస్త్రాలు ,పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, భవానీలకు ,గ్రామస్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# నార్వే పార్లమెంట్ సందర్శన మంచి అనుభవం

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

**ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు జిల్లా**



నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా భారత ఎంపీల బృందం మంగళవారం నార్వే పార్లమెంట్ ను సందర్శించారు. దేశ పార్లమెంట్ లో వివిధ సభా సంఘాలతో సమావేశమయ్యారు. విదేశీ వ్యవహారాలు, సాంస్కృతిక, రక్షణ, పరిశ్రమలకు చెందిన స్టాండింగ్ కమిటీ సభ్యులతో జరిగిన సమావేశాల్లో పాల్గొన్న పుట్టా మహేష్ కుమార్ బృందం, పార్లమెంట్ సమావేశాలు జరిగే తీరును సభా గ్యాలరీల నుండి వీక్షించారు. నార్వే పార్లమెంట్ సందర్శన మంచి అనుభవంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. నార్వేయన్ ఏజెన్సీ ఫర్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో డిజిటల్ పబ్లిక్ గూడ్స్ అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో భారత ఎంపీల బృందం పాల్గొంది. ఈ సమావేశంలో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ డిజిటలైజేషన్ ద్వారా భారతదేశంలో అమలు చేస్తున్న సేవలను వివరించారు...భారత ఎంపీల బృందం ఓస్లో లోని "నో ఐసోలేషన్" సంస్థను సందర్శించారు. ఇక్కడ వివిధ సమస్యలతో పాఠశాలకు రాలేని, గైర్హాజరైన విద్యార్థులను టెలిప్రెసెన్స్ రోబోట్ ద్వారా తరగతి గదితో అనుసంధానం చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఆ సందర్భంగా అక్కడి (ఏ ఒకటి) రోబోట్ ను ఆసక్తిగా తిలకించిన ఏలూరు ఎంపీ అది పనిచేస్తున్న తీరును సంస్థ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు.

## ఆధ్యాత్మిక సేవ ఆదర్శనీయం

**ఏలూరు ఆర్ సి ఎం పీఠాధిపతి డాక్టర్ పొలిమేర జయరావు**



**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**

దేవుని ఆజ్ఞలకు అనుగుణంగా 30 ఏళ్ల పాటు నిరంతరం ఆధ్యాత్మిక సేవ చేసిన దెందులూరు ఆర్ సి ఎం సీనియర్ ఉపదేశి పులిపాటి రాజు అభినందనీయులని ఆర్సిఎం ఏలూరు పీఠాధిపతి డాక్టర్ పొలిమేర జయరావ్ అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 30 సంవత్సరాలు పైబడి ఆధ్యాత్మిక సేవలందిస్తున్న ఉపదేశీలను ఉపదేశీల డైరెక్టర్ ఫాదర్ బాబు జార్జ్ ఆధ్వర్యంలో బుధవారం చేసిన సన్మాన సమావేశంలో భాగంగా రాజును పీఠాధిపతి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్ కరస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్ డీజీఎం దెందులూరు విచారణ కర్త ఫాదర్ జి అమ్మన్ రాజా ఫాదర్ ఇంజేపాల్ ఉన్నారు.

## తడి చెత్త,పొడి చెత్త పై అవగాహన
### జిల్లా పంచాయతీ అధికారి డి.శాంతలక్ష్మి

రాజోలు, ప్రజాభూమి ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి డి. సాంతలక్ష్మి తాటిపాక గ్రామంలో తడచెత్త మరియు పొడి చెత్త వేరుచేసే విధానంపై పారిశుధ్య కార్మికులకు బుధవారం అవగాహన కల్పించారు. అంతేకాకుండా తాటిపాక గ్రామమంతా పర్యటించి ఈ యొక్క తడిచెత్త పొడిచెత్త వేరుగా ఉంచాలని నేరుగా పారిశుద్ధ్య కార్మికులు ఇంటికి వచ్చి చెత్తను సేకరిస్తారని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ( ఆత్మ) కమిటీ చైర్మన్ గా పైడిపాల సూరిబాబు.
### 7న జగంపేట కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారోత్సవం




జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి

జగంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన క్లస్టర్ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైడిపాల సూరిబాబును వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ( ఆత్మ) కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. నవంబర్ 7వ తేదీ జగ్గంపేట గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం చైర్మన్ సూరిబాబు ఆహ్వాన కమిటీ సభ్యులతో కలిసి జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ఆహ్వాన పత్రాలను అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ పైడిపాల సూరిబాబు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గ సంబంధించిన ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూకు, వరుపుల సత్య ప్రభకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి లక్ష్మణరావు, పల్లికొండ భద్రం, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న టీడీపీ నేత చిలువూరి
### ఈతకోట శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు




ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి చెంతనే కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారిని బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు దర్శించుకున్నారు. బుధవారం కార్తీక మాసం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు దేవాలయాలను దర్శించారు. ఈతకోట దుర్గమ్మ ఆలయంలో దుర్గాదేవి దుర్గామాత అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఖండవిల్లి నారాయణచార్యులు (నాని) గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. సతీష్ రాజుకు ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణ. కమిటీ సభ్యులు యర్రంశెట్టి వీర వెంకట సత్యనారాయణ (కాసు) ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమేశ్వరుని దివ్య ఆశీస్సులు అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నానన్నారు.

## జగ్గిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కుడిపూడి శ్రీనివాసరావు
### కుడిపూడి శ్రీనివాసరావుకు పూలమాల వేసి శాలువాలతో సత్కరించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.




రావులపాలెం – వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం నుండి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా కుడిపూడి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన రావులపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియ జేశారు. అనంతరం జగ్గిరెడ్డి ఆయనకి పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 14న గోదావరి హారతి
### -తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి, దాస సాహిత్య ప్రాజెక్ట్ వారి సౌజన్యంతో గోదావరి హారతి ఏర్పాట్లు
### - కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత





కొవ్వూరు ప్రజా భూమి ప్రతినిధి

గోష్పాద క్షేత్రంలో నవంబర్ 14 న గోదావరి హారతి వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు .బుధవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో సమన్వయ శాఖల అధికారులతో గోదావరి హారతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ అక్టోబర్ 27వ తేదీ కార్తీక సోమవారం గోదావరి హారతి చేపట్ట వలసి ఉందని అయితే మొంథా తుఫాన్ వల్ల వాయిదా వేసినట్లు తెలిపారు. నవంబర్ 14వ తేదీ శు క్రవారం గోదావరి హారతి నిర్వ హించుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గోదావరి హారతులు నేపథ్యంలో నాగ హారతి, నక్షత్ర హారతి, కుంభ హారతులు ఉంటాయని ఆమె తెలిపారు. గోదావరి హారతికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసే విధంగా అధికారులను ఆదేశించామని తెలిపారు. భక్తులకు త్రాగునీటి సదుపాయం లైటింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతా ధికారులు హాజరవు తున్నందున ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను కోరడం జరిగింది. ప్రసాదాలు వితరణ కేంద్రాల వద్ద తొక్కిసలాట జరుగకుండా కౌంటర్లు విషయం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్నాన ఘట్టాలు, ఘాట్స్ వద్ద బారికేటింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను, మెడికల్ క్యాంప్ లో మెడికల్ ఆఫీ సర్ ఏర్పాటు చేయాలని, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వారికి సూచనలు చెయ్యడం జరిగింది. పంట్లులను ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులకి, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి, 15 బోట్లు ఏర్పాటుచేసి, వారినీ గుర్తించే క్రమంలో టీ షర్ట్ లు ధరింప చేయాలని మ త్స్యశాఖ అధికారులకు సూచనలు చేయడం జరిగింది. గోదావరి హారతి కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు గోదావరి హారతి కి హాజరయ్యే క్రమంలో అధికారులందరూ సహకరించి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి జి. దేవకుమార్, ఏడి, మత్స్య శాఖ, ఎస్.కె. దిల్షద్, తహసిల్దార్ ఎమ్ దుర్గా ప్రసాద్, ఇరిగేషన్ శాఖ ఎ. ఈ. మణికంఠ, దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రతినిధులు పంపన త్రిమూర్తులు, కలగర శ్రీనివాసు, తదితరులు పాల్గొ న్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిసిన అభివృద్ధి ప్రణాళిక సిబ్బంది

జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి.



స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిసిన జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక కార్యాచరణ సిబ్బంది. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు వివరిస్తూ స్వర్ణాంధ్ర 2047 మొదటి సూత్రం పి ఫోర్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రామ దత్తత గురించి విశ్లేషణ చేయడం జరిగింది. అందులో భాగంగా మల్లి సాల గ్రామాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచనల మేరకు ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు విభాగాల వారీగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మొదటిగా మహిళా శిశు సంక్షేమ శాఖ లో అంగన్వాడి సెంటర్లను అభివృద్ధి పరచాలని గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లను మోడల్ అంగన్వాడి సెంటర్లుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కోరారు. దీనికోసం నియోజకవర్గ పరిధిలో గల పారిశ్రామికవేత్తలను, ఎన్నారై లను, విద్యావేత్తలను మొదలగువారును నియోజకవర్గ అభివృద్ధికి సహకరించి ముందుకు వచ్చి స్వర్ణ జగ్గంపేట గా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే నెహ్రూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట అభివృద్ధి ప్రణాళిక అధికారి ఎన్ వివి సత్యనారాయణ, యంగ్ ప్రొబిషన్ విజయ్ కుమార్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు నియోజకవర్గ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నవరం సత్యదేవుడి గిరి ప్రదక్షిణలో ప్రసాద వితరణ, కూల్ డ్రింక్స్, మజ్జిగ ప్యాకెట్స్, మంచినీళ్లు ప్యాకేజ్ పంపిణీ చేసిన పాలచర్ల నాగేంద్ర చౌదరి
### భక్తులకు కూల్ డ్రింక్స్, ప్రసాదం పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, ప్రజాభూమి ప్రతినిధి.




అన్నవరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి రోజున శ్రీ సత్యదేవుడు రమాదేవిల గిరి ప్రదక్షిణ యాత్ర లక్షలాది మంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. మార్గ మధ్యలో కాలినడకన లక్షలాదిగా వెళుతున్న భక్తులకు స్వామివారి పల్లకి స్వామివారి రథం యాత్రలో పాల్గొన్న భక్తులకు జగ్గంపేట గ్రామానికి చెందిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి మజ్జిగ, పులిహోర, బిస్కెట్స్, రవ్వ కేసరి, కూల్ డ్రింక్స్, వాటర్ ప్యాకెట్ వంటి తినుబండారాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని వారి చేతుల మీదుగా భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ సత్యదేవుడు కృపాకటాక్షాలతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరికి ఏ రుగ్మతలు లేకుండా ఆ భగవంతుడు ఆశీస్సులు కరుణాకటాక్షాలు ప్రజలకు ఎల్లవేళలా లభించాలని మా ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మా ప్రియతమ యువనేత జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో ప్రతి సంవత్సరం గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలు, మంచినీళ్లు, కూల్ డ్రింక్స్, మజ్జిగ పంపిణీ కార్యక్రమం తీసుకున్నానని తెలియజేశారు.

## నవ జనార్ధన స్వామిని దర్శించుకున్న అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ రాజు దంపతులు

ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.




ఆలమూరు – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్ధన స్వామి ఆలయానికి అయినవిల్లి, అప్పన్నపల్లి ఆలయాల దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ ముదునూరి సత్యనారాయణ రాజు హైమా పార్వతి దంపతులు బుధవారం విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక మాసం కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ రాజు దంపతులు దర్శనానికి రావడంతో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవాన్ ఆచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ దంపతులకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ టెస్ట్ బోర్డ్ సభ్యులు, బొబ్బా రాంబాబు, చిన్నం సుబ్బలక్ష్మి, డి విజయలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, తారా దుర్గ భవాని, కట్ట శ్రీనివాస్, కొప్పాడి జైబాబు, సబ్బవరపు రావమ్మా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రెండు ఇళ్లు దగ్ధం
### సర్వస్వం కోల్పోయిన బాధితులు

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.



మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన కోట్ల రమణయ్య, ముత్యాల జయమ్మకు చెందిన రెండు ఇ ళ్లు బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలి బూడిదయ్యాయి, గ్రామస్తులు మేల్కొని మంటలను ఆర్పటంతో గ్రామానికి పెను ప్రమాదం తప్పింది. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు బాధితులు కార్తీక పౌర్ణమి స్నానాలను ఆచరించడానికి గోదావరి నది ఒడ్డుకు వెళ్ళిన క్రమంలో ఈ విద్యుత్ శాఖ వల్ల రెండు ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. రెవెన్యూ శాఖ అధికారులు సంఘటన ప్రదేశానికి వచ్చి జరిగిన ఆస్తి నష్టాన్ని అంచానా వేసి, బాధిత ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యంను వితరణగా అందించారు. భారీ మొత్తం లోనే ఆస్తి నష్టం జరిగింది వివిధ సామాగ్రి నగదు గోల్డ్ కాలి పోయాయని వివిధ రకాల డాక్యుమెంట్స్ పూర్తిగా దగ్ధమయ్యాయి కట్టు బట్టలతో బాధితులు దిక్కు స్థితిలో రోడ్డున పడ్డ దుస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని గ్రామస్తులు బాధ్యత కుటుంబాల వారు రోధిస్తూ విలపిస్తూ వేడుకుంటున్నారు.

## స్టోన్ క్రషర్ ధూళితో ఆందోళన చెందుతున్న రైతులు
### పీజిఆర్ఎస్ ఫిర్యాదు పై ఎంక్వయిరీ కొచ్చిన మైనింగ్ అధికారులు- పులిప్రసాద్



జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి.

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె కొత్తూరు గ్రామా పరిధిలో మూడు స్టోన్ క్రషర్ లు పంట పొలాల మధ్యన ఏర్పాటు చేసివున్నారు. ఈ క్వారీల బూడిద వచ్చి ప్రక్కనున్న రైతుల పంట పొలాలలో విపరీతంగా ఎగిసి పడిపోవడంతో వ్యవసాయపంటలు సరిగా పండడం లేదు. ఈమార్గం మన్యంవారి పాలెంనుండి కొత్తూరువరకువ్యవసాయ వుత్పత్తులను పొలాల నుండితెచ్చుకునే గ్రామీణరోడ్డు. ఈ రోడ్డులో 25టన్నులపైబడి బరువుగల భారీ వాహనములు24గంటలు ఏకధాటిగా నడవడం వలన వారికి సంబంధం లేని రోడ్డు గోతుల మయం చేస్తున్నారు. కనీసం వారికి అందుబాటులోవుండే బూడిద, చట్రువంటి వాటితో గోతులను పూడ్చుటలేదు. రైతులు ఆర్.పి.ఐ సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్ దృష్టికి తీసుకురాగా పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేయగా మైనింగ్ అధికారులు ఎంక్వయిరీకి వచ్చిరు .క్రషర్లనుండి విపరీతమైన డస్ట్ బయటికి వచ్చి రైతులు ఏ విధంగా బాధపడుతున్నారోస్వయంగా చూసారు. దీనిపై 15 రోజులలో నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని మైనింగ్ అధికారులు హామీ ఇచ్చారు .ఒకపక్క ప్రభుత్వాలు రైతే రాజు అంటున్నారు రైతు లేనిదే మనమే లేమని చెప్తున్నారు .అటువంటివి రైతును బాధ పెడుతుంటే అధికారులు ఏ విధంగా చూస్తూ ఉంటున్నారు అని పులి ప్రసాద్ అన్నారు.

## ది భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి
### గైడ్ కెప్టెన్స్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమ.




ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి

రావులపాలెం – పాఠశాలల్లో నిర్వహించాల్సిన ది భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని గైడ్ కెప్టెన్స్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమ పేర్కొన్నారు. రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 3వ తేది నుంచి నిర్వహిస్తున్న గైడ్ కెప్టెన్స్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆమె బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉమ మాట్లాడుతూ ప్రతి పాఠశాలల్లో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. అయితే పీఎంశ్రీ పాఠశాలల్లో మాత్రం తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోని 935 పీఎంశ్రీ పాఠశాలల్లో స్కౌట్ అండ్ గైడ్ యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో యూనిట్‌కు ఆరు నుంచి తొమ్మిదవ తరగతి వరకు 32 మంది విద్యార్థులను తీసుకుంటున్నట్లు తెలిపారు. అకడమిక్ క్యాలండర్ ప్రకారం ప్రతి పీఎంశ్రీ పాఠశాలల్లో తప్పనిసరిగా వారానికి రెండు తరగతులు నిర్వహించాల్సి ఉందన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణ అభివృద్ధి చేసేందుకు స్కౌట్ అండ్ గైడ్ ఉపకరిస్తుందన్నారు. కోర్సు కోఆర్డినేటర్ పి.రాంబాబు మాట్లాడుతూ తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన 91 మంది గైడ్ కెప్టెన్స్ ట్రైనింగ్ పొందుతున్నట్లు తెలిపారు. త్వరలోనే పీఎంశ్రీ పాఠశాలలకు చెందిన పెట్రోలింగ్ లీడర్స్ ట్రైనింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా ది భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి జె.రాజ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ కల్పన, ఎంఈవో పి.శ్రీనివాసరాజు, బేసిక్, అడ్వాన్స్ కోర్సుల ఎల్‌వోసీలు సుశీల, రజియా, ట్రైనర్స్ దుర్గామాధవి పాల్గొన్నారు.

## 8 న మోడరన్ ప్రైమరీ స్కూల్ లో కంటి వైద్య శిబిరం

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.



రామచంద్రపురం పట్టణం ముచ్చిమిల్లి రోడ్డులో గల ఎబిసి మోడరన్ స్కూల్ నందు ఈనెల 8న(శనివారం) మోడరన్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి.వి.రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 సంవత్సరాలుగా కంటి వైద్యంలో విశిష్టమైన సేవలు అందిస్తూ 3,50,000 మందికి పైగా శస్త్ర చికిత్సలు నిర్వహించి మెరుగైన కంటి చూపు అందించిన కిరణ్ కంటి ఆసుపత్రి అందిస్తున్న సేవలను రామచంద్రపురం పట్టణముతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా ఉపయోగించుకోవాలని కోరారు. నవంబర్ 8న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్, పాత రిపోర్టులు, ఫోన్ నెంబరు తీసుకొని రావాలని తెలిపారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని జి.వి. రావు విజ్ఞప్తి చేశారు

# దూరప్రాంతాలకు.. ప్రైవేటు బస్సులదే హవా!

- వరుస బస్సుల ప్రమాదాలతో అప్రమత్తమైన రవాణా శాఖ అధికారులు - గుంతకల్లులో మరింత కట్టుదిట్టం






ప్రజా భూమి ప్రతినిధి, గుంతకల్లు:

కర్నూలు నగర శివారు ప్రాంతం చిన్నటేకూరులో జరిగిన కావేరి ట్రావెల్స్ ఘోర ప్రమాదం మరువక ముందే తెలంగాణలో తాండూరు వద్ద, రాష్ట్రంలో శ్రీ సత్య సాయి జిల్లా, ఏలూరు జిల్లాలో వరుస బస్సు ప్రమాద సంఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా రవాణాశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాలోని ప్రైవేటు బస్సుల యాజమాన్యాలతో పాటు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలతో సోమవారం జిల్లా రవాణా శాఖ అధికారి వీర్రాజు సమావేశమై బస్సు నిర్వహణ విషయమై తగు జాగ్రత్తలు చెబుతూనే తీవ్రమైన హెచ్చరికలు చేశారు. ఆయా బస్సు యజమానులు, బస్సుల నిర్వహణలో ఏవైనా లోటుపాట్లు ఉంటే ఈనెల 10వ తేదీలోగా సరిదిద్దుకోవాలని హెచ్చరించారు. ఆపై జిల్లా వ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులపై పోలీసు శాఖతో కలిసి సంయుక్తంగా విస్తృతంగా తనిఖీలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో నియమ నిబంధనలను పాటించకుండా అవే లోటుపాట్లు ఎదురైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇదే తరహాలో గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ పరిధిలో గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు గుంతకల్లు మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.వి. రాజబాబు తెలిపారు. ప్రధానంగా గుత్తి, పామిడి మీదుగా, అలాగే గుంతకల్లు ప్రాంతం చూస్తే బళ్లారి జాతీయ రహదారి ఉంది. ఈ రహదారుల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో పోలీసు శాఖ సమన్వయంతో రవాణా శాఖ నిరంతరం తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. అవసరమైతే బ్రీత్ ఎనర్జీ మిషన్లు కూడా తెప్పించి మద్యం తాగి వాహనాలను నడిపేవారిని నిస్సంకోచంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని రెండో కేటగిరి పట్టణాలైనా గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ ప్రాంతాలకు చెందిన ప్రజలు విద్య, వ్యాపారం, ఉద్యోగ నిమిత్తం బెంగళూరు, తిరుపతి, హైదరాబాద్, చెన్నై, విజయవాడ తదితర ప్రాంతాల స్థిరపడ్డారు. నిత్యం ఇక్కడికి ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ సర్వీసులు లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ వాహనాలపైనే ఆధారపడుతున్నారు.

**నిబంధనలు తూచ్:** ప్రయాణికుల వెంట ఉండే లగేజ్ కి మాత్రమే బస్సులో అనుమతించాలి. వాణిజ్య వస్తువులు తీసుకెళ్లకూడదనే నిబంధనలు ఉన్నా.. ప్రైవేటు బస్సుల్లో వీటిని పట్టించుకోవడం లేదు. అన్ని సర్వీసుల్లో యదేచ్ఛగా సరుకులు రవాణా కొనసాగుతూ ఉండడం గమనార్హం. బరువైన వస్తువులు తీసుకెళ్లే వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నా పట్టించుకునే వారే కరువయ్యారు. అలాగే బస్సు డ్రైవర్లు మద్యం తాగి మితిమీరిన వేగంతో బస్సులు నడుపుతున్న సందర్భాలు మనకు ఎదురవుతున్నాయి. ఇలాంటి సందర్భం ఏలూరు జిల్లాలో భారతి ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైన సంఘటనతో తేటతెల్లం అవుతోంది. ఇకపోతే కాంట్రాక్టు క్యారేజీ అనుమతి ఉన్న బస్సుల్లో వ్యక్తిగత టికెట్లు వసూలు చేయరాదు. అయినా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉంటున్నాయి.

**మేల్కొన్న ఆర్టిఏ సిబ్బంది:** దసరా, దీపావళి పండుగల ముందు, ఆ తర్వాత ప్రైవేటు బస్సు సర్వీసుల సిబ్బంది విచ్చలవిడిగా అధిక చార్జీల వసూళ్లకు పాల్పడ్డారు. ప్రైవేట్ బస్సులకు ఫిట్ నెస్, సేఫ్టీ, పర్మిట్లు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పట్టించుకున్న వారు లేరు. ప్రస్తుతం కర్నూలు వద్ద కావేరి ట్రావెల్స్ బస్సుతో పాటు తెలంగాణలోని తాండూరు వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాదం, సత్యసాయి జిల్లా సోమందేపల్లి వద్ద జరిగిన ప్రమాదం, ఏలూరు జిల్లాలో భారతి ట్రావెల్స్ బస్సు ప్రమాదం జరిగిన నేపథ్యంలో జిల్లాలో రవాణా శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. సోమవారం నాడు జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో డిటిసి వీర్రాజు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, అలాగే ప్రైవేటు బస్సు యాజమాన్యాల తో భేటీ అయ్యి బస్సుల నిర్వహణ గురించి అవసరమైన సూచనలు చేశారు. లోటుపాట్లు ఉంటే ఈ నెల 10 వ తేదీ లోగా వాటిని సరిదిద్దుకోవాలని.. లేనిపక్షంలో ఆ తర్వాత జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు ట్రావెల్స్ పై విస్తృత తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఇందులో తిరిగి లోటుపాట్లు కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని కూడా హెచ్చరించారు.

**కేసులు నమోదు చేస్తాం:** గుంతకల్లు రవాణా శాఖ అధికారి కార్యాలయం (మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్) పరిధిలో గుత్తి, గుంతకల్లు, బళ్ళారి హైవే రహదారులు ఉన్నాయని గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజబాబు తెలిపారు. కర్నూలు నగర శివారులో కావేరి ట్రావెల్స్ ప్రమాద ఘటన, ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో చోటుచేసుకున్న బస్సు ప్రమాదాల ఘటన నేపథ్యంలో ఆయన 'ప్రజాభూమి' ప్రతినిధితో మాట్లాడారు. మధ్య రాత్రిలో తప్ప తాగి ద్విచక్ర వాహనదారులు రోడ్డు ఎక్కినా చర్యలు తప్పవన్నారు. మద్యం తాగి హైవే రోడ్డు ఎక్కి ప్రమాదానికి కారణం అయితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో కర్నూలు, తెలంగాణలో తాండూరు, ఏలూరు జిల్లాలో చోటుచేసుకున్న వరుస బస్సు ప్రమాదాల నేపథ్యంలో ఇప్పటికే గుత్తి, గుంతకల్లు, పామిడి, ఉరవకొండ ప్రాంతాలకు చెందిన ప్రైవేటు బస్సులు, ప్రైవేటు స్కూళ్ల యజమానులతో తాము సమావేశం అయ్యామన్నారు. గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ తదితర ప్రాంతంలోని ప్రైవేట్ బస్సు యజమానులు, డ్రైవర్లను పిలిపించి ప్రయాణంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించామన్నారు. వాహనం కండిషన్ తో పాటు ఇతర అనుమతి పత్రాలు ఉంటేనే బండిని తీయాలి. లేకుంటే వాహనాలను సీజ్ చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తున్నామని వివరించారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

## -మోకాళ్లపై నిలబడి ఏ.ఐ.ఎస్.బి నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ బి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ బుధవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో ఏఐఎస్ బి ఆధ్వర్యంలో మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పిపిపి విధానాన్ని రద్దుచేసి, ప్రభుత్వమే మెడికల్ కళాశాలలో నిర్వహించాలని కోరారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే పేద, సామాన్య విద్యార్థులకు వైద్య విద్య అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలు నిర్మించడం జరిగిందన్నారు. అయితే కొన్ని కళాశాలలు నిర్మాణాలు పూర్తి కాగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటన్నింటిని కూడా పిపిపి విధానం ద్వారా నిర్వహిస్తామని చెప్పడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సీట్లు అమ్ముకుంటున్నారని, వైద్య విద్య ను నిర్వీర్యం చేస్తున్నారని, తాము అధికారం లోకి వచ్చిన వెంటనే వైద్య విద్య ను సామాన్య, పేద విద్యార్థులకు అందుబాటు లోకి తెస్తామని,100 శాతం సీట్లు ప్రభుత్వ కోటాలోనే భర్తీ చేస్తామని అనేక మాటలు చెప్పి, ప్రస్తుతం వాటికి భిన్నంగా వ్యవహరించడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షలా మార్చే ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతామంటూ అనేక ప్రగల్భాలు పలికి, వాటినే ప్రైవేట్ పరం చేస్తామనే ఆలోచనలు దోపిడికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ బి నాయకులు పవన్, గోపి, భరత్ రెడ్డి, వినోద్, భాను ప్రసాద్ రెడ్డి, భార్గవ్, ఉమేష్, ప్రేమ్ కుమార్, మనోజ్, గిరీష్, మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సేవా ఘడ్ లో.. కన్నుల పండువుగా సాగిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, ఉమామహేశ్వరుల కళ్యాణోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి, గుంతకల్లు (గుత్తి):

గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి మండలం, చెర్లోపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సేవాఘడ్ లో వెలసిన బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ ఆలయంలో రజోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, ఉమామహేశ్వరుల కల్యాణ మహోత్సవం బుధవారం కన్నుల పండువుగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వార్లు, అమ్మవార్లకు ఉయ్యాలసేవా. పల్లకి సేవ హోమము. లక్షద్వీప అర్చన, 108 కేజీలతో అష్టలక్ష్మికి కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు జగన్నాధరావు, సేవాఘడ్ ధర్మకర్త, మహారాజ్ కర్ణాటక . వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్. ఉపాధ్యక్షుడు కేశవ నాయక్ అశ్వర్థ నాయక్. బాలా నాయక్. భూక్యా వెంకటరమణ నాయక్. డాక్టర్ శ్రీరాములు నాయక్. మీటు నాయక్. చక్రి నాయక్. బాలాజీ నాయక్. రామాంజనేయులు నాయక్. నారాయణ నాయక్. సుధాకర్ నాయక్. శివ నాయక్. మల్లికార్జున, మోతిచంద్ చౌహాన్, మహారాష్ట్ర రూప్లా నాయక్. ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ల నుండి అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## -ప్రముఖ ఈఎన్ టి వైద్య నిపుణులు శంకర్ నాయక్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ఆర్.పి.జి.టి రోడ్డులో ఉన్న అల్ హిలాల్ ఫంక్షన్ హాల్ లో 9వ తేదీ ఆదివారం నిర్వహించే ఈ.ఎన్.టి ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ ఎన్ టి వైద్య నిపుణులు శంకర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ, చెవి, ముక్కు, గొంతు సమస్యలతో బాధపడుతున్న పట్టణ, పరిసర గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని సంకల్పించి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వైద్య శిబిరంలో ఈ ఎన్ టి సమస్యలతో బాధపడుతున్న అందరిని నూతన సాంకేతికతో కూడిన వైద్య పరికరాలతో చెవి, ముక్కు, గొంతు ఎండో స్కోపీ ద్వారా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఆయా సమస్యలతో బాధపడుతున్న బాధితులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ రద్దు చేసే వరకు నిరసనలు ఆగవు

## - నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి దీపిక



ప్రజా భూమి, లేపాక్షి

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసే వరకు నిరసన కార్యక్రమాలు ఆగవని హిందూపురం నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ దీపిక పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నాయన పల్లి, బిసల మానేపల్లి పంచాయితీ గ్రామాల్లో మండల వైకాపా కన్వీనర్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి దీపికా మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. 2029 సాధారణ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్రంలో ప్రారంభమవుతుందన్నారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీ లను మంజూరు చేసి పనులు ప్రారంభించారన్నారు. అందులో ఐదు మెడికల్ కళాశాలలు ప్రారంభమయ్యాయి అన్నారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వం తనవారికి ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను అప్పగించి పేదలకు వైద్యం దూరం చేస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్ష పండులాగా తయారైందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణను గ్రామాల్లో ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డి, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు బషీర్, నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, రవీంద్రారెడ్డి, రంగారెడ్డి, రమేష్ రెడ్డి, నాయన పల్లి తిప్పన్న, లక్ష్మీనారాయణ రెడ్డి, శేషాద్రి రెడ్డి లతోపాటు పలువురు వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

## -పాఠశాల గుర్తింపు కార్డుల పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తానని సహాయ కార్మిక శాఖ అధికారి ఎన్.వి.రమణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం హిందూపురం పట్టణంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మున్సిపల్ ఓరియంటల్ పాఠశాలలో 300 మంది విద్యార్థులకు పాఠశాల గుర్తింపు కార్డులను తన సొంత నిధులతో ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే విద్యార్థులకు గతంలో కూడా మాదిరి దుస్తులు, వ్రాత పుస్తకాలు, భోజన పళ్ళెములు అందజేశామన్నారు. బాగా శ్రద్ధగా చదివి ఎక్కువ మార్కులు సంపాదించిన విద్యార్థులకు ఉన్నత చదువులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. పాఠశాలలో 580 మార్కులు పైన సాధించిన విద్యార్థులను బెంగళూరు నుంచి హైదరాబాద్ వరకు విమాన ప్రయాణం చేయిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబులం ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. గణిత శాస్త్రంలో 100% మార్కులు సాధించిన విద్యార్థులకు చారిత్రక నగరం హంపి పట్టణాన్ని సందర్శింప చేస్తామని గణిత ఉపాధ్యాయులు సిద్దగిరి శ్రీనివాస్ ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోత్సాహకాలను ప్రకటించారు. చదువుకోడానికి పేదరికం అడ్డు కాదని , చక్కగా చదువుకునే విద్యార్థులకు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# శనగల గూడూరు, తక్కల్లపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం





ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని శనగల గూడూరు, తక్కల్లపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి కాత్యాయిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పప్పుశనగ పంటలో తేమశాతం ఎక్కువగా ఉన్నది. కావున కొంచెం తేమ ఆరిన తర్వాత విత్తన శుద్ధి చెయ్యని రైతులు సాఫ్ ని రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి భూమి తడిచేలాగా స్ప్రేయింగ్ చేయవలెను. పప్పుశనగ లో వచ్చు శనగపచ్చ పురుగు నివారణకు తప్పనిసరిగా ఎమామెక్టిన్ బెంజోయేట్ 100గ్రాములు లేదా క్లొరాంట్రనిలిప్రోల్ 60 మీ.లి. ఏదో ఒకటి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ చిన్న నాగిరెడ్డి, ఎంపీఈఓ రాజ్యలక్ష్మి, సావిత్రి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో నిర్మలాదేవి

ప్రజాభూమి, పుట్లూరు.

ఎంపీడీవో కార్యాలయము నందు యం.పి.డి.ఓ నిర్మలాదేవి ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బంది అందరికీ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సమావేశం లో చర్చించిన ప్రధాన అంశాలు 1)ఈ కేవైసీ2) లేబర్ 3) ప్లానింగ్ నందు కొత్త పనులు గుర్తింపు 4) ఎస్సీ/ ఎస్టీ పనిరోజుల 5) 60 రోజులు దాటినా కుటుంబాలకు 100 రోజులు పూర్తి చేయుట 6) 7 రిజిస్టర్ అప్డేషన్ 8) హార్టికల్చర్ ప్లాంటేషన్ 9) కంపోస్ట్ పిట్స్ 10) ఇండివిజువల్స్ సోక్ పిట్స్ ఇతర అంశాలు గురించి రివ్యూ చేయడం జరిగింది ఈ సమావేశంలో ఏ.పీ.ఓ, ఈ. సి టి. ఏ లు, బియఫ్ టి లు కంప్యూటర్ ఆపరేటర్ లు ఫీల్డ్ అసిస్టెంట్ లో హాజరు కావడం జరిగింది.




# విజయవాడ కనకదుర్గమ్మ సేవలో: ఎమ్మెల్యే దగ్గుపాటి

## -కార్తీక పౌర్ణమి సందర్భంగా దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో పూజలు



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. టిడిపి నాయకులు, సన్నిహితులతో కలిసి ఆయన నేడు ఆలయానికి వెళ్లారు. అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్తీక పౌర్ణమి సందర్భంగా దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ స్వామివారిని దర్శనం చేసుకుని కార్తీక దీపం వెలిగించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మవారిని, స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా పయనించాలని ఆకాంక్షించారు. దుర్గా మల్లేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నానన్నారు.



# కార్తీక పౌర్ణమి సందర్భంగా మిట్టమల్లేశ్వరుని దర్శించుకున్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

## ఘన స్వాగతం పలికిన ఆలయ చైర్మన్, ఆలయ నిర్వాహకులు





ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి కి,అమ్మవారికి కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజామున నుండి భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేకాలు, బిల్వార్చనలు, భస్మాభిషేకాలు తదితర పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు శివ,రుద్రాస్వాముల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుధీకర్ రెడ్డి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎంపీ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చవ్వా దుష్యంత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ ఉపా ధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ లు హాజరయ్యారు. ముందుగా వేద పండితులచే గజమాల, దుశ్శాల వాలతో సత్కరించి కుంభ కలశంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ నిర్వహించి శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు విశేష పూజలు నిర్వహించి మిట్టమల్లేశ్వర స్వామి దీవెనలు అందుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ప్రతి ఇంటిలో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో దీప కాంతులతో పరమేశ్వరుని అనుగ్రహం కలగాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు.కార్తీక పౌర్ణమి కేవలం ఒక తిథి కాదు, అది భక్తి భావం నదిలా పొంగే ఒక పవిత్ర ఘడియ. హిందూ ధర్మ శాస్త్రాల ప్రకారం, చంద్రుడు తన పూర్ణ కళతో వెలిగే ఈ రోజు, దేవతలు సైతం గంగా నదిలో స్నానం చేసి శివుడిని ఆరాధించే పుణ్య దినం. ఆకాశం నిండుగా చల్లని వెన్నెల, భూమి నిండుగా వెచ్చని దీపాల కాంతి... ఈ రెండింటి కలయికతో సృష్టి మొత్తం పండుగ శోభను సంతరించుకుంటుంది అని తెలిపారు. ఆలయాలలో శివనామ స్మరణ, గంగా, గోదావరి వంటి పవిత్ర నదీ తీరాలలో వేలాది దీపాలు నీటిపై తేలుతూ, మనసులోని అజ్ఞానాన్ని చీల్చి, జ్ఞాన కాంతులను నింపుతాయి. ప్రతి మట్టి ప్రమిద చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తు చేస్తూ, మన జీవితంలో కొత్త వెలుగులు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్తీక పౌర్ణమి, చీకటిని తోలగించి, ఆశల వెలుగులను వెలిగించే ఒక అప రూపమైన ఆరాధన అని అన్నారు.ఈ కార్యక్రమం లో పాలక మండలి సభ్యులు,పొట్టిపాటి మాధవా చారి, కాంబోజి మల్లికార్జున ,ఆలయ ఈవో రమణ, కౌన్సిలర్ కోడి రమణ, అంబకపల్లి బాబు, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, జస్వంత్ నాని, వై సి పి నూర్ బాష్ అధ్యక్షుడు ఓ రసూల్, సురేంద్ర రెడ్డి, ఎండోమెంట్ అధికారులు ఆలయ నిర్వహకులు వైసీపీ నాయకులు కార్యకర్త లు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# మొంత తుఫాను వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సిపిఐ ,ఏపీ రైతు సంఘం డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఏఐకేఎస్) వైయస్సార్. కడప జిల్లా సమితి. భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) బద్వేల్ నియోజకవర్గ సమితి. రైతు సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎంవి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. బాలు, బద్వేల్ నియోజకవర్గ కార్యదర్శి పిడుగు మస్తాన్, పోరుమామిళ్ల మండల కార్యదర్శి రవికుమార్, కేశవ, నాయకులు సఫా, చాంద్ భాషా, విష్ణు, వెంకటసుబ్బయ్య లతో కూడిన బృందం పోరుమామిళ్ల, కాశి నాయన మండలాలలో వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించడం జరిగింది. పోరుమామిళ్ల మండలం రాజసాహెబ్ పేట,గ్రామానికి చెందిన రైతు కాసిం వల్లి నీట మునిగి కుళ్ళిపోయిన పసుపు పంటను , వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటను, రంగసముద్రం పంచాయతీలో గుర్రప్ప గారి పల్లె గ్రామానికి చెందిన, పోరుమామిళ్ల కిషోర్ కు చెందిన రోడ్డుపై గుర్రప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఆరబెట్టుకొని అమ్మేందుకు సిద్ధంగా ఉన్నా 170 క్వింటాలకు గాను 70 క్వింటాలు మొక్కజొన్న విత్తనాలు సగిలేరు నదిలోకి కొట్టుకొని పోవడం జరిగింది. కాశి నాయన మండలం ఆనం వారి పల్లె, చిన్నాయ పల్లె, బసనపల్లె సావిశెట్టిపల్లి ,గ్రామాలలో మొంత తుపాను వలన కురిసిన వర్షానికి దెబ్బతిన్న అరటి, పత్తి, కె.పి. ఉల్లి పంటలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంవి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. బాలు లు మాట్లాడుతూ మొంతా తుఫాను వలన కురిసిన వర్షానికి అరటి చెట్లు నేలకు పడిపోవడం జరిగిందని, విరిగిన పత్తి వర్షానికి గూడు కట్టుకొని పోయి రంగు మారి పనికి రాకుండా పోయిందని, పత్తి చేలు కూడా అధిక వర్షానికి దెబ్బ తినడం జరిగిందని, చిన్నాయపల్లె గ్రామంలో -350 ఎకరాలలో వేసిన , 20 రోజులలో కోతకు వచ్చే కెపి ఉల్లి పంట పూర్తిగా దెబ్బ తినడం జరిగిందని, పంటలు దెబ్బతిన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, ఒక ఎకరానికి 50 వేల నుండి 70 వేల వరకు పెట్టుబడులు పెట్టి పంటలు వేయగా వర్షానికి పంటలు పూర్తిగా దెబ్బ తినడం ఏమి చేయాలో దిక్కు తోచడం లేదని రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారని, మొంత తుఫాను వలన దెబ్బతిన్న పంటలు నమోదు చేయడానికి ప్రభుత్వం ఒకరోజు మాత్రమే గడువు విధించడం చాలా దుర్మార్గ కరమని, పంటలు దెబ్బతిన్న రైతులందరూ తమ పంటలను నమోదు చేసుకునేందుకు



వారం రోజులపాటు గడువు విధించాలని, ఈ క్రాప్ తో సంబంధం లేకుండా దెబ్బతిన్న పంటలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని, తిరిగి రబీ సీజన్లో రైతులు పంటలు వేయడానికి 90 శాతం సబ్సిడీతో విత్తనాలను, ఎరువులను, పురుగుమందులను రైతులకు అందించాలని లేనిపక్షంలో రైతుల పక్షాన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) పోరాటాలకు, ఆందోళనలకు సిద్ధమని హెచ్చరిస్తూ వారు మాట్లాడారు.

# వైభవంగా ఒంటిమిట్ట కోదండరాముని పౌర్ణమి కళ్యాణం

ప్రజాభూమి ఒంటిమిట్ట:

కడప జిల్లా ఒంటిమిట్టలోని ప్రఖ్యాత శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా బుధవారం సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. "ఆంధ్రుల అయోధ్య"గా ప్రసిద్ధి గాంచిన ఈ పవిత్రక్షేత్రంలో జరిగే కార్తీక పౌర్ణమి కళ్యాణాన్ని తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచీ వేలాది భక్తులు తరలివచ్చారు ప్రధాన అర్చకులు వీణా రాఘవా చార్యులు, సహజ సిద్ధంగా ఉదయం నుంచి విశిష్ట పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం సీతారాముల ఉత్సవమూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు ధరింప జేసి అద్భుతంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు, వేదఘోషలు మధ్య సీతమ్మవారికి శ్రీరాములవారు మాంగల్యధారణ జరపగా భక్తులు "జై శ్రీరామ్", "సీతారామ చంద్రమూర్తికి జై" అంటూ గోష్ఠి నినాదాలతో ఆవరణాన్ని



మార్మోగించారు.వేదపండితులు మంత్రోచ్చారణలతో కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా, భక్తులు రాములవారి ఆలయవైభవాన్ని కళ్లారా దర్శించుకుంటూ ఆత్మీయ ఆనందంలో మునిగిపోయారు. దేవస్థానం తరపున వచ్చిన భక్తులకు సీతమ్మ వారి ప్రసాదం అందజేయబడింది. అలాగే అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించి వేలాది మంది భక్తులకు టిటిడి అధికారులు ప్రసాదాలు, భోజన వసతి కల్పించారు.దేవస్థానం ప్రాంగణం కళ్యాణమండపం అలంకరణ ఆలయానికి మరింత శోభను చేకూర్చాయి. సీతారాముల కళ్యాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన భక్తులు తమకు లభించిన ఆధ్యాత్మికానందాన్ని వ్యక్తం చేస్తూ "ఇదొక దివ్యానుభూతి"గా పేర్కొన్నారు.ఈ సందర్భంగా టీటీడీ అధికారులు పౌర్ణమి కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.

## అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు




ప్రజాభూమి ఒంటిమిట్ట:

అన్నమయ్య జిల్లా రాజంపేటలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు బుధవారం ఉదయం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. సమాచారం మేరకు అధికారులు కార్యాలయానికి చేరుకుని, తలుపులు మూసివేసి సిబ్బందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది గత కొంతకాలంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పత్రాల నమోదు, నకలు ధృవీకరణ, మరియు ఇతర సేవల కోసం భారీగా లంచాలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు ఏసీబీ అధికారులకు అందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఏసీబీ తిరుపతి రేంజ్ అధికారి నేతృత్వంలో ప్రత్యేక బృందం ఈ ఉదయం తనిఖీలు చేపట్టింది దాడుల సమాచారం తెలిసిన కొందరు రైటర్లు (డాక్యుమెంట్ రైటర్లు) అప్రమత్తమై తమ షాపులను మూసివేసి పరారైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రస్తుతం అధికారులు సిబ్బంది వద్ద పత్రాలు, రికార్డులు, మరియు లావాదేవీలను సవివరంగా పరిశీలిస్తున్నారు ఏసీబీ దాడుల నేపథ్యంలో కార్యాలయ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దాడులపై ఏసీబీ అధికారులు అధికారికంగా వివరాలు వెల్లడించాల్సి ఉంది మరోవైపు, స్థానికులు మాట్లాడుతూ "ఇకపై ఇలాంటి అవినీతి అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలి" అని అభిప్రాయపడ్డారు.



# విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మృతి

ప్రజా భూమి పోరుమామిళ్ల :

వన్య ప్రాణాలను వేటాడేందుకు తాను అమర్చుకున్న విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన కాశినాయన మండలం వరికుంట్ల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలో వరికుంట్ల , జయన్న అనే వేటగాడు మంగళ వారం రాత్రి అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తి బీడు పొలం లో కొన్ని గుంతలు తీసి కట్టెలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని స్థానికులు నుంచి సమాచారం. వన్య ప్రాణాలను వేట కోసం నిన్న రాత్రి వెళ్ళిన వ్యక్తి విద్యుత్ తీగలు కింద శవం మై బుధవారం స్తానిక గ్రామస్తులు అయిన కొంత మంది పశువుల కాపరులకు కనపడంతో వెంటనే స్థానికులకు పశువులు కాపరులు తెలియజేశారు. రాత్రి సమయంలో ఇద్దరు వెళ్ళారా లేదా వరికుంట్ల , జయన్న అనే వ్యక్తే వెల్లడా అనే ప్రశ్నకు సమాధానం తెలియాల్సి ఉంది. సంఘటన జరిగిన ప్రదేశాన్ని విద్యుత్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు వెళ్లినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## 20 వార్డులో శుద్ధి నీటి ప్లాంటును ప్రారంభించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని 20 వార్డు బేతేలు చర్చి సమీపంలో పెనుగొండ తరుణ్ (చిన్న )నూతనంగా ఏర్పాటు చేసిన శుద్ధి నీటి ప్లాంటును బుధవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, పులివెందుల మున్సి పల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనో హర్ రెడ్డి, చవ్వా దుష్యంత్ రెడ్డి లు రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రజలకు స్వచ్ఛమైన నీటిని తక్కువ ధరకే అందిం చేందుకే ఈ శుద్ధి నీటి ప్లాం టును ఏర్పాటు చేయడం జరిగిందన్నా రు. ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ శుద్ధి నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకు ముందుగా పెనుగొండ తరుణ్ వారికి దుశ్శాలవాల తో, పూలహారాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ కోడి రమణ,అర్జున్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, వీరా రెడ్డి, రవికుమార్, చెన్నకేశవులు తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోరుమామిళ్లలో శ్రీశైలం దేవస్థానం బొట్టు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు ప్రత్యేక పూజలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

శ్రీశైలం దేవస్థానం బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు పోరుమామిళ్ళకు విచ్చేసి బద్వేల్ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ సుప్రజ తో కలసి మహబూబ్నగర్ మరాఠీ వీధిలో ఉండే ఆంజనేయ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నారిశెట్టి నాగేంద్ర, అసెంబ్లీ కో కన్వీనర్ పండరి, బిజెపి రాష్ట్ర. ఓబిసి నాయకులు రమణాచారి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, చెన్నయ్య, మండల కార్యదర్శి మోహన్ రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయరాం, మండల నాయకుడు తమ్మిశెట్టి రమణయ్య, జయరాంరెడ్డి, పల్లంశెట్టి అరుణమ్మ, కాశినాయన బిజెపి నాయకులు మనోహర్ రెడ్డి. ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, వారి సతీమణి తులసమ్మ పోరుమామిళ్ల గ్రామంలోని బ్రాహ్మణ వీధిలో వెలసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించుకు న్నారు. దైవదర్శనం అనంతరం ప్రధాన అర్చకులు కె. మధు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించగా, పండితుల నుంచి ఆశీర్వా దాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అనుబంధ విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, పొదిలి మస్తాన్ మనీ, పార్టీ నాయకులు రామిరెడ్డి, ఓబుల్ రెడ్డి, నారాయణరెడ్డి, వార్డు మెంబర్ హుస్సేన్ పీరా, గంగయ్య, షేక్ మస్తాన్, హరి చంద్రారెడ్డి, సయ్యద్, చెన్ను వెంకటసుబ్బయ్య, దేవస్థాన ట్రస్టు సభ్యులు మధు, భాస్కర్ రెడ్డి, మురళి, వెంకటసుబ్బయ్య, పార్టీ నాయకులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడం దారుణం

**పులివెందుల మెడికల్ కాలేజీ పరిస్థితిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ప్రభుదాస్**

ప్రజాభూమి,పులివెందుల

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దారుణమని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ప్రభుదాస్, రాధా కృష్ణ యాదవ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ పాల్ లు అన్నారు. బుధవారం విజయ వాడలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డి ఎం ఈ) కార్యాలయానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందంవెళ్లి అదనపు డీఎం ఈ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు కు అందజేశారు.ఈ సందర్భంగా డా. యం. ప్రభుదాస్ మాట్లాడుతూ పులివెందుల మెడికల్ కాలేజ్ అభివృద్ధి కోసం ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆధునిక వైద్య పరికరా లను ఇతర సంస్థలకు తరలించడం, సిబ్బందిని బదిలీ చేయడం వంటి చర్యలు కాలేజీ అభివృద్ధికి తీవ్ర,ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది అని పేర్కొన్నారు.ఇలాంటి చర్యలను వెంటనే పునఃసమీక్షించి, పులివెందుల మెడికల్ కాలేజ్ పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలనిఆయనను కోరారు. స్థానిక ప్రజల అవసరాలు,విద్యార్థులు,వైద్య సిబ్బందికి అనుగు ణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అనంతరండా. అంబటి నాగ రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూపులివెందుల మెడికల్ కాలేజ్ భవిష్యత్తును దెబ్బతీసే చర్యలు కొనసాగితే, ప్రజా మద్దతుతో పెద్ద స్థాయి ఉద్యమాలు చేపట్టడం తప్ప మాకు మార్గం వేరేది లేదన్నారు. మా లక్ష్యం కేవలం ప్రజా ప్రయోజనాన్ని పరిరక్షించడం మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలోపి. త్రివేణి రెడ్డి ,రాష్ట్ర మహిళా మహాసచివాల, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.పి. నితిన్ బాబు, నగర యువజన విభాగం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు
8
గురువారం 06 నవంబర్ 2025

## మడిబాక సర్పంచ్ కడివెళ్ళ చెంగల్ రాజు ఆధ్వర్యంలో వీధి దీపాలు ఏర్పాటు



ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు
తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని ఎంపీడీవో సౌభాగ్యమ్మ మరియు పిఎస్ గాయత్రి ఆదేశాల మేరకు మడిబాక గ్రామ పంచాయతీ రాజుల కండ్రిగ గ్రామంలో బుధవారం నాడు వీధి దీపాలు ఏర్పాటు చేశారు. మొంతా తుఫాన్ నేపథ్యంలో రాజుల గ్రామంలో వీధి దీపాలు మరమ్మత్తుల గురయ్యాయి. సర్పంచ్ దగ్గరుండి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజులకండ్రిగ గ్రామస్తులు ఎంపీడీవోకి మరియు పీఎస్ కి ముఖ్యంగా సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు...


## పేరడం గిరిజనులకు విద్యుత్ సౌకర్యం కల్పించండి- సిపిఎం

### - సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్దన్




ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు: సత్యవేడు మండలం పేరడం గిరిజన కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్దన్, సత్యవేడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి మేలుగు రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం సత్యవేడులోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ పేరడం దళితులు గిరిజనులు గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో 40గుడిసెలు వేసుకుని నివాసం ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్తు స్తంభాలు విద్యుత్ తీగలు వీధిలైట్లు వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. గిరిజనులు చంటి బిడ్డలతో విద్యుత్తు లేక చీకట్లోనే రాత్రింబవళ్లు నివాసం ఉంటున్నా కూడా అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాత్రిపూట పాముల బెడద తీవ్రంగా ఉందని ఆందోళన చెందారు. ప్రభుత్వం ఇటీవల విద్యుత్తు శాఖ ప్రైవేటు వ్యక్తులకు కాంట్రాక్ట్ పద్దతిలో ప్రతి గ్రామంలో స్తంభాలు విద్యుత్ తీగలు ఏర్పాటు చేస్తున్నారని వారి ద్వారానే పేరడం గిరిజనులు కూడా విద్యుత్ స్తంభాలు తీగలు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే విద్యుత్ శాఖ కార్యాలయాన్ని మండలంలోని గిరిజనులందరిని సమీకరించి ముట్టడిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో పేరడం గ్రామ కమిటీ కార్యదర్శి కృష్ణయ్య నాయకులు అనిల్ సునీల రోసిలిన్ భాస్కర్ సెల్వం కొల్లాపురి వెంకటేశులు వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి ఆకస్మిక తనిఖీ



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ
బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తిరుపతి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి బాల కృష్ణ నాయక్ ఆకస్మిక తణికి చేయడమైనది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చేటటువంటి ప్రతి ఒక్క రోగికి హెల్త్ రికార్డులో అప్లోడ్ చేసి డాక్టర్ ద్వారా వైద్యం పొంది సేవలను అందు కోవాలని తెలిపారు. దీని వల్ల ప్రతి ఒక్కరి యొక్క ఆరోగ్య పరిస్థితి ఆ రికార్డులు అప్లోడ్ చేయ పడుతుంది. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సంఖ్య పెంచాలని ఇన్ పేషెంట్లకు కే షీట్ ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరికి మర్యాద పూర్వకముగా సేవలు అందించాలని ల్యాబ్ పరీక్షలు అన్నీ కచ్చితంగా జరపాలని మిగిలిన వైద్య సేవలు అన్ని కూడా పూర్తిస్థాయిలో ప్రజల కు అందించాలని తెలిపారు. రాత్రి పూట కూడా అత్యవసర సేవలు, డెలివరీలు తప్పనిసరిగా అందించాలని సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని 104 విధిగా అన్ని సచివాలయాలలో తిరిగి రక్తపోటు చక్కెర వ్యాధి థైరాయిడ్ మూర్ఛావ్యాధి, మరియు పక్షవాతం వంటి జబ్బులకు, గర్భవతులకు బాలింతలకు, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకున్న వారికి సేవలు కచ్చితంగా అందించాలని తెలిపారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య అధికారి వెంట ప్రోగ్రాం అధికారి డాక్టరు కుమార్, సి హెచ్ ఓ.శివరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ శివకుమార్, సిరాజుద్దీన్ మొదలగు వారు పాల్గొన్నారు...

## పంచాయతీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ 2.0 శిక్షణ కార్యక్రమం-ఎంపీడీవో



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ
బి.ఎన్ కండ్రిగ మండలంలోని ఎంపీడీవో కార్యాలయము నందు బుధవారం ఉదయం ఎంపీడీవో వెంకట రత్నమ్మ 2.0 కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రత్నమ్మ మాట్లాడుతూ..ప్రతి పంచాయతీ 17 సూచికలు 169 గోల్స్ మరియుహా243 ఇండికేటర్స్ రీచ్ కావడానికి ప్రపంచ దేశాలు కలిసి పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ ను డెవలప్మెంట్ కోసం రూపొందించడం జరిగింది. ఇందులో భాగంగా 9 థీమ్స్ ఏర్పాటు చేసి వీటి ద్వారా పంచాయతీలలో పోగొట్టి లేకుండా ఉమెన్ ఎంపవర్మెంట్ స్వచ్ఛంద పరిపాలన పరిసరాల పరిశుభ్రత ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఆరోగ్యకరమైనటువంటి పంచాయితీ ఇటువంటివన్నీ కూడా పంచాయతీలో మెరుగుపరచు విధముగా కి ఇండికేటర్స్ ను 2015 2030 లోపల ప్రతి పంచాయతీ కూడా అభివృద్ధి చెందినట్లు తీసుకోవలసిన కి ఇండికేటర్స్ ను ఇందులో చెప్పడం జరుగుతుంది అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్ డిజిటల్ అసిస్టెంట్ హాజరు కావడం జరిగినది...

# ఆధ్యాత్మిక ప్రవచనంతోనే మానవాళి మనుగడ

## -కార్తీక పౌర్ణమి వేడుకల్లో శ్రీ మాతానందగిరి స్వామి సందేశం







ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం
సృష్టికర్తలుశివకేశువులను ఏక దేవునిగా పూజించే మాసం కార్తీక మాసం అత్యంత పవిత్రమైన కార్తిక పౌర్ణమి సందర్భంగా రామచంద్రపురం మండలం తిమ్మరాజుపల్లి గ్రామంలో ఉన్న శ్రీ శాంతి ఆశ్రమం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. ఆధ్యాత్మిక వాతావరణంలో మతంగా మహా పీఠాధిపతి శ్రీ మాతానందగిరి స్వామి భక్తులకు ఆధ్యాత్మిక బోధన చేశారు. మానవజాతి మనుగడకు ధర్మం, శాంతి, సేవ అనే మూడు మూలాధారాలు అవసరమని స్వామిజీ పేర్కొన్నారు. మనిషి ఆలోచన శుభ్రమైతే ప్రపంచం పావనమవుతుంది. ఆధ్యాత్మికత మనసును మలుస్తుంది, మనుగడను కాపాడుతుందని మాతానందగిరి స్వామి భక్తులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమాన్ని ఉభయ దారులు మోమిడి శ్రీదేవి%-%లీలాకృష్ణ దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు దీపమాలలు వెలిగించి, పూజలు, హారతలతో పౌర్ణమి వేడుకలను ఆరాధనాత్మకంగా జరుపుకున్నారు. ఆశ్రమ ప్రాంగణం నిండా ఓం నమో నారాయణాయ, శివ శివ శివాయ నమః ధ్వనులతో మార్మోగింది. అనంతరం ఉభయ దారులు పీఠా ధిపతిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక ఆల్ ఇండియా కన్వీనర్ శ్యాం ప్రసాద్ , డిప్యూటీ సొలిసీటర్ జనరల్ హైకోర్టు ఆప్ ఆంధ్రప్రదేశ్ పున్నారావు , శ్రీ శాంతి ఆశ్రమ ఆర్గనైజర్ వెంకట్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ రిటైర్డ్ రాష్ట్ర అధ్యక్షులు సామాజిక సమరసత వేదిక మన్మధరావు, న్యాయవాది ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గరిక ముక్కు సుబ్బయ్య, రిటైర్డ్ ఆర్మీ ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుటుకుల జాషువా, నిర్భయానంద మోహన స్వామి, కరస్పాండెంట్ డాక్టర్ పెనుబాల ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గీతాదేవి, ప్రముఖ గాయకులు పామూరు సుబ్రహ్మణ్యం, విరాళం ఇచ్చిన దాతలు, రైల్వే కాంట్రాక్టర్ మురళీ కృష్ణారెడ్డి, వికేర్ ఆర్ గ్యాస్ ఎండి మనోజ్ కుమార్ రెడ్డి, మన్మధరావు, సీజయంత్ నాగరాజు తదితరులు, అనంతరం ,భక్తులకు ప్రసాదం పంపిణీ చేయబడింది.

# అక్రమ మైనింగ్ ఫైల్స్ లో.. అమాయక దళిత కూలి బలి





ప్రజాభూమి ఆర్సి ఇంచార్జి (జనార్దన్) గూడూరు
మరో ప్రాణం పోకముందే..కోట్ల రూపాయల ప్రభుత్వ సంపద మైనింగ్ మాఫియా జోబులోకి పోకముందే లీజు ముగిసిన గెలాక్సీ మైన్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానికులు డిమాండ్. తిరుపతి జిల్లా గూడూరు రూరల్ కందలి పరిధిలోనీ గెలాక్సీ మైన్ లో అక్రమంగా మైనింగ్ నిర్వహణతోనే కూలి కావూరి.వేంకటరమణయ్య మృతి చెందినట్టు పలు ఆరోపణలు. ధన దాహంతో లీజులు ముగిసిన మైన్ లో మైనింగ్ చేస్తూ దళితుడిని అన్యాయంగా పొట్టన పెట్టుకున్న మైనింగ్ మాఫియా పై చర్యలు ఉంటాయా? మట్టి అవసరమై ట్రాక్టర్ లో డ్రైవర్ పక్కన నిలబడి ప్రయాణిస్తూ గుంటలో ట్రాకర్ పడడం వల్ల అదురుకి ప్రమాదవశాత్తు వెంకటరమణయ్య ట్రాక్టర్ మధ్యలో పడి టైరు బాడీ మీద ఎక్కడం వలన చనిపోయాడు.. ట్రాక్టర్ నంబర్. ఏపీ 40, హెచ్ఈ 7029 ఇది పోలీసు వివరణ. ఒక వ్యక్తి మరణం వెనుక 100 ప్రశ్నలు?పోలీసు వివరణ పై కూడా పోస్ట్ మార్టం. దళితకూలీ కావూరు వెంకట రమణయ్య మృతి పై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోమ్ మంత్రి అనిత, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో పాటు సంబంధిత శాఖల అధికారులు కూడా తెలుసుకోవలసిన విషయాలు, ప్రజల్లో వస్తున్న ఆరోపణలు, అనుమానాలు, సమాధానం దొరకని ప్రశ్నలు.


**జవాబులు లేని ప్రశ్నలు?**

2024 నవంబర్ అంటే ఏడాది క్రితమే మైన్ లీజులు ముగిసాయి అయినా మైన్ ఎందుకు ఓపెన్ లో ఉంది? వెంకటరమణయ్య 9.30 కి ట్రాక్టర్ మధ్యలో పడి టైరు శరీరం పై ఎక్కి మృతి చెందినప్పుడు శరీరం ఛిద్రం కాదా? ప్రమాదం జరిగినప్పుడు పోలిసులకు ఎవరు సమాచారం ఇచ్చారు. ట్రాక్టర్ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారా? ప్రమాద స్థలంలోనే వెంకటరమణయ్య మృతి చెందాడా? ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడా? ఘటనా స్థలంలో మృతి చెంది వుంటే శరీరం పై ట్రాక్టర్ టైరు ఎక్కిన ఆనవాళ్లు ఎందుకు లేవు? మైనింగ్ లో లోడింగ్ కు ఉపయోగించే జంబో బ్యాగుల పై మృతుడిని ఉంచింది ఎవరు? ప్రమాద సమయంలో ఎంత మంది ఉన్నారు? ఒక టన్ను బరువుగల తెల్లరాయి జంబో బ్యాగ్ లు లోడ్ చేస్తుండగా క్రేన్ నుండి బ్యాగ్ జారి వెంకట రమణయ్య పైన పడిపోవడంతో కాళ్ళు వెనక్కు వంగిపోయి శరీరం, గుండెల పైన బరువు పడడం వల్లనే ప్రమాదం జరిగిందని ఆరోపణ, ఆరోపణలు వాస్తవం అనేలా శరీరం పై ఎడమ వైపున గుండెల వైపునే రక్త స్రావం, రాయి లోడింగ్ కు ఉపయోగించే తెల్ల సంచుల పైనే వెంకట రమణయ్య శరీరం ఉంచారు, ఎక్కడా ట్రాక్టర్ టైరు మరకలు కానీ టైరు ఆనవాళ్లు కానీ మృతుని శరీరం పై కనిపించక పోవడం స్పష్టంగా తెలుస్తుంది. మరి ట్రాక్టర్ వేంకట రమణయ్య పై ఎక్కలేదు అనే ఆరోపణలే వాస్తవం అనేలా పరిస్థితులు. ప్రమాద ఘటన జరిగినప్పుడు కొనవూపిరితో వున్నాడా లేక ఘటనా స్థలంలోనే చనిపోయాడా అనే విషయంతో పాటు సీన్ ఆఫ్ అఫెన్స్ లో ప్రమాదానికి కారణం అయిన ట్రాక్టర్ ను ఎందుకు తొలగించారు. అక్యూసుడ్ ఎక్కడ? మృతుని ఎవరు గోతాలు పై పడుకోపెట్టారు? మీడియాకు పోలీసులు ఇచ్చిన ఫోటోలో మృతుడిని ఓ చెట్టు కింద పడుకోబెట్టారు. ప్రమాదం జరిగిన తర్వాత వెంకటరమణయ్యను ఘటనా స్థలంలో పోలీసులు ఫోటో ఎందుకు తీయలేదు? ఆ ఫోటోలో మృతుని వంటి పై ఎక్కడా ట్రాక్టర్ టైరు గుర్తులు లేవు. కనీసం మట్టి మరకలు కూడా లేవు అని ఫోటో లో కనిపిస్తుంది. అంటే చాలా స్పష్టంగా తెల్ల రాయి బ్యాగు పైన పడిపోవడం తోనే ఎటువంటి మట్టి మరకలు, టైరు గుర్తులు లేకుండా కేవలం బరువు పైన పడిన కారణంగా శరీరం ఎడమ వైపు రక్త స్రావంతో మరణించినట్టు తెలుస్తుంది. కీలకంగా మారనున్న పోస్టుమార్టం నివేదిక... వెంకటరమణయ్య మరణం పై పోస్టుమార్టం నివేదిక కీలకంగా మారనుంది. ఎన్నో ఆరోపణలు, అనుమానాలు వున్న ఈ కేసులో వైద్యులు ఒత్తిడికి వ్యవస్థలకు, ప్రలోభాలకు లొంగకుండా పోస్టుమార్టం నిర్వహిస్తే మరణం వెనుక నిజాలు తెలుస్తాయి, లేకపోతే వెంకటరమణయ్య మరణం లాగే మైనింగ్ మాఫియా నిజాలను కూడా చంపేసి ఖననం చేస్తుంది. 2013 లోనే గెలాక్సీ మైన్ లో మైనింగ్ చేయడం పై నిషేధం. 2024 నవెంబర్ కు 50 ఏళ్ల లీజు రద్దు. లీజులు ముగిసినా గెలాక్సీ మైన్ పేరిట పర్మిట్ లు ఎలా ఇస్తున్నారు? గూడూరు రూరల్ మండల పరిధిలో కందలి గ్రామ పంచాయతీ సమీపం లో సుమారు పట్టాభూమి 50 ఎకరాలు, ప్రభుత్వానికి చెందిన 40 ఎకరాలు లో గెలాక్సీ మైన్ ఉంది, ఈ మైన్ ను ప్రసాద్ నాయుడు నిర్వహిస్తున్నారు, ఈ మైన్ కు 2024 నవంబర్ తో మైనింగ్ లీజులు ముగిసాయి, అంటే ఈ మైన్ లో మైనింగ్ చేయడం చట్టరీత్యా నేరం, కానీ మైనింగ్ అధికారుల నిర్లక్ష్యం కొందరు రాజకీయ నాయకులు అండ దండలు తో లీజులు ముగిసిన ఈ గెలాక్సీ మైన్ లో అక్రమ మైనింగ్ యదేచ్ఛగా సాగుతున్నట్టు పేలుడు పదార్థాలు కూడా భారీగా ఉపయోగిస్తున్నట్టు సమాచారం, ఈ గెలాక్సీ మైన్ లో అత్యంత విలువైన క్వాలిటీ క్వార్జ్ తో పాటు అనేక రకాల ఖనిజ నిక్షేపాలు విరివిగా లభిస్తుండడంతో మైనింగ్ మాఫియాకు వరంగా మారింది, ఓ మైన్ నిర్వహించాలంటే మైనింగ్ లీజులుతో పాటు ఇసి లేదు, పర్యావరణ అనుమతులు లేవు, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వద్ద అనుమతులు లేవు, ఇలా అనేక రకాల అనుమతులు తప్పని సరిగా వుండాలి కానీ ఎలాంటి అనుమతులు లేకపోయినా ఇల్లీగల్ గా బహిరంగంగా అక్రమ మైన్ నిర్వహిస్తూ ప్రభుత్వానికి ఎటువంటి లాయల్టీ లు కట్టకుండా నెల్లూరు జిల్లాలో సిండికేట్ పేరుతో అనధికారికంగా నడుస్తున్న మైనింగ్ మాఫియాతో చేతులు కలిపి లీజులు ముగిసిన తర్వాతా కూడా కోట్ల రూపాయలు గెలాక్సీ మైన్ నుండి కొల్లగొట్టేస్తునారని విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు ఓ ప్రాణం పోయింది ట్రాక్టర్ కిందపడ్డాడు, మట్టికోస వచ్చాడు అని తప్పించుకోవచ్చు కానీ మరో దారుణం జరగకుండా ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ ఆస్తులను జిల్లా కలెక్టర్ కాపాడాలి అని ప్రజలు కోరుతున్నారు. ప్రమాద ఘటనను కప్పిపుచ్చవచ్చు కట్టు కథలు అల్లవచ్చు కానీ గెలాక్సీ మైన్ అనేది అనుమతులు ముగిసిపోయిన మైన్ కాబట్టి అది కచ్చితంగా ప్రభుత్వ ఆస్తి ప్రభుత్వ ఆస్తిలో ఇప్పటికీ ప్రైవేట్ వ్యక్తులు అక్రమ మైనింగ్ నిర్వహణ చేస్తుండటం పేలుళ్ల చేస్తుండడం, కోట్ల రూపాయలు తెల్ల రాయితో వివిధ రకాల ఖనిజ సంపద తరలిస్తుండడం ఇంకా మైన్లో కార్యకలాపాలు యధావిధిగా కొనసాగిస్తూన్నారు అనేది వాస్తవం, ఓ వైపు కూటమి ప్రభుత్వం లో అక్రమాలకు తావు లేదు అని చెప్పుకునే నేతలు ఓ సారి ఆలోచించండి, గూడూరు రూరల్ పరిధి కందలి సమీపంలో అక్రమంగా నిర్వహిస్తున్న గెలాక్సీ మైన్ లో అక్రమ మైనింగ్ నిర్వహణ వల్లే ఓ పేద దళితుడు ప్రాణాలు అర్ధంతరంగా పోయాయి, డబ్బుతో అందరినీ కొనేయవచ్చు, వ్యవస్థలను మ్యానేజ్ చేయొచ్చు, కానీ ప్రాణం వెనక్కి తీసుకురాలేము, ఇప్పటికే గెలాక్సీ మైన్ లో కోట్ల రూపాయలు అక్రమంగా దోచేశారు, దోచేస్తున్నారు, దోచేయబోతున్నారు మమ్మల్ని ఎవర్రా ఆపేది అంటూ రెచ్చిపోతున్నారు చూడాలి ప్రభుత్వం అధికారులు ఎలా స్పందిస్తారు అనేది. ఇదే సమయంలో గెలాక్సీ మైన్ లో అక్రమంగా పనులు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు. వాస్తవాలు కళ్ళకు కనిపిస్తున్న నిజాలు కొన్ని విడియోలు పోటీలు మీకోసం.. మీరే చూడండి నిజాన్ని ఎలా సమాధి చేస్తున్నారో.. అబద్ధాన్ని ఎలా నిజం చేయాలని చూస్తున్నారో?

# బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి అధ్యక్షులు మేకలతిరుమలరెడ్డి







ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం
రామచంద్రపురం మండలం సికేపల్లి పంచాయితీ గొల్లపల్లి గ్రామంలో సి నాగమణి రైతుకు సంబంధించిన శ్రీ నాగాలమ్మ బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని బుధవారం ఉదయం 10 గంటలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయ సహకారాలతో ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా మన మండలంలో ప్రతి పంచాయతీలోనూ ఒక బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని ప్రతి ఒక్క రైతు రసాయనక ఎరువులకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయంగా పశువుల, ప్రకృతి వనరులతో సహజ సిద్ధంగాతయారు చేసే ఇన్పుట్స్ వినియోగించాలని సూచించారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్సి సెంటర్ యజమాని సి . నాగమణి మాట్లాడుతూ తిరుపతి జిల్లా డిపిఎం ఏ . షణ్ముగం ఆదేశాలతో ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన జీవ ఉత్ప్రే రకాలు ఘనజీవామృతం, ద్రవ జీవమృతం, పంటలో తెగుళ్ళకు నివారణకు వాడే కషాయాలు దశపర్ని, బ్రహ్మాస్త్రం, వావిళ్ళకు, వేప గింజల ద్రావణం. పంట ఎదుగుదలకు, దిగుబడి కి వినియోగించే పంచగవ్య, పుల్లటి మజ్జిగ, చేప బెల్లం ద్రావణం ప్రతి ఒక్కటి ఈ కేంద్రంలో లభించునని తెలిపారు. దేశీయ విత్తనాలు, పిఎండిఎస్ కిడ్స్, వ్యవసాయ పరికరాలు అందుబాటులో తెచ్చామన్నారు. భావితరాల మనుగడ కొరకు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తేనే భూమి ఆరోగ్యం, మన అందరి ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మమత, సంఘమిత్ర మునీశ్వరి, గ్రామస్తులు కుప్పారెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాగమ్మ, లాలమ్మ, కపిలేశ్వరయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, డ్వాక్రా మహిళలు, రైతులు పాల్గొన్నారు

ప్రజాభూమి



# రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై ఏసీబీ దాడులు

## అక్రమ రిజిస్ట్రేషన్ల పై ముమ్మర తనిఖీలు - డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాలకు తాళాలు

## ఏసీబీ అధికారుల ఆధీనంలో రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం






ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట

తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలో గల సబ్ రిజిస్టర్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై తిరుపతి జిల్లా ఏసీబీ అవినీతి నిరోధక శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. సబ్ రిజిస్ట్రార్ ఆనంద రెడ్డి పై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో కార్యాలయంలోని క్రయ విక్రయాలు, రిజిస్ట్రేషన్ల వ్యవహారాల పై ఏసీబీ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

**కీలక అంశాల పై ఏసీబీ ఆరా..** రిజిస్ట్రార్ కార్యాలయంలోని ప్రతి ఒక్క ఫైలును రికార్డును క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ తనిఖీలలో ముఖ్యంగా కీలక అంశాల పై అధికారులు దృష్టి సారించారు.

**అక్రమ రిజిస్ట్రేషన్లు..** కోర్టులో పెండింగ్‌లో ఉన్న భూములను సైతం రిజిస్ట్రేషన్ చేశారన్న ఆరోపణల పై ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు. పెండింగ్‌లో ఉంచాల్సిన రిజిస్ట్రేషన్లను కూడా పూర్తి చేశారనే ఫిర్యాదులు అందడంతో ఆ డాక్యుమెంట్ల వివరాలను సేకరించుతున్నారు.

**ప్రాంతేతర రిజిస్ట్రేషన్లు.. :** రేణిగుంట మండలానికి తిరుపతి జిల్లాకు సంబంధించిన ప్రాంతాలు కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లేదా దూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి గల కారణాలను అధికారులు ఆరా తీస్తున్నారు. స్థానికేతరులు ఇక్కడ భూములు లేదా ఆస్తులు రిజిస్టర్ చేసుకోవడం వెనుక ఏమైనా అక్రమాలు దాగి ఉన్నాయా అనే కోణంలో విచారణ చేస్తున్నారు.

**క్రయ విక్రయాలను విచారిస్తున్న ఏసీబీ :** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎలా జరుగుతోంది. ప్రజల నుంచి ఎంత మొత్తంలో రుసుము వసూలు చేస్తున్నారు. అనే విషయాలను తెలుసుకునేందుకు ఏసీబీ అధికారులు అక్కడున్న ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా ప్రశ్నించి వివరాలు సేకరిస్తున్నారు.

**వత్తాలేని డాక్యుమెంట్ రైటర్లు.. కార్యాలయాలకు తాళాలు...**

ఏసీబీ దాడులు ప్రారంభం కాగానే, రిజిస్ట్రార్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లోని వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. సాధారణంగా రద్దీగా ఉండే డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాలు, స్టాంప్ వెండర్ల దుకాణాలు అన్నీ హడావుడిగా మూతబడ్డాయి. ముఖ్యంగా లైసెన్స్ లేని దస్తావేజు స్టాంప్ వెండర్లు మరియు డాక్యుమెంట్ రైటర్లు తమ కార్యాలయాలకు తాళాలు వేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో దళారులు మరియు అనధికార వ్యక్తుల పాత్ర ఎంత వరకు ఉందో స్పష్టం చేస్తోంది.

**ఏసీబీ కబంధహస్తాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం**

పూర్తిగా ఏసీబీ అధికారుల అదుపులో ఉంది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సబ్ రిజిస్ట్రార్ ఆనంద రెడ్డితో పాటు కార్యాలయంలోని సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. దాడులు ముగిసేవరకు కార్యాలయం లోపల, బయట ఎవరినీ అనుమతించడం లేదు. ఈ దాడుల ద్వారా అక్రమ ఆస్తులు లేదా లెక్కల్లో చూపని నగదు ఏమైనా లభ్యమయ్యాయా అనే దానిపై అధికారులు గోప్యత పాటిస్తున్నారు. ఏసీబీ అధికారులు తమ తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ దాడుల వెనుక అవినీతిని కూకటి వేళ్లతో పెకిలించాలనే ప్రభుత్వ నిర్ణయం స్పష్టమవుతోంది. ఈ దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు ఏసీబీ అధికారులు తీసుకునే చర్యల పై మరికొంత సమయం వేచి చూడాల్సి ఉంది...

# 69వ రాష్ట్ర స్థాయి బాట్మింటన్ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి హాజరైన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి టౌన్

లి69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి బాట్మెంటన్ క్రీడా పోటీలు 2025–2026 అండర్ 17 బాల బాలికల తిరుపతి శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఘనంగా మొదలైనాయి. ఈ పోటీలు నవంబర్ 5వ తేదీ నుంచి నవంబర్ 7వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి అండర్ 17 క్రీడాకారుల మధ్య జరగున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా చైర్మన్, తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు, స్థానిక తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ స్థాయి నుండి చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలని తద్వారా మానసిక, శారీరక దృఢత్వంతో కలిగి ఉంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చదువుతో సమానంగా క్రీడలకు కూడా ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అధికారులు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు, అధికారులు, క్రీడాకారులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు...

# పనపాకంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమంకు విశేష స్పందన..!

## - పనపాకంలో ప్రజల నుంచి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సంతకాలు సేకరణ..

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి :

చంద్రగిరి నియోజక వర్గం, వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలో జరిగే కోటి సంతకాల సేకరణలో పాలు పంచుకున్నారు. పనపాకం పంచాయతీ పరిధిలోని పనపాకం పేట గ్రామంకు ఆనుకుని వున్న దళితవాడలో, జరిగే కోటి సంతకాల సేకరణలో బుధవారం పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్థానికులతో మాట్లాడారు. కోటి సంతకాల సేకరణ ఎందుకు జరుగుతోందన్న విషయాలు తెలియపరచి స్వచ్ఛందంగా సంతకాలు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలతో పాటు వాటికి అనుబంధంగా వచ్చే ప్రభుత్వ ఆసుపత్రులను కూడా 66ఏళ్ల పాటు ప్రయివేటు వ్యక్తులకు అప్పగించేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుబంధంగా వచ్చే ఆసుపత్రుల్లో ఒక నెలకు ఒక లక్ష మందికి వైద్యం అందుతుందని, ఆ లెక్కన






17 మెడికల్ కాలేజీలకు అనుబంధంగా వచ్చే ఆసుపత్రుల్లో 17లక్షల మందికి వైద్యం దొరుకుతుందని మహిళలకు అర్థమయ్యేలా వివరించారు. ఇంతపెద్ద ఎత్తున ప్రజలకు చెడు చేసేలా కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే దానిని రాజ్యాంగ బద్ధంగా అడ్డుకోవడానికి జగనన్న కోటి సంతకాల సేకరణకు పిలుపునిచ్చారన్నారు. అనంతరం స్థానికులు ఒక్కొక్కరుగా తమ సంతకాలు పెట్టి ప్రజా ఉద్యమానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, వైస్ఎంపీపీ వెంకటరత్నం,మల్లం చంద్రమౌళి రెడ్డి, చెంగల్రాయులు,శంకర్ యాదవ్, వరలక్ష్మి,గోపాల్, రెడ్డెప్ప, అజయ్‌కుమార్, సురేష్ యాదవ్, నాగేశ్వరరావు, చెంగల్ పండు, సుదర్శన్,సూరి, సిద్దిక్ భాష,మాతయ్య,హరికృష్ణ,తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యోగులపర్వతంపై కార్తీక దీపోత్సవం

## భక్తి జ్యోతిని వెలిగించిన శ్రీ ప్రతాప్ స్వామీజీ









ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూజ్యశ్రీ ప్రతాప్ స్వామి దివ్య ఆశీస్సులతో, శివకేశువులకు అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా పవిత్ర యోగులపర్వతం పై కార్తీక దీపోత్సవం జరిగింది. ఉదయం నుంచే యోగుల పర్వతంపై వెలిసి ఉన్న శ్రీ మహాగణపతి స్వామికి, శ్రీ బాలసుబ్రమణ్య స్వామికి, మహా శివునికి, నాగదేవతలకు, శ్రీవారి పాదాలకు సుగంధ ద్రవ్యాలతో విశేషాలు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు దీపోత్సవానికి ప్రత్యేకంగా దీపం (కొప్పర) 1503 కేజీల నెయ్యి మరియు 2000మీటర్లు ఒత్తు కలిగిన ఏర్పాటుచేసిన 6 అడుగుల ఎత్తైన దివ్య మహాదీపాన్ని ఓం నమశ్శివాయ నామస్మరణల పారావస్యంతో భక్తిశ్రద్ధలతో శ్రీ ప్రతాప్ స్వామీజీ వెలిగించారు. యోగుల పర్వతం శివనామ స్మరణతో మారు మ్రోగింది. పరిసర ప్రాంతాల ప్రజలే కాక ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు కార్తీక దీపాన్ని సందర్శించారు. యోగుల పర్వతంపై వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం త్రాగునీరు అన్నదానం ప్రసాద వితరణ నిర్వాహకులు చేశారు. ఈ సందర్భంగా గురూజీ భక్తులకు భక్తి ప్రవచనం బోధించారు ఈ దివ్య దీపం ధర్మం, భక్తి, లోకకల్యాణం యొక్క ప్రకాశాన్ని ప్రతిబింబిస్తూ, ఆధ్యాత్మిక సందేశాన్ని వ్యాప్తి వేలాది భక్తులు దీపాలు వెలిగించి, ఈ పవిత్ర దీపోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని, ప్రకృతి పరిరక్షణ, లోకశాంతి, ప్రజల శ్రేయస్సు, సమాజ సౌభ్రాతృత్వం కోసం ప్రార్ధనలు చేశారు. ఆ జ్యోతి వెలుగులో యోగులపర్వతం ఆధ్యాత్మిక క్షేత్రంగా మారి, ప్రతి భక్తుడి హృదయంలో భక్తిజ్యోతి వెలిగించింది. "దీపం ఒకటి వెలిగితే చీకటి తొలగుతుంది, భక్తి వెలిగితే లోకం ప్రకాశిస్తుంది. ధర్మజ్యోతి మన హృదయంలో వెలిగినపుడు, అది యుగయుగాల వెలుగుకి మూలం అవుతుంది."

# వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారులకు పంచాయతీ నిధులతో మరమ్మత్తు పనులు ప్రారంభం

## -పి.వి. కండ్రిక పంచాయతీ సర్పంచ్ యనమల.కోటమ్మ



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని పి.వి. కండ్రిక గ్రామ పంచాయతీలో ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంగా పలు వీధుల్లో రహదారులు గుంతల మయమయ్యాయి. ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో సర్పంచ్ ఎనమల. కోటమ్మ పంచాయితీ నిధులతో మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి. జెసిబి యంత్ర సహాయంతో గ్రామంలోని ప్రధాన వీధులు, పక్క వీధుల్లోని గుంతలను చదును చేయడం, నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజ్ మార్గాలను శుభ్రపరచడం వంటి పనులు చేపట్టారు. గ్రామ ప్రజల అభ్యర్థన పై తక్షణమే స్పందించిన సర్పంచ్ చర్యలను ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు...

# శ్రీ దేశమ్మ దేవాలయం 33వ వార్షికోత్సవం..!





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరిలో ప్రతిష్టించబడి ఉన్న శ్రీ దేశమ్మ దేవాలయము నందు బుధవారం 33వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి ఉదయం సుగంధ ద్రవ్యాలుతో పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రములు కట్టి ,బంగారు ఆభరణాలు, సువాసనలు గోలిపే పుష్పాలతో శింగారించి, లలితా సహస్ర నామార్చన,దేవి ఖడ్గమాల,దేవిఅష్టోత్తరం తో కుంకుమ అర్చన గావించి ,ధూప, దీప, నైవేద్య, కర్పూర హారతులు ఇచ్చిభక్తులకు దర్శనం ఏర్పాటు గావించిరి, ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్తల మండలి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాగూరు చంద్రశేఖర్, మా పాటి నారాయణ,మాపాటి భువనేశ్వరి,ఆలయ కమిటీ హర్షవర్ధన్,లోకేష్,ఆర్. నటరాజ,ఆర్. నిత్యానందం, కే .బలరామన్ ,ఏ. పోతన, మురళీశ్వరి ఆర్. బాలాజీ, పద్మావతిలకు,ఆలయఅర్చకులు భాగ్యలక్ష్మి, నిర్మల ,తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.

# ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కి ఏఎంసీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ ఆహ్వానం



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట ఏఎంసీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్స వానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని కోరుతూ గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తానంకి నానాజీ లకు నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఆహ్వాన పత్రికలు అందజేశారు. 9వ తేదీన నాయుడుపేట ఏఎంసీ కార్యాలయంలో పాలకమం డలి ప్రమాణ స్వీకారోత్సవం జరుగనున్న నేపద్యంలో గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, సీనియర్ టిడిపి నేత తానంకి నానాజీ లను మంగళవారం గూడూరులోని వారి నివాసాల్లో ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికీ శాలువాలు కప్పి, సన్మానించి, ఏఎంసీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్, గూడూరు జనసేన పిఓసి మోహన్, నాయుడుపేట ఏఎంసీ డైరెక్టర్లు కేశవరెడ్డి,గిండి సతీష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, బాలు, శ్రీను, రోహిణి, సల్మా, పవన్ కళ్యాణ్, తదితరులు ఉన్నారు...

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కోట ఏవీకేఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి – కోట

నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన డిస్క్ త్రో అండర్ 17 పోటీల్లో కోట ఎవికెఆర్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు పదవ తరగతి చదివే పాకం గౌతమ్ జిల్లా స్థాయిలో జరిగిన డిస్క్ త్రో పోటీల్లో విజయం సాధించగా 8వ తరగతి చదివే భవ్యశ్రీ 100 పరుగు పందెంలో మొదటి స్థానం, 200మీటర్ల పందెంలో 3వ స్థానం, 80 మీటర్ల హుడ్లర్ లో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వల్లీ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు వారికి శుభాకాంక్షలు తెలిపారు...



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
గురువారం 06 నవంబర్ 2025

# వైభవంగా రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు..!



## -నంది వాహనంపై ఊరేగిన శివపార్వతులు..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండలం, తొండవాడ గ్రామంలో వెలసిన శ్రీ ఆనందవల్లి సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి దేవస్థానంలోకార్తీక పౌర్ణమి సందర్భంగా రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. అగస్త్య మహాముని చే ప్రతిష్టించబడిన క్షేత్రమైనశ్రీ ఆనంద వల్లి అగస్తీశ్వర స్వామి ఈ పుణ్యస్థలంలో బుధవారం రుద్ర పాదాల ముక్కోటి సందర్భంగా తెల్లవారుజామున 1.30 గంటలకు అగస్త్య మహామునికి మొదటగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చారణల నడుమ, మంగళవాయిద్యాల నినాదాలతో శ్రీ ఆనందవల్లి సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. విభూది, చందన, కుంకుమలతో సువాసన వెదజల్లే పుష్పాలతో స్వామివారిని అలంకరించి, ఉదయం 4 గంటల నుంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఉత్సవాల భాగంగా శివపార్వతులు నంది వాహనంపై ఊరేగి భక్తులను ఆశీర్వదించారు. ఆలయ పరిసరాలు ఓం నమశ్శివాయ నినాదాలతో మార్మోగాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 8 గంటలకు శివపార్వతులు కామధేను వాహనంపై ఊరేగింపు మహోత్సవం వైభవంగానిర్వహిస్తారని, సాయంత్రం 6 గంటలకు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త భక్తులందరినీ శ్రీ స్వామి అమ్మవారి కళ్యాణోత్సవంలో పాల్గొని దైవానుగ్రహం పొందాలని విజ్ఞప్తి చేశారు.



# కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులకు తగు జాగ్రత్తలు తెలియజేస్తున్న సిఐ బాబి



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట

కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని స్వర్ణముఖి నదిలో పవిత్ర స్థానాలను చేసుకునేందుకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షిస్తున్న నాయుడుపేట అర్బన్ సిఐ బాబి. స్వర్ణముఖి నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీనీలకంఠేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తీకదీపం పెట్టుకునేందుకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు క్యూలైన్లో



భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసి జెసిబిలతో వాహ నాలకు పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం అర్బన్ సీఐ బాబి బుధవారం తెల్లవారుజామునే నీలకంఠేశ్వర ఆలయానికి పోలీస్ సిబ్బందితో చేరుకుని వచ్చిన భక్తులు, మహిళకు పవిత్ర స్థానాలు ఆచరిస్తున్న భక్తులకు తగు జాగ్రత్తలు, సూచనలు తెలియజేయడం జరిగింది. ఈ క్రమంలో సిఐ బాబి వెంట పెల్లకూరు ఎస్సై నాగరాజు, పిఎస్ఐ భాను ప్రసన్న,రామ్మోహన్ రాజు, దయాకర్, సిబ్బంది ఉన్నారు...

# ప్రజాభూమి వార్తకు స్పందించిన విద్యుత్ అధికారులు

## వ్యవసాయ వైర్ల సమస్యను పరిష్కరించిన లైన్మెన్ సునీల్

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



చిట్టమూరు మండలం ఆరూరు గ్రామంలో వ్యవసాయ రైతు బల్లి ఉదయ్ పంట పొలంలో నెలకొన్న విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించాలని టిడిపి మండల కార్యనిర్వాహణ కార్యదర్శి ఆరూరు గిరినాయుడు, ప్రజాభూమి రిపోర్టర్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడంతో ప్రాణ సంకటంగా యమపాశాలు పట్టించుకోని అధికారులు అనే శీర్షికన ఐదవ తేదీ బుధవారం ప్రజాభూమి దినపత్రికలో వార్త కథనానికి వెనువెంటనే స్పందించిన విద్యుత్ అధికారులు కొత్త వైర్లను పైకి లాగి రైతు బల్లి ఉదయ్ పంట పొలంలో వేలా డుతున్న వైర్ల సమస్యను పరిష్కరించారని , చిట్టమూరు టిడిపి మండల కార్యనిర్వాహణ కార్యదర్శి ఆరూరు గిరినాయుడు,తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులకు టిడిపి మండల కార్యనిర్వాహణ కార్యదర్శి ఆరూరు గిరినాయుడు, బల్లి ఉదయ్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాక్ అసెంబ్లీకి పనపాకం హైస్కూలు విద్యార్థి ఎంపిక..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహిం చబడుతున్న విద్యార్థులతో మాక్ అసెంబ్లీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించనున్నారు.ఆంధ్రప్రదేశ్ లోను అన్ని నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా చంద్రగిరి నియోజకవర్గ తరపున పనపాకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వతరగతి విద్యార్థి మఱ్ఱి ముని చరణ్ ఎంపికయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములోని 175 నియోజకవర్గాల నుంచి ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కొక్కరిని మాక్ అసెంబ్లీ ఎమ్మెల్యే కి విద్యార్థులను ఎంపిక చేసి పంపాలని విద్యాశాఖ కమిషన్ ఆదేశించడంతో నియోజకవర్గాల్లోని స్కూల్ స్థాయిలో ఎంపిక అయిన వారు,మండల స్థాయిలో ఎంపిక అయిన వారు, నియోజకవర్గ మొత్తానికి ఒక విద్యార్థిని ఎంపిక చేస్తారు.అలా ఎంపికైన విద్యార్థులను రాష్ట్రస్థాయిలో ఈ నెల 24, 26 తేదీలలో విద్యార్థి ఎమ్మెల్యేల మాక్ అసెంబ్లీ నిర్వహిస్తారు.ఎంపిక అయిన విద్యార్థులుకు బహుమతులు అంజేస్తారు. ఇలా అన్ని పాఠశాలల నుంచి మాక్ అసెంబ్లీ నిర్వహించి, ఎంపికైన విద్యార్థులను రాష్ట్రస్థాయికి పంపాలని ,రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.చంద్రగిరి నియోజకవర్గస్థాయిలో ఎంపికైన పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లెకు చెందిన మఱ్ఱి ముని చరణ్ ఎంపికయ్యారు.ఈ విద్యార్థి పనపాకం జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్నాడు.ఈ విద్యార్థి ఎంపిక పట్ల పనపాకం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజువాని, పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆ విద్యార్థికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# శ్రీ హరికంటేశ్వర స్వామికి వైభవంగా అన్నాభిషేకం

ప్రజా భూమి ప్రతినిధి : నాగలాపురం



నాగలాపురం పట్టణంలోని ఉత్తరపు కోట వీధిలో వెలసి ఉన్న శ్రీ ఆనం దవల్లి సమేత శ్రీ హరికంటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శివలింగానికి వైభవంగా అన్నాభిషేకం నిర్వహిం చారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళి వేకువ జామున ఆలయాన్ని తెరిచి శుద్ధి చేసి ఆలయాన్ని మామిడి తోరణాలు వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరిం చారు. అనం తరం శివ లింగానికి ప్రత్యేక అభిషేకాలు, అన్న ప్రసాదం, వివిద రకాల కాయ గూరలు తో, పుష్పాలతో శివలింగాన్ని సుందరంగా అలంకరిం చారు. దూపదీప నైవేద్యాలు, మహా హారతులు సమర్పించిన అనంతరం భక్తులకు సర్వదర్శన ఏర్పాట్లు చేశారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఏర్పాట్లను ఆలయ పెద్దలు పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# తిరుపతి నగరపాలిక సంస్థ పరిధిలో మెప్మా సంఘాల బాగోతం

- ఈస్ట్ పోలీస్ స్టేషన్లో మెప్మా అధికారుల పై కేసులు
- కంప్లైంట్ లో పొందుపరిచిన వారిని విధుల నుంచి తొలగించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో మెప్మా సంఘాల బాగోతం రోజు రోజుకు చర్చ నీయాం శ మైందని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో పని చేసే రిసోర్స్ పర్సన్స్ సంఘాల్లోని మహిళల పొదుపు, బ్యాంకు రుణాలు స్వాహా చేయడం పరిపాటిగా మారిందని ఇటీవల ఓ కమ్యూనిటీ ఆర్గనైజర్ సి.ఓ పది మంది బినామీ వ్యక్తులతో ఓ మహిళా సంఘాన్ని సృష్టించి వారికి 20 లక్షల బ్యాంకు రుణాన్ని ఇప్పించేందుకు ప్రయత్నిస్తూ బ్యాంకు అధికారులకు దొరికిపోయారు. పై విషయాన్ని మెప్మా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఏ మాత్రం కూడా వారిపై చర్యలు తీసుకోకపో వడమే మిగిలిన వారికి ఆదర్శంగా మారింది. గతంలో తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో నాలుగు టిఎల్ఎఫ్ లు ఉన్నాయని ఆ నాలుగు టిఎల్ఎఫ్ లో అవినీతి జరిగినట్లుగా అనేక దఫాలుగా వార్తాపత్రికల్లో వచ్చిన విషయాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తిరుపతి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ విషయానికి సంబంధించి కార్పొరేషన్ అధికారులు ఆడిట్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆడిట్ కమిటీలో బహిర్గతంగా పత్రికల్లో వారి దగ్గర ఎటువంటి పుస్తకాలు లేవని ఖర్చు పెట్టిన వాటికి రసీదులు లేవని అవకతవకలు జరిగాయని కమిటీ నిర్ధారణలో తేలినప్పటికీ వారి పై కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడమే ప్రస్తుతం జరుగుతున్న అవకతవకలకు నిదర్శనం. కొర్లగుంట సమీపంలో నౌహిర రిసోర్స్ పర్సన్ ఒక కోటి 20 లక్షల రూపాయల స్వాహా చేసినట్లుగా ఈస్ట్ పోలీస్ స్టేషన్లో సంఘ సభ్యులు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. తనతో పాటు కొంత మంది అధికారులు కు కూడా ఇందులో భాగస్వామ్యం ఉన్నట్లుగా ఆ కంప్లైంట్ లో వారి పేర్లు కూడా మెన్షన్ చేయడం జరిగింది. ఎ1 నౌహీరా, రిసోర్స్ పర్సన్ ఎ2 ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ధనుంజయలు, ఎ3 మెప్మా సీ.ఎం.ఎం కృష్ణవేణి, ఎ4 మెప్మా సీ.ఓ అమ్మాజీ, ఎ5 ఎక్స్ – సీ.ఓ ప్రమీల, ఎ6 రెడ్డెమ్మ, ఎ7 వసంత, ఎ8 పాతిమా, ఎ9 లత, ఎ10 ప్రసన్న పై తెలిపిన పది మంది పై ఎఫ్.ఐ.ఆర్ ఈస్ట్ పోలీస్ స్టేషన్ నందు రిజిస్ట్రేషన్ అయినట్లుగా తెలియజేశారు. ఇందులో మెప్మా పరిధిలో పని చేసే అధికారులు ఎవరు ఉన్నా సరే వారందరినీ సస్పెండ్ చేయాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. విజిలెన్స్ అధికారులతో విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి. అప్పటి వరకు కంప్లైంట్ లో ఉన్న మెప్మా ఉద్యోగులను విధుల నుండి తొలగించాలి. విచారణ అనంతరం వారు నిర్దోషులుగా నిరూపించబడితే తిరిగి విధులలోకి తీసుకోవాలని సంబంధిత అధికారులకు సిపిఐ పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, నగరపాలక కమిషనర్, మెప్మా పీడీ స్పందించాలి. స్పందించని ఎడల నష్టపోయిన డ్వాక్రా సంఘాల మహిళలను కూడగట్టుకొని పోరాటానికి రూప కల్పన చేస్తామని పత్రికా ప్రకటన ద్వారా తెలియపరిచారు...

# క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



అండర్ 17 బాల బాలికల జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన గూడూరు డివిజన్ క్రీడాకారులకు శు భాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రతినిధులు అబ్దుల్ రహీం, ఇశ్రాయేల్ కుమార్.



గత రెండు రోజులుగా తిరుపతి జిల్లా గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో జరుగుతున్న 14 నుండి 17 సంవత్సరాల బాల, బాలికల క్రీడా పోటీలలో గూడూరు డివిజన్ లోని గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు, బాలయంపల్లి, డక్కిలి మండలాల నుండి నెల్లూరులో జరిగే జిల్లా స్థాయి క్రీడ పోటీలకు ఎంపికై నెల్లూరు వెళుతున్న ప్రభుత్వ పాఠశాలల క్రీడాకారులను, వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధయులను కలిసి వారికి శు భాకాంక్షలు తెలియచేసేందుకు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ప్రతినిధులుగా మాజీ కౌన్సిలర్ ఇశ్రాయేల్ కుమార్, గూడూరు నియోజకవర్గ టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం లు పాల్గొని జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరచి గూడూరు డివిజన్ కు మంచి పేరు తెచ్చేవిధంగా రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తరపున గూడూరు డివిజన్ తరపున తెలుగు దేశం పార్టీ తరపున క్రీడాకారులైన బాల బాలికలను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయమ ఉ పాధ్యాయులు, సుబ్రహ్మణ్యం, కరీముల్లా, రమేష్, జిల్లా స్థాయిలో ఎంపికైన గూడూరు డివిజన్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

# గురుకుల పాఠశాలలో మాజీ మంత్రి ఆకస్మిక తనిఖీ




ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్

తిరుపతి జిల్లా నాయుడుపేట మం డలంలోని గొట్టిప్రోలు ఎస్టి గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మాజీ మంత్రి పరసా రత్నం ఆకస్మిక తనిఖీ చేసి పిల్లలతో కూర్చొని భోజనం చేశారు. స్కూల్ యాజమాన్యంతో మాట్లాడుతూ.. భోజనం నాణ్యతను మరింత పెంచాలని సిబ్బందికి తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ రమణయ్య, ఎంపీటీసీ రామిరెడ్డి, వీఆర్వో అర్జున్, వెంకి, పాల్గొన్నారు...

# మున్సిపల్ కమిషనర్ ను కలిసిన ఎన్ఎస్ఆర్ కాలనీ గ్రామవాసులు

## అండర్ పాస్ ఏర్పాటుకు ఎన్.ఓ.సి కీ కమిషనర్ షేక్ పజుల్లుల్ల వినతి

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట టౌన్



తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం లోని ఎన్ఎస్ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు ఎన్.ఓ.సి ఇవ్వాలి అని కాలనీవాసులు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ పజుల్లుల్ల ను కలిసి వినతి పత్రం అందజేశారు. నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ విన్నమాల గిరిజన కాలనీ వద్ద రైల్వే గేటు మరమ్మత్తుల పనులతో రైల్వే అధికారులు స్థానిక దళిత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కమీషనర్ కు వివరించారు. తమ ప్రాంతంలో రైల్వే గేటు మూసి వేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు. రైల్వే అధికారులు సోమవారం అండర్ పాస్ ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించి ఎన్.ఓ.సి కావాలి అని తెలియజేశారు. సానుకూలం కమిషనర్ స్పందించి 6వ తేదీన రైల్వే గేట్లను సందర్శిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తడుకు చందు, జడ వెంకటేష్ , గోవిందు, శ్రీనివాస్, మునుస్వామి, దారా.శేఖర్, కప్పల.ముని రాజా, వినోద్ కుమార్, పాల్గొన్నారు...

# విశేష అలంకరణలోశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిదేవాలయం..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

కార్తిక పౌర్ణమి సందర్భంగా తుమ్మలగుంట రోడ్డు,ఎస్ వి డైరీ ఫారం ఎదురుగా ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలోకార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం స్వామివారికి,అమ్మవారికి సుగంధ



ద్రవ్యాలతోపాటు రుద్రాభిషేకం, పాలా భిషేకం నిర్వహించి, విశేషఅలంకరణ గా వించి, భక్తులకు దర్శన ఏర్పాటు గావించిరి. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాదం వితరణ జరిగింది. సాయంత్రం వరకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయము నందుమహిళలు పెద్ద ఎత్తున దీపారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఏ. చెంగారెడ్డి, ఉమాపతి రెడ్డి,భాస్కర్ రెడ్డి, ఉమామహేశ్వరరావు,బాలయ్య,టెంపుల్ ఇన్స్పెక్టర్ లీలా ప్రకాష్, ఆలయ ప్రధాన అర్చకులు దివాకర్ స్వామి,ధర్మా స్వామి,వంశీ స్వామి ఇతరులు పాల్గొన్నారు.

# భక్తులకు కార్తీక పౌర్ణమి ఏర్పాట్లు పరిశీలించి మండల అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలంలో ములపడవ పంచాయతీ వంట్రంగంలో శతా బ్దాల చరిత్ర కలిగి నెలకొని ఉన్న పాండురం



గ స్వామి దేవస్థానమునందు కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నాడు దేవాదాయ శాఖ వారు భక్తులకు ఎలాం టి ఆటంకం లేకుండా ముందస్తు తీసుకున్న జాగ్రత్తలను వాకాడు మండల ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయి ప్రసాద్,ఆర్ఐ అఖిల్ యాదవ్ వీక్షించి పరిశీలించారు.సర్పంచ్ కిషోర్ బాబు దేవస్థానానికి విచ్చేసిన, విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకం రాకుండా అన్ని ఏర్పాట్లను చేస్తామని అధికారులకు హామీ ఇచ్చారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు సముద్ర స్థానాలు చేయడం ఆనవాయితీ, సముద్రంలో స్నానాలు చేసేటప్పుడు ఇటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు పహారా ఉన్నారు.సర్పంచ్ కిషోర్ భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు అధికారులతో టిడిపి సీనియర్ నాయకుడు మామిడి గోవిందయ్య ఉన్నారు.

# శ్రవణం'ను పరిశీలించిన టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి(తిరుమల)

టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవేంకటేశ్వర శ్రవణం సంస్థను టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ బుధవారం పరిశీలించారు. ముందుగా శ్రవణంకు ఈవో చేరుకోగానే టిటిడి డిఈవో వెంకట సునీల్, ఎస్.ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, శ్రవణం సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, వినికిడి లోపంగల పిల్లలకు ఆధునిక పద్దతుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ముందుగా పిల్లల తల్లులతో ఈవో మాట్లాడారు. సమయానికి పాలు, బిస్కెట్లు, టిఫిన్, అన్నం అందుతుందా, తాగునీరు, శిక్షణ ఎలా ఉంది, శిక్షణలో పురోగతి ఉందా, శిక్షణపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా, సౌకర్యాలు ఎలా ఉన్నాయని పిల్లల తల్లులను అడిగి తెలుసుకున్నారు. గంగాధర నెల్లూరు, పుంగనూరు, గుంటూరు, విశాఖ, అనంతపురం, చిత్తూరు తదితర ప్రాంతాల పిల్లల తల్లులతో ఈవో మాట్లాడారు. శ్రవణంలో చేరాక పిల్లల మాటల ఉచ్చరణ, మాటలను అర్థం చేసుకునే సామర్థ్యంలో పురోగతి ఉందా అని తెలుసుకున్నారు. తరగతి గదులలో ఆధునిక వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డే స్కాలర్ పిల్లలకు మధ్యాహ్న భోజనం సదుపాయం, శిక్షణ పూర్తి అయ్యాక ఆధునిక వినికిడి పరికరాలు అందించే అంశం, మెరుగైన బోధనాంశాలు, బోధనా పద్దతులు, స్టేషనరీ, స్టడీ మెటీరియల్, పాఠ్యాంశాలు తదితర అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక తయారు చేయాలని డిఈవో టి. వెంకట సునీల్ ను ఆదేశించారు. తరగతి గదులు బాగా పాత పడ్డాయని, లైటింగ్, బోధనా పరికరాలు ఉంచేందుకు అవసరమైన ఇంజనీరింగ్ పనులు చేపట్టాలన్నారు. ఏడాది, ఏడాదిన్నర, రెండేళ్లు, మూడేళ్ల పిల్లలకు బోధిస్తున్న పద్దతులను దగ్గరుండి పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆడియో, వీడియో, ఆట, పాటల ద్వారా పిల్లలు సులువుగా గ్రహించగలుతారని, సరళమైన పద్దతుల ద్వారా పిల్లలకు బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జీ. భానుప్రకాష్ రెడ్డి, ఈఈ జగన్మోహన్ రెడ్డి, డిఈ సరస్వతి, శ్రవణం ప్రాజెక్ట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





# నెల్లూరులో నకిలీ బిఈడి కాలేజీ

**• సిద్దార్థ బీఈడీ కాలేజీ బాగోతం బట్టబయలు • పోలీస్, యూనివర్సిటీ అధికారులు దృష్టి**

**• నిబంధనలకు విరుద్ధం పై యూనివర్సిటీ అధికారుల సీరియస్**

ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు నగరం

నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలోని సిద్ధార్థ బీఈడీ కాలేజీకి అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా సిద్ధార్థ బీఈడీ కాలేజీకి సంబంధించి అనుమతులు ఇచ్చారా..లేదా సరైన అనుమతులు లేకుండానే ఈ బీఈడీ కాలేజీని నడిపిస్తున్నారన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. కొన్ని నకిలీ డాక్యుమెంట్లు కూడా పర్మిషన్ల కోసం దాఖలు చేయడం పై కొన్ని ఫిర్యాదులు వెళ్లాయి. సిద్ధార్థ బిఈడి కళాశాలకు సంబంధించి అనేక ఫిర్యాదులు అధికారుల దృష్టికి వెళ్లడంతో ఉన్నతాధికారులతో పాటు పోలీస్ అధికారులు దీని పై దృష్టి సారించారు. బిల్డింగు దగ్గర నుంచి మున్సిపల్ అధికారుల అనుమతుల వరకు ఈ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. సరైన అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా సిద్ధార్థ బిఈడి కళాశాలను స్థానిక బీవీ.నగర్ సమీపంలో నిర్వహిస్తున్నారు. దీని పై ఇప్పటికే ఉన్నతాధికారులు ఫిర్యాదుల ఆధారంగా విచారణ సిద్ధం చేస్తున్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ అధికారులు కూడా దీని పై సీరియస్ అయినట్లు సమాచారం. సరైన అనుమతులు క్వాలిటీ పరంగా విద్య లేకుండా బీఈడీ కళాశాలను నడపడం పై వారు ప్రధానంగా దృష్టి పెట్టారు. భవనంతో పాటు శానిటేషన్ కు సంబంధించి కార్పొరేషన్ అధికారులు, సమర్పించిన డాక్యుమెంట్లు, అందిస్తున్న విద్య, టీచింగ్, ఇతర సౌకర్యాలకు సంబంధించి ఉన్నతాధికారుల విచారణ ప్రారంభం కానుంది...



# 19 లక్షల రూపాయల వ్యయంతో సి.సి. డ్రైన్ పనులకు శంకుస్థాపన

**-టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి – రూరల్

నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్, బ్యాంక్ కాలనీ నందు టిడిపి నాయకులు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 23వ డివిజన్ లో 6.50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని




అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఎల్లవేళలా మీ ఆశీస్సులు ఉండాలి. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, యువ నేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కనుపర్తి గంగాధర్, స్థానిక కార్పొరేటర్ దుద్దుగుంట. శ్రీనివాసులు రెడ్డి, 23వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు మేకల.మధు, తెలుగుదేశం పార్టీ నాయకులు పామూరు.సుధాకర్ రెడ్డి, పుల్లారెడ్డి, సుబ్బన్న, మల్లికార్జున్ రెడ్డి, అబ్బు.వెంకటరమణ, మురళి రెడ్డి, అంకయ్య, వెంకటేశ్వర్లు, పేరయ్య, కేశవులు, రాజేష్, శివకుమార్, రామకృష్ణ, శివ, వరలక్ష్మి, మహాలక్ష్మి, మాధవి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# పెద్దచెరుకూరు రైతులకు యూరియా పంపిణీ

**టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు రూరల్



నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ పరిధిలోని పెద్దచెరుకూరు రైతులకు యూరియాను టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. కొంత మంది యూరియా పై వదంతులు సృష్టిస్తున్నారు. ఆ వదంతులు నమ్మవద్దు. నెల్లూరు రూరల్ లో రైతులకు పంటకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది. అని అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి మరియు సంక్షేమంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో దూసుకుపోతోంది అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పంట వేసిన ప్రతి రైతుకు యూరియా అందిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మనుబోలు శేషారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇన్చార్జ్ దాట్ల చక్రవర్తిన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సాబీర్ ఖాన్, కో క్లస్టర్ ఇంచార్జ్ మనుబోలు రామ్మోహన్ రెడ్డి, 2వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు మేకల అనిల్, పెద్దచెరుకూరు పి.ఎ.సి.ఎస్. సొసైటీ చైర్మన్ అజయ్ రెడ్డి, పెద్దచెరుకూరు పి.ఎ.సి. ఎస్. సొసైటీ డైరెక్టర్లు రాచూరు రమేష్ యాదవ్, సుబ్బరామయ్య, టిడిపి నాయకులు మేకల హరి, చెన్నారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోలూరు సుబ్బయ్య, బండి శ్రీకుమార్, మురళి రెడ్డి, బాబురావు, సురేంద్ర, శివయ్య, కడిమి సుధాకర్, రఘురామిరెడ్డి, శంకర్ రెడ్డి, సత్యం రాజు, శంకరయ్య, హుస్సేన్, అజీజ్ ఉల్ల, తదితరులు పాల్గొన్నారు...



# అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తిక పౌర్ణమి సామూహిక హారతులు

ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం శ్యామసుందర పురం కాలనీలో కట్ట చివర వెలసి ఉన్న శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ నిర్వాహకులు శరవణ ఆధ్వర్యంలో సామూహిక హారతి కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారికి హారతులు అందించారు. ప్రతి నెల ఐదవ తేదీ శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామికి ఉభయ దాతలుగా కోట కి చెందిన భార్గవ ఐస్ ఫ్యాక్టరీ అధినేత హరి ప్రసాద్, సంధ్యారాణి దంపతులు వ్యవహరించి స్వామివారికి విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు...



# మేకల తిరుమల రెడ్డి స్వగృహంలో కార్తీక పౌర్ణమి దీపారాధన

**-భక్తి భావంతో సత్యనారాయణ వ్రతం**

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



కార్తిక పౌర్ణమినీ పురస్కరించుకుని రామచంద్రపురం మండలం రాయల చెరువు పేట గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి స్వగృహంలో అత్యంత భక్తి భావంతో బుధవారం సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు ఈ వ్రతానికి టిడిపి మహిళా నాయకురాలు గ్రామంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు వచ్చిన మహిళా భక్తులకు తిరుమలరెడ్డి దంపతులు పసుపు కుంకుమలతో సారెను అందజేశారు.

# ఉద్యమంలా కోటి సంతకాలు సేకరణ – మెరిగ మురళీ




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని గూడూరు పట్టణం 21వ మరియు 22వ వార్డు గల రచ్చబండ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మరియు గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మెరిగ మురళీ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రవేట్ పరం చేసేందుకు కుట్ర పన్నడం దారుణమని ఎమ్మెల్సీ మెరుగు మురళి అన్నారు. గూడూరు సనత్ నగర్ లోని వైయస్సార్సీపీ కార్యాలయంలో కోటి సంతకాల సేకరణకు సంబంధించి పాత్రాలను ఆవిష్కరించి సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కుటుంబ ప్రభుత్వం పేద విద్యార్థులకు మెడిసిన్ చదువు దూరం చేసేందుకు పి4 కింద మెడికల్ కళాశాలలో ప్రైవేట్ పరం చేస్తుందని దుయ్య బట్టారు. అనంతరం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి టౌన్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, షేక్ సుభాన్, గూడూరు నియోజకవర్గ ఆర్ టి ఐ విభాగ అధ్యక్షులు శైలేష్, జమల్లా వాసు, సయ్యద్ అల్తాఫ్, పూర్ణ చంద్ర, షేక్ హషీం, షేక్ షమీమ్, బుజ్జ మాధవ్, రఫీ, దయ సాగర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# తిరుపతి శిల్పారామంలో గాంధీ శిల్ప బజార్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి శిల్పారామంలో గాంధీ శిల్ప బజార్ – 2025 కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రదర్శనను పి.డి.డీ.ఆర్.డి.ఏ అధికారి శోభన్ బాబు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించగా అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండీక్రాఫ్ట్స్ సర్వీస్ సెంటర్ టీ.సత్యమూర్తి, ఏపీకే విఐపి, శిల్పారామం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సుధాకర్, ఆర్.ఎస్. జంక్షన్ స్టోర్స్ అధినేత రామ్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ముఖ్యంగా నల్గొండ ప్రాంతం నుండి వచ్చిన సుమారు 40 మంది హస్తకళా, చేనేత కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఇందులో శ్రీకాళహస్తి కోయబొమ్మలు, కలంకారి వస్తువులు, వెంకటగిరి చీరలు, మధురై సుమ్మిడి చీరలు, ఎర్రకోట వస్తువులు, కళ్యం కార్డు బ్లాక్ ప్రింటెడ్ చీరలు, బంజారా బ్యాగులు, బాంబూ క్రాఫ్ట్లు, లెదర్ ప్రొడక్టులు, జ్యూవెలరీ ఐటమ్స్ వంటి అనేక ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నాయి. జాతీయ, రాష్ట్ర అవార్డు గ్రహీత కళాకారులు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. నవంబర్ 3 నుండి 9 వరకు జరగనున్న ఈ గాంధీ శిల్ప బజార్‌ను తిరుపతి మహానగర ప్రజలు సందర్శించి చేనేతలను కొనుగోలు చేసి భారతీయ హస్తకళలను ప్రోత్సహించాలని నిర్వాహకులు, కళాశాల స్వచ్ఛంద సేవ సంస్థ కార్యదర్శి డాక్టర్ గుమ్మడిపూడి దసరాచారి పిలుపునిచ్చారు...



# కార్తీక పౌర్ణమి వేడుకలతో శివాలయం సందడి నెలకొంది



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని శివాలయంలో భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. మహిళలు భక్తి పూర్వకంగా దీపారాధన నిర్వహించగా ఆలయ ఆవరణ మొత్తం దీపాల వెలుగులతో కాంతులీనింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, అలంకరణలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శివుని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తజనాలతో కిటకిటలాడింది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆలయం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. కొంత సేపు వాహనాలు నిలిచిపోవడంతో భక్తులకు ఇబ్బందులుకు గురయ్యారు...

# శ్రీ వాల్మీకేశ్వర స్వామికి, శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి వైభవంగా అన్నాభిషేకం



నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి

నాగలాపురం మండలం సురుటుపల్లి లోని శ్రీ సర్వ మంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ వాల్మీకేశ్వర స్వామి వారిని, శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని అన్నంతో బుధవారం సాయంత్రం అన్నంతో అలంకరించారు. తదుపరి కొంచం అన్న ప్రసాదమును ఆలయ ప్రాకారం నందు గంగలో కలుపుతూ పాడిపంటలు బాగా పండి ప్రజలకి అన్నం



కొరత లేకుండా అందరూ సుభిక్షంగా, క్షేమంగా ఉండాలని ప్రతి సంవత్సరం ఈ పూజలు నిర్వహించడం జరుగుతుందని ప్రధాన అర్చకులు కార్తికేసన్ తెలిపారు. అనంతరం స్వామివారిని అలంకరించిన అన్న ప్రసాదంను భక్తులకు ఉచితంగా పంచి పెట్టారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఉపవాసంతో ఉండి ఆలయ ప్రాంగణంలో నేతి దీపాలు వెలిగించి స్వామి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డి.పద్మనాభ రాజు, కార్యనిర్వహణాధికారి పి.లత, ఆలయ పాలకమండలి సభ్యులు కే.శ్రీనివాసులు నాయుడు, హంస, కే.కవిత, నెల్సన్ మండేలా, నాగభూషణమ్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

గురువారం , 6 నవంబర్, 2025


## వెలంపాలెంలో పిఎం ప్రవాస్ యోజన కార్యక్రమం

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి



రామచంద్రపురం మండలం వెలంపాలెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో పి ఎం ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు.మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి బిజెపి సీనియర్ నాయకులు అనకాపల్లి బిజెపి ఇంచార్జ్ ,రామచంద్రపురం మండల బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు ముఖ్య అతిథిగా, మండల బిజెపి ఆత్మ నిర్భర్ భారత్ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావు విశిష్ట అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన కార్యకర్తల సమావేశంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో మండల పదాదికారులను,శక్తి కేంద్రాల ప్రముఖులను,పోలింగ్ బూత్ కమిటీలను నియమించడం జరిగింది.అదేవిధంగా మండలంలో పలువురు ఇంచార్జి చిట్టిబాబు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది.ఈ సమావేశంలో శక్తి ప్రముఖులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ ప్రధాని మోడీ పథకాలను ప్రతీ గ్రామంలోనూ,బూత్ స్థాయిలో తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని వక్తలు సూచించారు.ఈ సందర్భంగా స్వదేశీ ప్రతిజ్ఞ చేసి ఇంటింటా స్వదేశీ ప్రతీ ఇంటా స్వదేశీ స్టిక్కర్స్ అంటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి,మండల ఓబీసీ నాయకులు ఇంధన సత్యనారాయణ,మండల బిజెపి ఉపాధ్యక్షురాల వేటూరి మహాలక్ష్మి, మహిళా నాయకురాలు పద్మావతి, ఆరెస్సెస్ నాయకులు నారాయణ, మండల బిజెపి కార్యవర్గ సభ్యులు చింతా సత్యనారాయణ,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## హాసన్ బాధలో స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర

రామచంద్రపురం ప్రజాభూమి ప్రతినిధి.



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసిబి,ట్రాక్టర్ల సహాయంతో రోడ్ కు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు స్వయంగా ట్రాక్టర్ నడిపి చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించడంలో సహకరించారు. దీంతో ఇప్పటివరకు రోహదారు ఇరువైపులా ఉన్న చెత్త తరలించడంతో కాకినాడ- కోటిపల్లి ప్రధాన రహదారి తో పాటు గ్రామంలో పురవీధులు శుభ్రంగా దర్శినమిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి: డాక్టర్ చప్పిడి





రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.

సీజనల్ వ్యాధులపై గ్రామాలలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అలాగే ప్రభుత్వ నిర్వహించే వైద్య ఆరోగ్య కార్యకలాపాలలో ప్రతి గ్రామీణ వైద్యుడు పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు స్థానిక ఎస్వీఎన్ గ్రాండ్ హొటల్ లో అలెంబిక్ కంపెనీ ఏర్పాటుచేసిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో ప్రసంగించారు రూరల్ మెడికల్ ప్రాక్టీస్ సొసైటీ కార్యదర్శి శోభన్ బాబు కోశాధికారి దంగేటి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకురావడం జరుగుతుందని అలాగే మెడికల్ కాలేజీలు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్తో ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని ఆ విధంగా చేస్తే త్వరగానే మనకి కాలేజీలు పూర్తవుతాయని పూర్వ జగన్ గవర్నమెంట్లో పేరుకి కాలేజీలు స్థాపించామని చెప్పడమే గాని ఎక్కడ అమలులోకి రాలేదని ఏదైనా సుమారు 28 మెడికల్ కాలేజీలు సంస్థలు అయితే తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీ రామారావు అలాగే చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మాత్రమే ఇవన్నీ ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు అలాగే ఎంబిబిఎస్ సీట్లు కూడా త్వరలో పెరుగుతాయని గ్రామీణ వైద్యులు వారి యొక్క పరిధి దాటి వైద్యం చేయరాదని అలాగే వైద్య విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని డాక్టర్ చప్పిడి తెలియజేశారు కార్యక్రమంలో సుధాకర్ శ్రీనివాస్,సత్యనారాయణ, లలిత కుమారి, సుజాత కమల శ్రీనివాస్,కె వి వి సత్యనారాయణ,జిల్లాలోని అనేక గ్రామాల గ్రామీణ వైద్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## రామచంద్రపురం లో కలకలం రేపిన బాలిక ఆత్మహత్య...

### భాష్యం స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని- ఆత్మహత్య లేక హత్య అనే కోణల్లో దర్యాప్తు.

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.





రామచంద్రపురం పట్టణంలోభాష్యం స్కూల్ నందు ఐదవ తరగతి చదువు తున్న సిర్రా రంజిత (11) ఇంట్లో ఎవరు లేని సమయంలో సున్నీ తో ప్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.మంగళవారం ఉదయం స్కూల్ కి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన రంజిత ఆత్మహత్య కు పాల్పడిన తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.బాలిక ను ఎవరైనా హత్య చేసి ఆత్మ హత్యగా చిత్రీకరించేందుకు చున్నీ బాలిక మెడకు వేసి ప్యాన్ కు వ్రేలాడుదీశారా? అనే సందేహాలు వ్యక్త మౌతున్నాయి.బాలిక ఆత్మ హత్యకు పాల్పడిన గృహానికి పోలీసులు చేరుకుని గదిని క్షుణ్ణంగా పరిశీలించారు.బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రి కి తరలించి రామచంద్రపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .బాలిక ఆత్మహత్యకు పాల్పడిందా ?లేక ఎవరైనా హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నం చేసారా? అనే పేరు కోణాల్లో పోలీసులు ఆరా తీస్తున్నారు ఆత్మ హత్య కు పాల్పడిన బాలిక తల్లి సునీత స్థానిక ఏరియా ఆసుపత్రిలో స్థాఫ్ నర్స్ గా పని చేస్తుండగా, తండ్రి రాజు ముంబై లో మెరైన్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు.వీరి పెద్ద కుమార్తె వేరే ప్రాంతం లో నవోదయ స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతుంది.తల్లి, ఆత్మ హత్యకు పాల్పడిన బాలిక మాత్రమే ఇక్కడ రామచంద్రపురంలో అద్దె గృహంలో ఉంటున్నారు.బాలిక తల్లి కాకినాడలో తన బంధువుల వద్దకు వెళ్ళిన నేపథ్యంలో బాలిక రంజిత స్కూల్ నుంచి ఆటోలో ఇంటికి తిరిగి వచ్చిన వెంటనే తల్లికి ఫోన్ చేసినట్లు సమాచారం.తల్లి సునీత ఇంటికి చేరుకునే లోపు బాలిక ఈ అఘాత్యానికి పాల్పడిందని ఆవేదన.ఇంట్లో బాలిక ఒంటరిగా ఉండడాన్ని గమనించి ఎవరైనా ఏమైనా చేసి హత్య చేశారా? లేక ఆత్మ హత్య కు పాల్పడిందా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.వీరు ఉంటున్న అద్దె గృహ యజమాని కుమారుడు నేర చరిత్ర కలిగిన వ్యక్తి కావడంతో అతనితోపాటు వీరి ఇంటికి తరచూ వచ్చే వ్యక్తులపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు.అదేవిధంగా బాలిక చదువుకున్న బాష్యం స్కూల్ రాక పోకలలో ఎవరైనా ఈ బాలికను వెంబడిస్తున్నారా?అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేస్తున్నారు.ఏదిఏమైనా పూర్తి సమాచారం పోలీసులు దర్యాప్తులో తేలాల్సి వుంది.

## రంజిత మృతి పై సమగ్ర దర్యాప్తు చేయాలి- ప్రభుత్వాన్ని ప్రజాసంఘాలు డిమాండ్

### ఏరియా ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శన- మృతురాలి కుటుంబాన్ని పరామర్శ .

రామచంద్రపురం, ప్రజా భూమి ప్రతినిధి.



భాష్యం స్కూల్ విద్యార్థిని రంజిత అనుమానాస్పద మృతి పై సమగ్ర దర్యాప్తు చేయాలని- పీ.డీ.ఎస్.యూ, ఏ.ఐ.కె.ఎమ్.ఎస్, ఐ.ఎఫ్. టీ.యూ ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈమేరకు బుధవారం రామచంద్రపురంలో స్థానిక విలేఖరులతో మాట్లాడారు. రామచంద్రపురం భాష్యం స్కూల్లో 5వ తరగతి విద్యార్థిని చిర్రా రంజిత (11) అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనపై పీ.డీ.ఎస్.యూ, ఏ.ఐ.కె.ఎం.ఎస్, ఐ.ఎఫ్.టీ.యూ ప్రజా సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. ఈ ఘటనపై ప్రభుత్వం అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, ఏ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు వెంటపల్లి భీమశంకరం తదితరులు ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. తల్లిదండ్రులు ఈ మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడంతో, వారు ఉంటున్న అద్దె ఇంటి ఓనర్ కుమారుడిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఆయనపై మాకు అనుమానం ఉందని తల్లిదండ్రులు అంటున్నారని అన్నారు. ఆయన పై కూడా దర్యాప్తు జరపాలని ప్రజా సంఘాలు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంజిత మృతి పై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని, ఉన్నతాధికారుల కమిటీతో విచారణ జరిపి, అద్దె ఇంటి వద్ద, భాష్యం స్కూల్లో కూడా అంతర్గత దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు ఆత్మహత్యలు పెరిగాయని, విద్యార్థులు ఆత్మ హత్యలు అరికట్టాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టీ . యూ నాయకులు చింతా రాజారెడ్డి, పీ.డీ.ఎస్.యూ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కన్నుల పండువుగా కార్తీక పౌర్ణమి పర్వదినం

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.





బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని మహిళలు, పురుషులు పిల్లలు కుటుంబ సమేతంగా పవిత్రమైన శబరీ గోదావరి జీవనాధుల సంఘమతీరంలో వడ్డీగూడెం గ్రామం వద్ద నదీ స్నానాలను ఆచరించి, గోదావరి దగ్గర పూజలు చేశారు.



అనంతరం మహిళా భక్తులు అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలారు, అలాగే వడ్డీగూడెం గ్రామం వద్ద వెలిసియున్న శ్రీ సతి పార్వతి రుద్ర కోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం వద్దగల ధ్వజస్తంభం వద్ద రావి చెట్టు కింద, మారేడు చెట్టు కింద, ఉసిరి చెట్టు కింద భక్తులు పూజలు చేసి దీపాలను వెలిగించి స్వామివారిని దర్శించు దర్శించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా వడ్డిగూడెం శివాలయంలో ఆలయ చైర్మన్ బొర్రా ఆదినారాయణ అండ్ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు మల్లాది సత్యనారాయణ శాస్త్రి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం జ్వాలాతోరణం నిర్వహించారు. ఈ కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయం భక్తులతో పోటెత్తింది, అలాగే మండలంలోని రేకపల్లి గ్రామం వద్ద వెలసి ఉన్న కోట మైసమ్మ ఆలయం ప్రాంగణంలో వెలసియున్న శివాలయం వద్ద, అలాగే శ్రీరామగిరి గ్రామం వద్ద వెలసియున్న శ్రీ సుందర సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని దేవాలయాలు అన్ని భక్తులతో పోటెక్కాయి. కార్తీక సోమవారాల్లో, కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు. ఈ కార్తీకమాసంలో మరికొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి, ఉసిరిక చెట్టు కింద శ్రీహరి దామోదర స్వరూపాన్ని ప్రతిష్ఠించి ఉసిరికాయలతో పూజించడం కార్తిక మాసపు ప్రత్యేకత, కార్తికమాసం భక్తి, జ్ఞానం, ధ్యానం సమన్వయమైన మాసం. పౌర్ణమి చంద్రుడు కృత్తికా నక్షత్రంలో ఉన్నప్పుడు వచ్చే ఈ మాసానికి అధిదేవత అగ్ని అందుచేత ఇది యజ్ఞ సంబంధమైన పవిత్ర మాసం. కార్తీక మాసంలోని సోమవారాలు, ఏకాదశి, పౌర్ణమి తిథుల్లో ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగిస్తారు. ఉసిరి చెట్లు ఉన్న వనంలో బంధు మిత్రులతో కలిసి వనభోజనం చేయడం మరొక ప్రత్యేకత. కార్తికమాసంలోని ఆచారాలు కేవలం ఆధ్యాత్మిక ప్రయోజనాలనే కాకుండా ఆరోగ్యపరమైన ప్రయోజనాలనూ అందిస్తాయి. ఈ కాలంలో జఠరాగ్ని మందగిస్తుందనే శాస్త్రపరమైన సత్యాన్ని గ్రహించి, ఉపవాసం ద్వారా శరీర శుద్ధి సాధించడం పద్ధతి. ఈ విధంగా, కార్తిక మాసం కేవలం పూజల, వ్రతాల మాసం మాత్రమే కాదు- భక్తి, జ్ఞానం, ఆరోగ్యం, సమాజ సమతా,ప్రకృతి పట్ల కృతజ్ఞతా భావాలను పునరుద్ధరించే దివ్య మాసం. అటువంటి ఎంతో పవిత్రమైన ఈ కార్తీకమాసంలో వచ్చే ఈ కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని మండలంలోని భక్తులు వైభవంగా ఘనంగా నిర్వహించారు.

## జొన్నాడ ఫ్లైఓవర్ పనులు పరిశీలించిన కలెక్టర్ మహేశ్ కుమార్

### సర్వీస్ రోడ్ నిర్మాణానికి ఆదేశాలు.



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

ఆలమూరు - ప్రమాదాలు పెరిగిపోతున్న జొన్నాడ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ మహేష్కుమార్ బుధవారం సమీక్షించారు. ఏళ్లుగా పనులు నిలిచిపోయి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కలెక్టర్ సంబంధిత అధికారులతో అక్కడి పరిస్థితులను పరిశీలించి, పాత కాంట్రాక్ట్ సంస్థను తొలగించి, బాధ్యతలను కొత్త కాంట్రాక్టర్కు అప్పగించినట్లు అధికారులు వివరించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ముందుగా రెండు సర్వీస్ రోడ్లను అత్యవసరంగా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే రెండు-మూడు నెలల్లో ఫ్లైఓవర్ పనులన్నీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధి సురేష్కు సూచించారు.

## అగ్ని బాధిత కుటుంబాలను పరామర్శించిన కూటమి నాయకులు



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

మండలంలోని సీతంపేట గ్రామంలో బుధవారం రెండు ఇళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోవడం జరిగింది, విషయం తెలుసుకున్న కూటమి నాయకులు అగ్ని ప్రమాదం జరిగిన ఇళ్లను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అగ్ని ప్రమాదం జరగటం చాలా దురదృష్టకరమనీ, ధైర్యంగా ఉండాలని బాధితులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి, పార్టీ సీనియర్ నాయకులు బొర్ర నరసింహారావు, ముత్యాల సిద్ధార్థ, సొసైటీ మాజీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, భాను, అంజన్ రావు, పండు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవస్వామి ఆలయానికి ఆర్వో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ బహుకరణ



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం మండలం, ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి, గోపాల స్వామి వారి దేవస్థానంనకు బెంగుళూరు వాస్తవ్యులు వినపాముల రమేష్ కుమార్ గాయత్రి దంపతులు లక్షా యాభైవేల రూపాయలు విలువ చేసే ఆర్వో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను బహూకరించారు. ఈ ప్లాంట్ ద్వారా గంటకు 500 లీటర్లు శుద్ధ జలాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహక కార్యదర్శి ఆధ్వర్యంలో వారికి ఆలయ అర్చకులు మర్యాదలతో సిబ్బంది స్వామి వారికి చిత్ర పటాన్ని బహుకరించారు.

## కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్ స్వామిని కలిసిన రాజోలు వైయస్సార్ నాయకులు

ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి

అమలాపురం నియోజకవర్గం కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ స్వామి నిమర్యాద పూర్వకంగా కలిసిన రాజోలు నియోజకవర్గ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కె ఎస్ ఎన్ రాజు , మల్కిపురం సర్పంచ్ గెడ్డం తులసి భాస్కర్ ,కంచెర్ల శేఖర్ ,తెన్నేటి కిషోర్ ,రాపాక శ్రీనివాస్ ( ఆర్ ఎస్ ఎన్) ,ముప్పర్తి త్రిమూర్తులు కానూరు బాబీ తదితరులు పాల్గొన్నారు,



## బాలిక కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సుభాష్

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.



రామచంద్రపురంలో ఒక ప్రైవేట్ స్కూల్లో 5 వ తరగతి చదువుతున్న బాలిక ఆత్మహత్య చేసుకోవడం పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన సత్యంలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన బాలిక కుటుంబాన్ని ఇరువురు బుధవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. బాలికను స్థానిక ఏరియా హాస్పిటల్ కు తరలించగా మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం



హాస్పిటల్ కెళ్ళి బాలిక మృత దేహాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులకు ఓదార్పు చెప్పారు. సిర్రా రంజిత (11) ఇంట్లో ఎవరు లేని సమయంలో సున్నీతో ప్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమా చారం. బాలిక మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మ హత్య కు పాల్పడిన బాలిక తల్లి స్థానిక ఏరియా ఆసుపత్రి లో స్థాఫ్ నర్స్ గా పని చేస్తుండగా, తండ్రి ముంబై లో మెరైన్ ఇంజనీర్ గా పనిచేస్తున్నట్లు సమాచారం. ఆ కుటుంబానికి మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంత్రి వెంట రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# పాలల్లో వెన్న శాతం పెంచడానికి పశువులకు సరైన దాణా వ్యాయామం పోషకాలు అందించాలి

## పశు వైద్యాధికారి మున్నంగి హరికృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

పాలల్లో వెన్న శాతం పెంచడానికి పశువులకు సరైన దాణా, వ్యాయామం, పోషకాలు అందించాలని పశువైద్యాధికారి మున్నంగి హరికృష్ణ అన్నారు. బుధవారం పశు వైద్యశాలలో ఆయన మాట్లాడుతూదపాలల్లో వెన్న శాతం ఎలా పెంచాలో పాడి రైతులకు వివరించారు. 1.లేత దశలోని గడ్డిలో పీచు పదార్థం తక్కువగా ఉన్నందున పాల దిగుబడి తగ్గుతుంది కాబట్టి పశువులకు అందించే మేపులో 1/3 వంతు ఎండు గడ్డి ఉండాలి. 2.పశుగ్రాసాన్ని అంగుళంలో 1/4 కంటే చిన్న ముక్కలుగా చేసి మేపటం వల్ల వెన్న శాతం తగ్గుతుంది కాబట్టి పశుగ్రాసాన్ని అంగుళంలోపు మరీ చిన్నగా కత్తిరించి మేపకూడదు. 3.దానాలు మొలాసిస్ ఎక్కువగా కలిపితే వెన్న శాతం తగ్గుతుంది కాబట్టి దానాల్లో 10 నుంచి 15% కంటే మించి మొలాసిస్ కలపకూడదు. 4.పాడి పశువులకు అందించే దానాలు రెండుసార్లు కాకుండా నాలుగు నుంచి ఐదు సార్లు కొద్దికొద్దిగా ఇవ్వడం మంచిది. దానాను నీటితో కలిపి కాకుండా తడిపి ఇవ్వాలి. పాడి పశువులకు అందించే పచ్చి మేత 30 నుంచి 50% పప్పు జాతి పశుగ్రాసం ఉండే విధంగా చూడాలి పశుగ్రాసాన్ని పూత దశలో కోసి వేయాలి. 5.వరిగడ్డి ప్రతిరోజు 9 నుంచి 10 గంటల పాటు పశువులకు ముందు ఉంచాలి పశువులు ఎంత ఎక్కువ సేపు గట్టి నమిలి నెమర వేస్తే అంత లాలాజలం స్రవించి పాలలో వెన్న శాతం పెరుగుతుంది. పశుగ్రాసం ఎండు మేతను దానా కంటే 1- 2 నుంచి రెండు గంటల ముందే అందివ్వాలి. దానా తర్వాత గడ్డి పశుగ్రాసం అందిస్తే వెన్న శాతం తగ్గుతుంది. 6.పశువులకు అధిక ఉష్ణోగ్రతకు లోను కాకుండా శీతల స్థితిని కల్పించాలి పశువుల పాకలు ఎత్తైన ప్రదేశంలో గాలి వెలుతురు వీచేలా నిర్మించాలి 7.పశువులను నీళ్ల కుంటల్లో ఈదనివ్వాలి. బైపాస్ ప్రోటీన్ అధికంగా లభ్యమయ్యే ప్రతి చెక్కను రాత్రి నానబెట్టి ఉదయం అందించాలి, నూనె తీసిన నువ్వులు కొబ్బరి వేరుశనగ చక్క వల్ల కూడా



వెన్న శాతం పెరుగుతుంది.దానాలో వంటసోడా రోజుకి 120 గ్రాములు తో ప్రారంభించి 240 గ్రాములు వరకు కలిపి ఇవ్వటం వల్ల పాల దిగుబడితో పాటు వెన్న శాతం పెరుగుతుంది. 8.ముందు పితికిన పాలలో కంటే చివర పితికిన పాలల్లో వెన్న శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి చివరి దారులను కూడా పితకాలి అని పాడి రైతులకు హరికృష్ణ వివరించారు.

# ఇక ఫోన్ లోనే పోస్టల్ సేవలు.

డాక్ సేవా యాప్ ఆవిష్కరించిన పోస్టల్ శాఖ.




ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

తపాలా సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ఇండియాపోస్ట్ మార్పులు చేస్తోంది. శరవేగంగా సేవలు అందించేందుకు కొత్తయాప్ను ప్రవేశపెట్టింది. తపాలాశాఖ మొత్తం సేవలన్నీకూడా స్మార్ట్ఫోన్ ద్వారానే వినియోగించుకునేలా డాక్సేవ పేరిట యాప్ను విడుదల చేసింది. ఇక పోస్టాఫీస్ మీజేబు లోనే అన్న నినాదంతో పోస్టల్ శాఖ తన ఎక్స్ ఖాతాలోకూడా పోస్టుచేసింది. పార్సిల్ ట్రాకింగ్, పోస్టేజి కాలిక్యులేషన్, ఫిర్యాదుల నమోదు, బీమా ప్రీమియం చెల్లింపులు వంటి సేవలు పొందవచ్చు స్పీడ్పోస్టు, మనీ ఆర్డర్ వివరాలను చెక్ చేసుకోవచ్చు. దేశీయ అంతర్జాతీయ పార్శిల్ సేవలకు ఎంత ఛార్జి అవుతుందో తక్షణమే లెక్కించుకోవచ్చు. స్పీడ్పోస్టు, రిజిస్టరుపోస్టు, పార్సిల్ బుకింగ్ సేవలు గంటల తరబడి లైన్లో ఉండాల్సి అవసరంలేకుండా యాప్ ద్వారానే పూర్తి చేయవచ్చు. కార్పొరేట్ కస్టమర్లకోసం ప్రత్యేక యాక్సెస్ను కూడా ఏర్పాటుచేసారు. ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్లో డాక్ సేవా యాప్ అని టైప్చేసి డౌన్లోడ్చేసుకోవచ్చు. మొబైల్లో యాప్ డౌన్లోడ్ అయ్యాక ఈమెయిల్ ఐడి, లేదా మొబైల్ నంబరుతో రిజిస్టరుఅవ్వాలి. ఒటిపి తో లాగిన్ అయి సేవలు పొందవచ్చు.

### జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జంగారెడ్డిగూడెం ఏ ఎస్ పి సుస్మిత



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి జంగారెడ్డి గూడెం అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ)గా పదవీ బాధ్యతలు స్వీకరించిన 2023 బ్యాచ్ కు చెందిన సుస్మిత, ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్కి పూల మొక్కను అందజేసి తమ కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ , నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఎస్పీ సుస్మితకి జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాలలో శాంతి భద్రతల పరిస్థితిపై, ముఖ్యంగా ఆ ప్రాంతంలో జరిగే నేరాల నియంత్రణకు తీసుకోవలసిన వ్యూహాత్మక చర్యల గురించి వివరించారు.ఎస్పీ .. జంగారెడ్డిగూడెం ప్రాంతంలో సమర్థవంతమైన పోలీస్ పాలన అందించేందుకు, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పని చేసేందుకు అవసరమైన మార్గదర్శకాలను సుస్మితకి అందించారు.నూతన ఏఎస్పీ సుస్మిత జిల్లా ఎస్పీ సూచనలు, సలహాలను పాటించి, ఆ ప్రాంతంలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానని తెలియజేశారు.

# పత్తి పంటకు మద్దతు ధర

- ప్రత్తి కొనుగోలు ధరల పట్టి విడుదల చేస్తున్
- ఎంఎల్ఎ రోషన్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి

కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వాన్ని మరోసారి నిరూపించిందని చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ అన్నారు. బుధవారం చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చీదరాల దుర్గా పార్వతితో కలిసి ప్రత్తి పంట రైతుకు గిట్టుబాటు ధరల పోస్టర్ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2025 26 సీజన్లో రైతులు పండించిన ప్రత్తి పంటను మీడియం స్టాంపుల్ ను రూ.7710 లకు ,లాంగ్ స్టాంపుల్ రూ. 8110 ల చొప్పున కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయుటకు రాష్ట్రంలోని అన్ని ప్రత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించున్నందున, జంగారెడ్డి గూడెం సబ్ యార్డ్ నందు ప్రత్తి కొనుగోలు కేంద్రం వద్ద కొనుగోలు చేయబడునని ఎమ్మెల్యే అన్నారు. రైతులు ప్రత్తి పంటను తెచ్చుకునే ముందుగానే ఆధార్ జిరాక్స్, పట్టాదారు పుస్తకం జిరాక్స్ పత్రాలు తీసుకుని వెళ్లి రైతు సేవ కేంద్రాలను సంప్రదించి వీఏఏలచే సి యం యాప్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ,కంపాస్ కిసాన్ యాప్ నందు స్లాట్ బుకింగ్ చేసుకుని తాము ఎంచుకున్న జిన్నింగ్ మిల్లు కు తెచ్చుకోవాల నీ సూచించారు. రైతులు ఆండ్రాయిడ్ లేదా ఆపిల్ మొబైల్ ఫోన్లో కంపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని స్లాట్ పొందిన తర్వాత మాత్రమే రైతులు తమ ప్రత్తి పంటను నాణ్యత ప్రమాణాలతో తీసుకురావాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చీదరాల దుర్గా పార్వతి మాట్లాడుతూ తేమశాతం ఎనిమిది శాతం మాత్రమే ఉండవలెనని ,ఎనిమిది శాతం కంటే ఎక్కువ ఉన్నచో ప్రతి ఒక్క శాతానికి 81. పైసలు చొప్పున ధర తగ్గుతుందని, ఇలా 12% కంటే మించి తేమ ఉన్న ప్రత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేయదని రైతులకు సూచించారు. జంగారెడ్డి గూడెం సబ్ యార్డ్ లేదా జంగారెడ్డిగూడెం సెంటర్ కు కేటాయించిన జిన్నింగ్ మిల్స్ గుంటూరులో శ్రీ సాయి ఎంటర్ప్రైజెస్ సాయి నాగ బాలాజీ సిండికేట్, జి ఎస్ ఆర్ కాటన్ కార్పొరేషన్, శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ ల నందు తెచ్చి అమ్ముకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు పొందాలని సూచించారు .ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కేంద్రాల మధుబాబు, వ్యవసాయ శాఖ ఎ డి వై సుబ్బారావు ,ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎస్ కె మెహరాజ్ పాషా,పోతునూరు సొసైటీ అధ్యక్షుడు పి.గాంధీ లు పాల్గొన్నారు

# గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి:ఎస్ఎఫ్ఐ

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ ఎఫ్ ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు కోట రామచంద్రపురం, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ కు ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం వినతి పత్రం అందించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె లెనిన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన వసతి గృహాలలో గిరిజన విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రగల్బాలు పలుకుతుందని విమర్శించారు. కానీ వాస్తవానికి



వసతి గృహాలలో విద్యార్థులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. బుట్టాయగూడెంలో గిరిజన బాలుర వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరినప్పటికీ పట్టించుకునే నాథుడు కరువయ్యాడని ధ్వజమెత్తారు. బర్రింకలపాడు వసతి గృహ ప్రహరీ గోడను రోడ్డు విస్తరణలో పగలగొట్టి, ఇప్పటివరకు తిరిగి నిర్మాణం జరగలేదని అన్నారు. అదే గురుకుల పాఠశాలలో మ్యాథ్స్,, బయాలజీ, సివిక్స్ ఎకనామిక్స్, తెలుగు,సబ్జెక్టుల అధ్యాపక పోస్టులు ఖాళీలను భర్తీ చేయలేదని చెప్పారు. అధికారులు వెంటనే గిరిజన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు డి నాగేంద్ర, కె శేషాద్రి పి.నాని తదితరులు పాల్గొన్నారు

# యువతీ యువకులకు భారీ జాబ్ మేళా

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవడం ద్వారా యువత తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హితవు పలికారు. ఏలూరు అశోక్ నగర్ లోని కే. పి. డి. టి హైస్కూల్ ఆడిటోరియంలో ఎమ్మెల్యే బడేటి చంటి సహకారంతో నియోజకవర్గం యువతీ యువకులకు బుధవారం భారీ జాబ్ మేళా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాధికారి జితేందర్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు దిశా నిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. దీనిలో భాగంగా ప్రైవేట్ కంపెనీలను కూడా భాగస్వామ్యం చేస్తూ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు



నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్న ఉద్దేశంతో యువత ఉన్నత విద్య అభ్యసించేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. యువతీ యువకులు అంది వచ్చిన అవకాశాలను ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకుంటూ వాటి ద్వారా జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ముందడుగు వేయాలని ఆయన సూచించారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ దాదాపు 19 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. దాదాపు నియోజకవర్గ పరిధిలోని 232 మంది యువత వివిధ కొలువులకు ఎంపిక అవ్వడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు వచ్చిన అభ్యర్థులకు ఎమ్మెల్యే బడేటి చంటి భోజన వసతి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్లేస్మెంట్ అధికారి కే. ప్రవీణ్, ఈడ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, మాజీ చైర్మన్ పూజారి నిరంజన్, టిడిపి ఏలూరు నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు నెర్సు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి...ఆకాశంలో బీవర్ సూపర్మూన్ అద్భుతం

ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు



కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆకాశంలో అద్భుత దృశ్యం కనువిందు చేసింది. చంద్రుడు సాధారణం కన్నా పెద్దగా, మరింత ప్రకాశవంతంగా కనిపించాడు. దీనిని బీవర్ సూపర్మూన్గా పిలుస్తారు. పౌర్ణమి సమయంలో చంద్రుడు భూమికి అత్యంత దగ్గరగా రావడం వల్ల ఇలా కనపడుతుంది. ఈసారి చంద్రుడు భూమికి మరింత దగ్గరగా ఉంటాడు, సాధారణ పౌర్ణమి కన్నా 7 శాతం పెద్దగా, 16 శాతం ఎక్కువగా ప్రకాశవంతంగా కనిపిస్తాడు. టెలిస్కోప్తో చంద్రుడిని స్పష్టంగా చంద్రుని చూసిన పలువురు ఆనందాన్ని వ్యక్తం చేశారు.





## దుర్గా మల్లేశ్వర ఆలయంలో పౌర్ణమి శోభ

ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట

తాడిచర్ల గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ శ్రీ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తీక పౌర్ణమి శోభ వెల్లివిరిసింది. ఈ సందర్భంగా అభిషేకములు , దీపారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు . ఆలయ అర్చకులు రేణుశర్మ, అశ్వనిశర్మ మరియు ఆలయకమిటీ పరివేక్షణలో నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన బుట్టాయిగూడెం పీఎం శ్రీ హై స్కూల్ ప్లస్ విద్యార్థినులు.




ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

స్థానిక పీఎం శ్రీ హై స్కూల్ ప్లస్ కు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.సుబ్బలక్ష్మి తెలిపారు. పాఠశాల హెచ్ఎం బుధవారం విలేకరులతో మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ నెల నాలుగవ తేదీన ఏపీఎస్ డబ్ల్యూ ఆర్ పెదవేగి పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో బుట్టాయిగూడెం పీఎం శ్రీ హై స్కూల్ ప్లస్ కు చెందిన కె. చైతన్య( అండర్ 14 ఇయర్స్ విభాగం ),పి. రమ్య( అండర్ 17 ఇయర్స్ విభాగం) లో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ విద్యార్థులు కడప, పశ్చిమగోదావరి జిల్లాలలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఎంపికైన విద్యార్థినులకు శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్.సీతారాం, తెల్లం శ్రీనివాసరావు, కె రామచంద్రం లను సిబ్బంది, పాఠశాల నిర్వహణ కమిటీ, గ్రామస్తులు అభినందించారు.ద

## అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐటిడిఏ పీవో పై చర్యలకు సిపిఎం డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పరిహారం విషయంలోఅవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కోట రామచంద్రపురం ఐటిడిఎ పీవో పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ బుట్టాయగూడెం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.సిపిఎం బుట్టాయగూడెం మండల కమిటీ సమావేశం బుధవారం పోలోజు.నాగేశ్వరావు అధ్యక్షతన. జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం బుట్టాయగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ కుకునూరు మండలానికి చెందిన కూటమి నాయకులతో కలిసి ఐటిడిఎ పీవో నిర్వాసితుల నుండి పెద్ద ఎత్తున కమిషన్ లు దండుకుంటున్నారని, దీనిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని. పీఓపై శాఖ పరిమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్వం కోల్పోయిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులని అండగా ఉండాల్సిన పిఓ నిర్వాసితుల్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కమిషన్ ఇవ్వకపోతే మీ మీద క్రిమినల్ కేసులు పెట్టి, జైల్లో పెట్టేస్తానని అనటమే కాకుండా స్థానిక కూటమి నాయకులతో మీరు మాట్లాడుకుని సెటిల్మెంటు చేయాలని చెప్పడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిర్వాసితులు ప్యాకేజీ విషయంలోని పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని, జిల్లా కలెక్టర్ స్పందించి కుక్కునూరు సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి నిర్వాసితులకి న్యాయం చేయాలని కోరారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐటిడిఎ పీవో ను వెంటనే సస్పెండ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కొరసా జలపాలు. చంద్రు బుల్లెమ్మ. కురసం భీమరాజు. పూనం శేఖర్, మడకం శ్రీదేవి. మడకం పోచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి వారి హుండీ లెక్కింపు

-85 రోజులకుగాను రూ 12,11,710 ఆదాయం లభించింది



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంల బుధవారం హుండీలు లెక్కించగా వచ్చిన సొమ్ము రూ ,12, 11,710/-లు స్వామివారికి ఆదాయం లభించినట్లు దేవస్థానం ఈవో పి.తారకేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వామివారికి భక్తులు 85 రోజులకు గాను రోజులకు లభించిన ఆదాయం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు అర్చకులు సిబ్బంది సేవకులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

నూతన జాతీయ రహదారి నిర్మాణ పరిధిలో విద్యుత్ స్తంభాల మార్పు పనుల దృష్ట్యా జీలుగుమిల్లి సబ్ స్టేషన్ పరిధిలోని జీలుగుమిల్లి టౌన్ ఫీడర్,తాటియకులగూడెం ఫీడర్ ల యందు గురువారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు విద్యుత్ సరఫరా ను నిలిపివేయనున్నట్లు జంగారెడ్డిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు.కావున వినియోగదారులు సహకరించగలరని కోరారు..

## గ్రామ గ్రామాన శివాలయాల్లో కార్తీక పౌర్ణమి పూజలు

ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు



కార్తీక మాసోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన శివాలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. దెందులూరులో గ్రామపంచాయతీ వార్డు మెంబర్ వైఎస్ఆర్సిపి నేత కే కృష్ణవేణి భక్తులతో కలిసి శివలింగాకారంలో దీపార్చన శివలింగానికి వివిధ రకాల పుష్పాలతో విశిష్ట అలంకరణ చేసి పూజలు నిర్వహించారు.

ప్రజాభూమి

జనరల్ 14

గురువారం 6, నవంబర్ 2025

# రెడ్‌క్రాస్, మనోబంధు సేవలు ప్రశంసనీయం

- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

ఏ ఒక్క మానసిక రోగీ నిరాశ్రయులుగా రోడ్లపై ఉండకూడదని.. అందరూ సురక్షితంగా ఆసుపత్రుల్లో లేదా షెల్టర్ హోమ్స్‌లో ఉండాలనే లక్ష్యంతో రెడ్‌క్రాస్‌సొసైటీ, మనోబంధు సంస్థలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. రెడ్‌క్రాస్ సొసైటీ, మనోబంధు ఫౌండేషన్ ప్రతినిధులు, అధికారులతో కలిసి మానసిక ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని.. ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలను సమాజం సానుకూల దృక్పథంతో చూడాలని.. బాధితులను ఆదరించడం, వినడం, ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, మనోబంధు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ భూపతిరాజు రామకృష్ణ రాజు, ట్రస్టీ డాక్టర్ రామసుబ్బారెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి, రెడ్‌క్రాస్ కార్యదర్శి చిట్టిబాబు, సభ్యులు కార్లపాటి శ్రీనివాసరావు, డాక్టర్ రమేష్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కోఆర్డినేటర్ అరవ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనాడు బీసీలు గుర్తుకు రాలేదా...?

- జగన్ పై మంత్రి సవిత ఫైర్
- సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించిన ఘనత నీదే
- ఇదేమిటని ప్రశ్నించిన వారిని అక్రమ అరెస్టులకు పాల్పడలేదా..?
- కల్తీ మద్యం వెనుక ఉన్నది జోగి రమేష్
- ఈ మాటన్నది ఏ1 జనార్ధనావు
- బీసీల పేరుతో జగన్ డైవర్షన్ రాజకీయాలు
- టీడీపీతోనే బీసీల అభ్యున్నతి
- రూ.1000 కోట్లతో ఆదరణ 3.0
- చేతివృత్తుల వారికి ఆధునిక పరికరాలు అందజేస్తాం : మంత్రి సవిత
- ముగిసిన వివిధ బీసీ కులాల కార్పొరేషన్ల చైర్మన్ల వర్క్ షాప్



ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

'కల్తీ మద్యం తయారీ, అమ్మకాల్లో జోగి రమేష్ అరెస్టయినప్పుడు బీసీలు గుర్తుకొచ్చారా.. మీ పాలనలో వెనుకబడిన తరగతులపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమ అరెస్టులు చేసినప్పుడు ఏమైంది నీ మొసలి కన్నీరు..? ' అంటూ జగన్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రశ్నించారు. నా బీసీలంటూ ఓట్లు వేయించుకుని, అయిదేళ్ల పాటు అన్ని విధాలా వెనుబడిన వర్గాలను అణగదొక్కిన ప్రబుద్ధుడు జగన్ అని మండిపడ్డారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తోందని, దీనిలో భాగంగానే రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకాన్ని శ్రీకారం చుట్టామన్నారు. ఈ పథకం కింద కుల, చేతివృత్తులవారికి ఆధునిక పరికరాలు అందజేసి, వారికి శాశ్వత ఉపాధి కల్పించనున్నామని మంత్రి సవిత వెల్లడించారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో నిర్వహిస్తున్న బీసీ కార్పొరేషన్ల చైర్మన్ల వర్క్ షాప్ ముగింపు సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆది నుంచి బీసీల సంక్షేమానికి టీడీపీ అవిరళ కృషి చేస్తోందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబు బీసీల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోగాని, విభజిత ఏపీలో గాని ఎన్నడూ లేనివిధంగా బీసీల అభ్యున్నతికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో రూ.47,456 కోట్లు కేటాయించారన్నారు. ఇదొక చరిత్రన్నారు. బీసీ విద్యార్థుల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని, బీసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందజేస్తున్నామని తెలిపారు. గతంలో ఆదరణ 1.0, ఆదరణ 2.0 పథకాలను సీఎం చంద్రబాబునాయుడు అమలుచేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మరోసారి ఆదరణ 3.0 పథకాన్ని ప్రారంభించడానికి చర్యలు ప్రారంభించారని, ఇందుకోసం రూ.1000 కోట్లు కేటాయించారని వెల్లడించారు. ఆదరణ 3.0 పథకంలో భాగంగా కుల, చేతివృత్తుల వారికి ఆధునిక పరికరాలు అందివ్వనున్నట్లు వెల్లడించారు. ఏయే వృత్తుల వారికి ఎటువంటి పరికరాలు కావాలో తెలుసుకోవడమే ఈ వర్క్ షాపు ప్రధానోద్దేశమన్నారు. కుల, చేతివృత్తుల వారికి ఆధునిక పరికరాలు అందజేసి, శాశ్వత ఉపాధి కల్పించడమే సీఎం చంద్రబాబునాయుడు ప్రధాన ఉద్దేశమన్నారు.

**బీసీల పేరుతో డైవర్షన్ రాజకీయాలు**

స్వార్థపూరిత రాజకీయాలకు జగన్ రెడ్డి కేరాఫ్ అడ్రాస్ అని మంత్రి సవిత మండిపడ్డారు. అధికారంలో ఉన్న అయిదేళ్ల బీసీలను అన్ని విధాలా వేధింపులకు పాల్పడి, వారికి నరకం చూపిన ప్రబుద్ధుడు జగన్ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించాడని, ఇదేమిటని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులు చేయించిన చరిత్ర ఆయనదేని అన్నారు. కల్తీ మద్యం తయారీ, అమ్మకాల్లో జోగి రమేష్ ను పోలీసులు అరెస్టు చేయడంతో బీసీల పేరుతో జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెర తీశాడన్నారు.

**బీసీల ద్రోహి జగన్**

జగన్ పాలనలో బడుగు, బలహీన వర్గాలపై వేధింపులకు పాల్పడినప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా..? అని మంత్రి సవిత ప్రశ్నించారు. బీసీ నిధులు పక్కదారి పట్టించడంపై జగన్ ప్రభుత్వాన్ని నిలదీయడంతో, ఆ సంఘ నాయకులైన ప్రస్తుత మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడి వంటి వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసినప్పుడు వెనుబడిన తరగతులు వారు గుర్తుకు రాలేదా..? అని నిలదీశారు. నా బీసీలంటూ ఓట్లు వేయించుకుని, వారిని అన్ని విధాల అణచివేసిన చరిత్ర జగన్ దేనన్నారు. ఆయన బీసీల ద్రోహి అని మండిపడ్డారు. కల్తీ మద్యం తయారీలో జోగి రమేష్ ఉన్నట్లు ఏ 1 జనార్ధనరావు పోలీసులకు చెప్పాడన్నారు. జనార్ధనరావు ఎవరో జోగి రమేష్ కు తెలియదని జగన్ చెబుతున్నాడన్నారు. తాను, జనార్ధనరావు ఫ్యామిటీ ఫ్రెండ్స్ మని జోగి రమేష్ అంటున్నాడని, ప్రజలు ఎవరి మాటలు నమ్మాలని మంత్రి సవిత ప్రశ్నించారు. జోగి రమేష్ పై ఉన్న ప్రేమ బీసీలపై జగన్ కు లేదన్నారు. బీసీల పేరుతో జగన్ డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో కక్ష సాధింపులకు తావేలేదన్నారు. కల్తీ మద్యం తయారీలో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**కౌండిన్య మహర్షికి ఘన నివాళులు**

అంతకుముందు బీసీ కార్పొరేషన్ల చైర్మన్ల సమావేశంలో డిన్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి మంత్రి సవిత ఘన నివాళులర్పించారు గౌడ కులస్తులకు కౌండిన్య మహర్షి మూల పురుషుడని, ఆయన వేదపండితుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, కార్పొరేషన్ చైర్మన్లు రెడ్డి అనంతకుమారి, వీరంకి వెంకటగురుమూర్తి సహా 17 మంది చైర్మన్లు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్‌ను రూపొందించండి

- ఉన్నత విద్యలో పాఠ్యప్రణాళికను ప్రక్షాళనకు చర్యలు తీసుకోండి
- ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్ లోగా పరిశ్రమలతో అనుసంధానించండి
- కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలి
- యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో వందశాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు చేపట్టండి
- ఉన్నత విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశం



ప్రజాభూమి ప్రతినిధి-ఉండవల్లి

ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పరిపాలనకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్ రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కళాశాలల్లో నాలుగేళ్ల పాటు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు లభించడం లేదు. అమీర్ పేటలో నాలుగు నెలల కోచింగ్ తో విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత విద్య పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్ లోగా పరిశ్రమలతో అనుసంధానానికి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారును ఆదేశించారు. ప్రైవేటు కాలేజీలను కూడా నైపుణ్యం పోర్టల్ తో అనుసంధానం చేసి ప్రాంగణ నియామకాలకు గ్యారంటీ ఇవ్వాలని, కశాశాలల్లో తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలని, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీపైనా సమావేశంలో చర్చించారు. సమర్ధ్, ఈ - గవర్నెన్స్ పైనా సమావేశంలో చర్చించారు. యూనివర్సిటీలు, ఐటిఐ, ట్రిపుల్ ఐటీల్లో ప్రాంగణ నియామకాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల వందశాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్ని యూనివర్సిటీల్లో స్టూటెండ్ ఫీడ్ బ్యాక్ మెకానిజం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టండి**

ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఇంటర్ విద్యపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇంటర్ లో చేపట్టిన సంస్కరణలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. ఇకపై అన్ని గ్రూపులకు వారాంతపు పరీక్షలు నిర్వహించడంతో పాటు ట్రాకింగ్ వ్యవస్థను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వృత్తి విద్య కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులను ట్రాకింగ్ చేయాలి. ప్రైవేటు కాలేజీలకు అనుమతులపై కాలపరిమితి ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపైనా మంత్రి సమీక్షించారు. ఈ ఏడాది 25 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ప్రైవేటు యూనివర్సిటీలపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.మధుమూర్తి, కళాశాల విద్యాశాఖ డైరక్టర్ నారాయణ భరత్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే చర్యలు తప్పవు

- క్రమశిక్షణతో పని చేయండి. 15వ తేది లోపు గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ కమిటీల వరకు నియామకాలు పూర్తి కావాలి
- కూటమి నాయకులతో సఖ్యతగా, సమిష్టిగా కలుపుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి.
- పార్టీ నాయకులతో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు టెలీ కాన్ఫరెన్స్

ప్రజాభూమి ప్రతినిధి-మంగళగిరి

నియోజకవర్గాల్లో సరిగ్గా గ్రీవెన్స్ నిర్వహించడం లేదని, నాయకులు ప్రజల సమస్యలు సరైన రీతిలో పరిష్కరించివుంటే మంత్రి లోకేష్ గారి ప్రజాదర్బార్ కు 4వేల మంది ఎందుకు వస్తారు అని నాయకులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు మండిపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పర్యటించిన ఆయన పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో ఆయన మాట్లాడుతూ.. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలి అని ఆదేశించారు. ఇక అదే రోజు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు. నవంబర్ 15వ తేది లోపు నియోజకవర్గ కమిటీల నుంచి గ్రామ స్థాయి కమిటీల వరకు పార్టీ నియామకాలు పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించారు. 15వ తేది లోపు పూర్తి చేయలేకపోతే జాతీయ అధ్యక్షులు ఎదుట హాజరుకావాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అంటే ఒక సంస్కృతి. క్రమశిక్షణకు మారు పేరు తెలుగుదేశం పార్టీ. కొందరి నాయకుల వలన పార్టీకి చెడ్డపేరు వస్తుందని, పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి నాయకులు వారి ప్రవర్తన మార్చుకోవాలని, మరలా పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో పార్టీ నాయకులు సఫలం కావాలి, దానికి తగ్గట్టు నియోజకవర్గాల్లో కార్యక్రమాల్లో నిర్వహిస్తూ.. క్యాడర్‌ను కలుపుకుంటూ.. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, పార్లమెంట్, నియోజకవర్గ ఇంచార్జులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రైతులపై జగన్మోహన్ రెడ్డిది కేవలం కపట ప్రేమే....

- మొంథా తుఫాను వచ్చినప్పుడు ఎక్కడ దాక్కున్నావ్ జగన్?
- పంటనష్టం అంచనాలు తప్పు అని నిరూపించే దమ్ముందా జగన్?
- రైతులకు పంటల బీమా చెల్లించకుండా మోసం చేసింది నువ్వు కాదా జగన్?
- టెక్నాలజీతో తుఫాను నష్టాన్ని తగ్గించిన ఘనత చంద్రబాబుగారిది
- నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునే బాధ్యత మా ప్రభుత్వాది
- జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలకు మంత్రి పార్థసారథి స్ట్రాంగ్ కౌంటర్...

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

వైసీపీ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులపై చూపిస్తున్నది కేవలం కపట ప్రేమేనని, రైతుల పట్ల చిత్తశుద్ధి లేని వ్యక్తి జగన్మోహన్ రెడ్డేనని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార మరియు పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసుపార్థసారథి అన్నారు. మొంథా తుఫానుకు 10రోజుల ముందు తుఫాను తర్వాత వారం రోజులు ఎక్కడ దాక్కున్నావో ప్రజలకు చెప్పగలవా జగన్? అని మంత్రి తనదైన శైలిలో జగన్మోహన్ రెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. నూజివీడులోని తమ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....

**నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం**

మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతీ రైతుని, ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటాం. తుఫాన్ కారణంగా నష్టం జరగకుండా ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం, కూటమి నాయకులు, కార్యకర్తలు తుఫాన్ కు మూడు రోజుల ముందు నుండి ప్రజలను అప్రమత్తం చేసి, తుఫాన్ తరువాత సహాయక చర్యలు చేపట్టారు. తుఫానుకు ముందు, తరువాత కూడా అధికార యంత్రాంగం ఎంతో చిత్తశుద్ధితో పనిచేసింది. తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టాలు, ఆస్థి నష్టాలను వెంటనే గుర్తించి రైతులకు, బాధిత కుటుంబాలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో 1,63,366 హెక్టార్లలో పంటల నష్టం జరిగింది. గత సంవత్సర కాలంలో రాష్ట్రంలో తుఫానులు, వరదలు కారణంగా నష్టపోయిన రైతులకు రూ.310.30 కోట్లు పరిహారంగా అందించాం. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.

**తుఫానుకు ముందు, తర్వాత ఏ కలుగులో దాక్కున్నావ్ జగన్?**

తుఫాన్ ముందు 10 రోజులు, తరవాత వారం రోజుల వరకు ప్రజలకు కనీసం ప్రజలకు మొఖం కూడా చూపించకుండా బెంగుళూరులో సేదదీరిన వైసిపి నాయకుడు...తుఫాను పూర్తిగా వెలిసిన తరవాత కలుగులోంచి ఎలుకలాగా బయటకు వచ్చి భీభత్సం చేస్తున్నాడు. రైతులు, ప్రజలపై కపట ప్రేమ చూపుతూ, మొంథా తుఫాన్ కారణంగా 15 లక్షల ఎకరాలలో తుఫాన్ నష్టం జరిగిందని, ప్రభుత్వం నష్టాన్ని తక్కువ చేసి చూపిస్తోందని ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నాడు. వైసిపి నాయకులు 10 మంది, కూటమి పార్టీల నుండి తాను, మరో పది మంది నాయకులూ రాష్ట్రంలో పర్యటించి పంట నష్టాలను పరిశీలిద్దాం, మా ప్రభుత్వం చెప్పిన లెక్కలు తప్పు అని రుజువు చేసే దమ్ముందా జగన్? నిరూపించలేని పక్షంలో జగన్మోహన్ రెడ్డి తన పార్టీ చేస్తున్నది కేవలం దుష్ప్రచారమేనని నైతిక బాధ్యత వహించే దమ్ము జగన్మోహన్ రెడ్డికి ఉందా? జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పంట భీమా చెల్లించకుండా రైతులను మోసం చేసింది, పార్లమెంట్ లో కూడా దీనిపై చర్చ జరిగింది. అసెంబ్లీ సాక్షిగా ఆనాడు నారా చంద్రబాబునాయుడు ధర్నా చేస్తే రైతులకు అప్పటికప్పుడు పరిహారం అందించారు.




**మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా రైతులకు రూ.811కోట్లు ఇచ్చాం**

ధరల స్థిరీకరణ పేరుతో జగన్ ప్రభుత్వం రైతులకు చేసిందేమి లేదు. కూటమి ప్రభుత్వం పొగాకు, మామిడి, ఉల్లి, కోకో తదితర రైతులకు రూ.811 కోట్లు మార్కెట్ ఇంటెర్వెన్షన్ పథకం కింద అందించాం. రాష్ట్రంలో ఈ-క్రాప్ 97 శాతం వరకు పూర్తి అయ్యింది. ఈ-క్రాప్ నమోదు కారణంగా ఏ రైతుకూ పంట నష్ట పరిహారం చెల్లించడం ఆపడంలేదు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు 6 నెలలకు పైగా పెట్టిన బకాయిలు రూ.1,670 కోట్లను మా ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు చెల్లించాం. వైసీపీ ప్రభుత్వంలో కేవలం 1.43 లక్షల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రూ.7,500 మాత్రమే సహాయం చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 9.13 లక్షల మంది కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు జారీ చేసి రూ.10వేలు చొప్పున రెండు విడతల్లో రూ.20 వేలు అందిస్తాం.

**సాంకేతిక పరిజ్ఞానంతో అనునిత్యం అప్రమత్తం చేశాం**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మరియు మంత్రి నారా లోకేష్ గారు సాంకేతిక పరిజ్ఞానంతో తుఫాన్ తీవ్రతను ముందుగానే పసిగట్టి అధికార యంత్రాంగాన్ని, ప్రజలను నిత్యం అప్రమత్తం చేశారు. దీంతో తుఫాను వల్ల కలిగే నష్టాన్ని తగ్గించ గలిగాం. గతంలో తుఫాన్ అనంతరం కూలిన చెట్లను తొలగించేందుకు వారం రోజులు సమయం పట్టేది. మొంథా తుఫాన్ సమయంలో కూలిన చెట్లను గంట నుండి 2 గంటలలోనే తొలగించి, రవాణా సౌకర్యాలను పునరుద్ధరించాం.

**జగన్ ఇప్పటికైనా గురివిందగింజ కబుర్లు మానుకోవాలి**

కూలిన విద్యుత్ స్తంభాలను 3 గంటలనుండి 24 గంటలలోగా ఏర్పాటుచేసి, విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించాం. జిల్లా కలెక్టర్లు, మంత్రులు తుఫాన్ ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయక చర్యలు చక్కగా చేసి, తుఫాన్ సమయంలో రైతులకు, ప్రజలకు ఎన్నో సేవలందించారు. తుఫాను ప్రభావం మొత్తం తగ్గిపోయిన తర్వాత జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి వచ్చి గురివిందగింజ కబుర్లు చెప్పి రైతులు, ప్రజలలో అభద్రతాభావాన్ని సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నాడు. ఇలాంటి తప్పుడు విధానాలను ఇప్పటికైనా మానుకోవాలని మంత్రి పార్థసారథి జగన్మోహన్ రెడ్డిని హెచ్చరించారు.

# క్షీరపురిలో నేషనల్ ఫిలిం ఇన్స్టిట్యూట్‌తో ప్రపంచ కీర్తి

## ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి రామానాయుడు



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

కలలకు కళాకారులకు పుట్టినిల్లు అయిన పాలకొల్లు(క్షీరపురి) కీర్తి అల్లూరి సీతారామరాజు నేషనల్ ఫిలిం ఇన్స్టిట్యూట్ ఏర్పాటుతో ప్రపంచవ్యాప్తంగా పొందుతుందని రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నూతనంగా ప్రారంభించిన అల్లూరి సీతారామరాజు నేషనల్ ఫిలిం ఇన్స్టిట్యూట్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ మంత్రి చేగొండి వెంకట హరి రామ జోగయ్య, సంస్థ గౌరవ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ కే ఎస్ పి ఎన్ వర్మ తదితరుల నేతృత్వంలో ఆవిర్భవించింది. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో పాలకొల్లుకు ఓ ప్రత్యేక స్థానం ఉందని ఈ కళామతల్లి గడ్డపై నుంచే అల్లు రామలింగయ్య, దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ, రేలంగి నరసింహారావు, ఎస్.ఎస్ రవిచంద్ర, రవి రాజా పినిశెట్టి, చేగొండి అనంత శ్రీరామ్ తదితరులు ఎందరో సినీ పరిశ్రమలో రాణించాలన్నారు. అటువంటి ఈ ప్రాంతంలో నేషనల్ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు కావడం అభినందనీయం అంటూ నిర్వాహకులను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్లో పర్యాటక పరంగా అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇతరులను ఇటువంటి పరిశ్రమ పాలకొల్లుకు రావడం ఎంతోమందికి శిక్షణ ఇచ్చే అవకాశం కలుగుతుంది అన్నారు. గతంలో సినిమా షూటింగులకు వెళ్లాలంటే ఊటీ, కొడైకెనాల్ వంటి ప్రాంతాలకు వెళ్లేవారని నేడు అక్కడ జన పెరుగుదలతో పాటు కాలు ష్య వాతావరణం ఏర్పడిందన్నారు. సినిమాల షూటింగుకు సహజ సిద్ధమైన గోదావరి తీర ప్రాంతం తో పాటు కోనసీమ అందాలు , ఎంతగానో ఉపయోగపడడంతో పాటు సినీ ఖర్చు తగ్గుతుంది అన్నారు. ప్రభుత్వం ఈ ప్రాంతంలో గల అంతర్వేది, శ్రీ వాసవి మాత, పంచారామ క్షేత్రాయులైన క్షీర రామలింగేశ్వర స్వామి తదితర ఆలయాలను పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించింది అన్నారు. ఈ ఫిలిం ఇన్స్టిట్యూట్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాల ని మంత్రి రామానాయుడు ఆకాంక్షించారు. మాజీ ఎంపీ జోగయ్య మాట్లాడుతూ పాలకొల్లులో ఫిలిమ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుతో ఎన్నో ఏళ్లనాటి నా కల తీరిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఫిలిమ్ ఇనిస్టిట్యూట్ వివరాలను వెల్లడించారు. ఈ ఇన్స్టిట్యూట్ ఏర్పాటుకు పెద్ద మనసుతో సహకరిస్తున్న జోగయ్య, గాంధీ భగవాన్ రాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ ఇనిస్ట్యూట్ ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, సినీ దర్శకుడు రాజా వన్నెంరెడ్డి , బోనం నరసయ్య, విటాకుల వెంకటరమణ, చవ్వాకుల సురేష్ ,కలిదిండి గణపతిరాజు, వీర పోతన, సుధీర్, గుడాల హరిబాబు, ముత్యాల శ్రీ వాత్సవ ప్రదీప్, మారంపూడి ఉదయ్ , బండెల భాస్కం రావు , పలువురు కళాకారులు ల్గొన్నారు.

## వైయస్ జగన్ ను కలిసిన అబ్బాయి చౌదరి, కామిరెడ్డి నాని



ప్రజాభూమి ప్రతినిధి– దెందులూరు

వైఎస్ఆర్సిపి అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి నివాసంలో దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ,వైఎస్ ఆర్సిపి యువజన విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు కామి రెడ్డి నాని మర్యాదపూర్వకంగా కలిశారు. రచ్చబండ ,కోటి సంతకాల సేకరణ నియోజకవర్గంలో పరిస్థితులపై అబ్బాయి చౌదరి అధినేతకు వివరించారు. తనపై శ్రీరామవరంలో టిడిపి శ్రేణులు దాడి చేసిన సమయంలో అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి వైయస్ జగన్‌లకు నాని కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాగంటి నారాయణ ప్రసాద్ ఔదార్యం

బదురుల పాఠశాలకు 50 వేల నగదు అందజేత



ప్రజాభూమి ప్రతినిధి– దెందులూరు

దెందులూరు మండల సీనియర్ టిడిపి నాయకులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) మరొకసారి తన ఔదార్యం చూపారు. ఏలూరులోని దత్తాశ్రమం సమీపంలో ఉన్న బదురుల పాఠశాల విద్యార్థుల సహాయార్థం 50 వేల రూపాయల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ రెడ్డికి మిల్లు బాబు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గురువులు గౌరవించబడ్డ సమాజం ఎంతగానో అభివృద్ధి చెందుతుంది

### మాజీ ఎమ్మెల్సీ ఆర్ పద్మరాజు

ప్రజాభూమి ప్రతినిధి–సఖినేటిపల్లి

గురువులు గౌరవించబడ్డ సమాజం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు అన్నారు. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం గొంది గ్రామం జడ్పీ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహించి నరహరిశెట్టి సత్యనారాయణ పదవీ విరమణ చేసిన సందర్భంగా అభినందన సభ బుధవారం ఆ గ్రామ సర్పంచ్ దొండపాటి రవికుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఉన్నత విలువలతో కూడిన విద్యను బోధించి, ఎందరో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దిన నరహరిశెట్టి సత్యనారాయణ మాస్టారు సేవలను ఉపాధ్యాయ వర్గాలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మంచి ఉపాధ్యాయుడుగా, టీచర్ల సమస్యలను పరిష్కరించడంలో మంచి నాయకునిగా పేరు తెచ్చుకున్నారని పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొని నరహరిశెట్టి సత్యనారాయణ మాస్టర్ సేవలను కొనియాడారు. సన్మాన గ్రహీత నరహరిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తల్లి, తండ్రి, భగవంతుని దయతో ఈ క్రమశిక్షణ వచ్చిందని, ఇదే క్రమశిక్షణతో మీ ముందు ఈ స్థాయిలో నిలబడడానికి కారణమయ్యారని తెలిపారు. తన ఉద్యోగ జీవితంలో సహకరించిన బంధుమిత్రులకు, సహచర ఉద్యోగులకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు చేతుల మీదుగా నరహరిశెట్టి సత్యనారాయణ, హరిప్రియ దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు. డిఇఓ సలీం భాషా , ఎస్ టి యూ జిల్లా అధ్యక్షులు దొరబాబు, కార్యదర్శి పల్లంరాజు సాయి శ్రీనివాస్, మల్లికార్జున్ రావు, మోకా ప్రకాష్, వీరబాబు, శివప్రసాద్, తదితరులు పాల్గొని సత్యనారాయణ మాస్టారు సేవలను కొనియాడారు.

## జిల్లాలో ఈ-పంట ఈ- కెవైసి నూరుశాతం పూర్తి చేయాలి

### పెదపాడు మండలం వట్లూరులో ఈ-పంట నమోదును పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు

జిల్లాలో ఈ–పంట, ఈ– కెవైసి నమోదు నూరు శాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఖరీఫ్–2025 సీజన్లో ఈ–పంట సూపర్ చెక్ కార్యక్రమంలో భాగంగా పెదపాడు మండలం వట్లూరులోని వ్యవసాయక్షేత్రంలో ఈ–పంట నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి బుధవారం అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించి, రికార్డులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభంకానున్న దృష్ట్యా ఈ క్రాప్ బుకింగ్ పనులను నూరు శాతం పూర్తిచేయాలని చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సాగు సమయంలో ఎరువులు, సబ్సిడీ పై విత్తనాలు పొందాలన్నా, రైతులు ధాన్యం అమ్మే సమయంలోనూ, తుఫాను, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులు భీమా, పరిహారం పొందాలంటే ఈ–పంట, ఈ– కెవైసి, ఈ క్రాపింగ్ నమోదై ఉండాలన్నారు. కావున గ్రామ స్థాయిలోని వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు ఈ–పంట, ఈ– కెవైసి లపై అవగాహన కలిగించి నూరు శాతం ఈ–పంట, ఈ– కెవైసి ఈ క్రాపింగ్ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు పడుతున్న దృష్ట్యా టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతీ రైతు సేవా కేంద్రాలలో రైతులకు వినియోగార్థం టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు వాటిని వినియోగించుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, వ్యవసాయ శాఖ ఏడి అనిలా కుమారి, మండల వ్యవసాయాధికారి షేక్ ఇమామ్ కాసిం, మండల డిప్యూటీ తహసీల్దార్ కె. రామారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేసిన రవాణా శాఖ అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి–ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల నుంచి హైదరాబాద్కు వెళ్లే ట్రావెల్స్ బస్సులను జంగారెడ్డిగూడెం రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. గత నెల 24న కర్నూలు సమీపంలో వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనలో 19 మంది సజీవ దహనం అయిన విషయం తెలిసిందే. ఆ తరువాత వరుసగా పలు ప్రాంతాల్లో ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు గురయ్యాయి. దాంతో అప్రమత్తమైన రవాణా శాఖ అధికారులు ఈ తనిఖీలను చేపట్టారు. అందులో భాగంగా నిత్యం ద్వారకాతిరుమల నుంచి హైదరాబాద్కు వెళ్లే ట్రావెల్స్ బస్సులను స్థానిక పోస్టాఫీసు వద్ద జంగారెడ్డిగూడెం ఏఎంవీఐ ఏడీవీ రవిగోపాల్ తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. పరిమితికి మించి ప్రయాణికులను బస్సులో ఎక్కిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అతివేగం ప్రమాదకరమని, ప్రయాణికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని వాహనాలను నడపాలని డ్రైవర్లకు సూచించారు..

## ఏలూరులో ఘనంగా 19వ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

జర్నలిస్ట్ లు తమ వృత్తి ధర్మం చిత్త శుద్ధితో నిర్వహించడం తోపాటు సేవా తత్పరత కలిగి ఉండటం గొప్ప విషయం అని ఈ సందర్భంగా ఏపీ డబ్ల్యు జె ఎఫ్ నాయకత్వం అభినందనీయులని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏ పి డబ్ల్యు జె ఎఫ్) 19వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం కేంద్రం ఏలూరు లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బడేటి చంటి, ఏఎంసీ చైర్మన్ మావుళ్ళపల్లి పార్థసారథి, ఇలా చైర్మన్ పి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొండ పాడు లోని బదీరుల పాటశాలలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శు జబీర్, వై.వి.హరీష్ అధ్యక్షతన దాతలసహాకారం తో కొందరు విద్యార్థులకు వినికిడి పరికరాలు ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. అలాగే నిత్యవసర సరుకులతో పాటు విద్యార్థులకు ఆట వస్తువులను కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ జర్నలిస్ట్ సేవా గుణాన్ని కొనియాడారు. ప్రభుత్వమె అన్ని చేయాలి అంటే సాధ్యం కాదని ఇలాంటి కార్యక్రమాలు దాతలు ద్వారా కూడా జరగాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కటింగ్ యూనియన్ సభ్యులతో కలిసి నిర్వహించారు. అనంతరం ఏలూరు జిల్లా కలెక్టర్ చలివితోపాటు జిల్లా ఎస్పీ శివ ప్రతాప్ కిషోర్ ను కార్యాలయంలో కలిసి అభినందన జ్ఞాపక యూనియన్ సభ్యులు అందజేశారు.

**రూ 50వేలు విరాళం ఇచ్చిన మిల్లు బాబు..**

కార్యక్రమంలో భాగంగా దెందులూరు నియోజకవర్గం నాయకులు ఆళ్ల సతీష్ (మిల్లు బాబు)బదీరులపాట శాలకు రూ 50వేలు విరాళం అందించారు.పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేశారు. పాఠశాల నిర్వాహకులు దాత కు ఏపీ డబ్ల్యు జె ఎఫ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

- **బదిరుల పాఠశాలకు ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూ.50వేలు విరాళ మించిన దాత మిల్లుబాబు**
- **కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే చంటి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్, ఎస్పి తదితరులు..**

అనంతరం ఫెడరేషన్ నాయకులు కలెక్టర్, ఎస్ పి ని కలిసి తమ సంఘం కార్యకలాపాలు వివరించి బొకే,మెమేంటో ఇవ్వగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ కార్యకాలాపాలు అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె బాలశౌరి, మిల్టన్, ప్రతాప్, శ్రీనివాసరావు సత్యనారాయణ, చింతలపూడినియోజకవర్గం అధ్యక్షులు అధ్యక్షులు కే చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా జ్వాలాతోరణ మహోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి– ద్వారక తిరుమల

క్షేత్రపాలకునిగా విరాజిల్లుతోన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివారి ఆలయంలో కార్తీకపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం రాత్రి జ్వాలాతోరణ మహోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. వరిగడ్డితో తయారు చేసిన తోరణాన్ని వెలిగించి, దాని కింద నుంచి శివదేవుని వాహనాన్ని ప్రదక్షిణలు చేయించారు. భక్తుల శివనామస్మరణలు, డోలు, సన్నాయి వాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద ఘోషల నడుమ ఈ ఉత్సవం అట్టహాసంగా జరిగింది. ముందుగా ఆలయంలో గంగా, పార్వతి సమేత శివదేవుని ఉత్సవ మూర్తులను పల్లకి వాహనంలో ఉంచి అర్చకులు, పండితులు ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. అంతక ముందే ఆలయ ఆవరణలో వరిగడ్డితో ఎత్తైన తోరణాన్ని తయారు చేశారు. అనంతరం ఆలయ ఈఓ ఎన్వీఎస్ఎన్ మూర్తి,ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకపూజలు జరిపి, జ్వాలా తోరణాన్ని వెలిగించారు. ఆ తరువాత భక్తులు, ఆలయ సిబ్బంది తోరణం లోపలి నుండి శివదేవుని వాహనంతో పాటు ప్రదక్షిణలు చేశారు. వెలిగించిన తోరణం నుండి వచ్చిన భస్మాన్ని పంటపొలాల్లో వేస్తే పాడి పంటలు వెల్లివిరుస్తాయని పండితులు చెబుతున్నారు. దాంతో ఆ భస్మాన్ని పొందేదుందుకు భక్తులు పోటీపడ్డారు. వేడుక అనంతరం గంగా, పార్వతీ సమేత శివదేవుడు రావణబ్రహ్మ వాహనంపై క్షేత్ర పురవీదుల్లో ఊరేగారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు..

## మత్స్యకార కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ జేసిన తాసిల్దార్ సాయిరాజు



ప్రజాభూమి ప్రతినిధి– పోలవరం

మొంథ తుఫాన్ ప్రభావంతో పోలవరం మండలంలో కొన్ని రోజులు జీవనాధారం కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం అందించిన బియ్యం నిత్యవసర సరుకులను పోలవరం తాసిల్దార్ సాయిరాజు బుధవారం అందజేశారు.అనంతరం మండలంలో పలు రేషన్ దుకాణాలను సందర్శించి ప్రభుత్వం ఉచితంగా అందించిన సరుకులను మత్స్యకారులకు అందజేయాలని రేషన్ డీలర్లకు సూచించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ సాయిరాజు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలతోరేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందించిన నిత్యవసర సరుకులు ఒక్కో కుటుంబానికి 50 కేజీలు బియ్యం, కేజీ పంచదార, కేజీ కందిపప్పు, కేజీ వంటనూనె, కేజీ ఉల్లిపాయలు ,కేజీ బంగాళదుంపలు చొప్పున 346 కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాయి రాజు, సి ఎస్ డి టి , వీఆర్వో గాంధీ, రేషన్ డీలర్లు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టిసీమ పెర్రి రేవు వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు: ఎస్ఐ పవన్ కుమార్..



ప్రజా భూమి ప్రతినిధి–పోలవరం

పంచ క్షేత్రాలలో ఒకటైన పోలవరం మండలం పట్టిసీమ గోదావరి మధ్యలో కొలువైయున్న శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయానికి కార్తీక మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమి రోజు ఆలయానికి వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని పోలవరం ఎస్సై పవన్ కుమార్ ముందస్తు చర్యల్లో భాగంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. సిఐ బాల సురేష్ బాబు పర్యవేక్షణలో బుధవారం సిబ్బందితో కలిసి ఎస్ఐ పవన్ కుమార్ లాంచీ పై ఆలయానికి వెళ్లే భక్తులు ప్రతి ఒక్కరూ లైఫ్ జాకెట్లు ధరించాలని లాంచీ ఎక్కేటప్పుడు దిగేటప్పుడు క్యూలైన్ పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులు నదిలోకి దిగకుండా, లాంచి ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తొక్కేసలాట జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కార్తీక పౌర్ణమి రోజు భక్తులు రాకపోకలు సాగించేందుకు ఏ విధమైన ఇబ్బందులు కలక్కుండా ఉండే విధంగా రెండు లాంచీలను ఏర్పాటు చేశారు.దాంతో భక్తులు లాంచి కోసం రేవు వద్ద వేచి ఉండవలసిన పరిస్థితి లేదని పెర్రి రేవు వద్ద పోలీస్ అధికారులు చేసిన ఏర్పాట్లు వారి సూచనలతో ప్రశాంతంగా లాంచీ ప్రయాణం సాగిందని కనులారా పరమశివుని దర్శించుకుని మనసారా పూజించుకున్నామని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేస్తూ తమ అభిప్రాయాలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



తాళ్లపూడి మండలం తాడిపూడి సొసైటీ పరిధిలో ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు చేసేందుకు గాను ప్రభుత్వ ఆదేశాల మేరకు పి.పి కేంద్రాలు ను ప్రారంభించి నట్లు తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు పేర్కొన్నారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ, సకాలం లో రైతుకు డబ్బు చెల్లించే భాధ్యత కూడా తమ ఎన్డీయే ప్రభుత్వం తీసుకుందని సొసైటీ అధ్యక్షులు కొండబాబు వెల్లడించారు. ఈ మేరకు బుధ వారం తాడిపూడి సొసైటీ లోను, సొసైటీ పరిధి లోకి వచ్చే కుకునూరు లోను ధాన్యం కొనుగోలు కేంద్రాల ను కొండబాబు ప్రారంభించారు. ధాన్యం కొనుగోళ్లు విషయం లో ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకు రావచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్లు రంగనాయకులు, గొంతు రమేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. తాళ్లపూడి మండలం కుకునూరు లో జరిగిన కార్యక్రమం లో టీడీపీ నాయకులు నామన పరమేశ్వరరావు, ఉడతా వీరేంద్ర, వ్యవసాయాధికారిని రుచిత, సొసైటీ కార్యదర్శి బొర్రా రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించించిన కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

మండపేట, ప్రజాభూమి ప్రతినిధి.




ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోధాన్యం కొనుగోళ్లు అధికారులు మిల్లర్ల సమన్వయంతో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని ఏడిద గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్థానిక శాస నసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు జిల్లా సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దళారి వ్యవస్థలను అరికడుతూ రైతుకు న్యాయం చేకూర్చాలన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవే క్షిస్తామన్నారు రైతులు నచ్చిన మిల్లుకు ధాన్యం విక్రయించుకునే అవకాశముందన్నారు. ధాన్యం విక్రయించిన 24 నుండి 48 గంటలలోపే ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు.ఖరీఫ్ రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు సిద్ధమైనజిల్లా యంత్రాంగం ఈ మేరకు పలు జాగ్రత్తలు తీసుకుందన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారుల్ని సమన్వయం చేస్తూ పలు అదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం వండుగ వాతావరణంలో నిర్వహించాలని నూచించారు. గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన నమస్యలు ఈ ఏడాది పునరావృతం కాకుండా మెలుకువలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా గన్ని బ్యాగులు, లేబర్, ట్రాన్స్పోర్ట్ వంటి నదుపాయాలను సిద్ధం చేసుకో వాలని ఆదేశించారు. గన్ని బ్యాగ్స్ సరఫరాలో దళారులను అరికట్టడానికి చొరవ తీసుకోవాలని, ప్రతి అంశం డాష్ బోర్డులో అందుబాటులో ఉం టుందని పారదర్శకంగా వ్యవహరించాలని అయన అధికారులు పిలుపునిచ్చారు. శాసన సభ్యులు ప్రసంగిస్తూ రైతులు ధాన్యం విక్రయంలో ఫార్మర్ ఫ్రెండ్లీ విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయం లో ధాన్యం విక్రయించుకునే అవకాశం ఇచ్చారన్నారు సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్ ప్రసంగిస్తూ రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సకల ఏర్పాట్లు చేయడం జరి గిందన్నారు రైతులు ఎవరు ధాన్యం కొనుగోలు విషయంలో ఆందోళన చెందవలసిన పనిలేదని ఆయన స్పష్టం చేశారు రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి ప్రసంగిస్తూ గ్రామ వ్యవసాయ సహాయకుడు ఈ పంట,ఈ కే వైసీ నమోదు చేయాలన్నారు. పంట కోతల తేదీల ఆధారంగా రైతుకు రైతుకు కూపన్లను సక్రమంగా సక్రమంగా జారి చేస్తూ విక్ర యించాల్సిన పరిమాణం రకాల వివరాలను నమోదు చేసి తేదీ , సమయాన్ని సూచించాలన్నా రు పరీక్షించిన నమూనాలు నిబంధనల మేరకు ఎఫ్ ఎ క్యూ ప్రమాణాలకు అనువుగా వరి నాణ్యతను మెరుగుపరిచేలా రైతులకు సలహా ఇవ్వడం తదనుగుణంగా షెడ్యూల్ చేయడం ధాన్యం విక్రయించిన రైతుల సంఖ్య చెల్లించిన మొ త్తంతో కూడిన సమాచారం రైతు సేవా కేంద్రం వద్ద ప్రద ర్శించేలా చూడాలన్నారు.రైతు సేవా కేంద్రం వద్ద అన్ని ఐదు రకాల నమూనా పరీక్షలు తేమ, వ్యర్థ పదార్థాలు, మట్టి రాళ్లు, తక్కువ శ్రేణి, ధాన్యపు గింజలు పరిప క్వం కానీ గింజలు, పరిశీలించి నిబంధనలకు నాణ్యత ప్రమా ణాలకు అనుగుణంగా తరు గులను విధించాలన్నారు. ఎఫ్ ఎ క్యూ ఫలితాలకు సంబంధించి, ప్రభుత్వ ఉత్తర్వులు సూచనల ప్రకారం టెక్నికల్ అసిస్టెంట్ ద్వారా విశ్లేషించ బడిన ఫలితం అంతిమమైనదని, సంరక్షణ అధికారుల సమక్షంలో రైస్ మిల్లర్ ద్వారా ఆమోదించబడుతుంద న్నారు ఎఫ్ ఎ క్యూ పరీక్ష ఫలితం విర్దేశించిన ప్రమాణాలకు లోబడి లేకపోతే నాణ్యత మెరుగు పర చమని రైతుకు సలహా ఇవ్వడం జరుగుతుందన్నారు డేటా ఎంట్రీ ఆపరేటర్ పోర్టల్ మొబైల్ యాప్ నందు ధాన్యం రవాణా చేయు వాహనాల యొక్క వివరాలను సేకరణ ప్రక్రియ చేపట్టి నమోదు జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా రాకపోకలు నిర్వహించేలా చర్యలు గైకొనాలన్నారు. రైతుకు గోనె పంచులు, హమాలి రవాణా వాహనాల కేటాయింపు వివ రాలను మొబైల్ యాప్ నుండు నమోదు చేయాలన్నారు. పోర్టల్ మొబైల్ యాప్ లో ట్రక్ సీటు, ఎఫ్ టి ఓ జనరేట్ చేసి రైతుకు అందించాలన్నారు.కస్టోడియన్అధికారి ధానంవాహనాన్ని సకాలంలో అన్లోడ్ చేయించాలన్నారు ధాన్యం ట్రక్కును అన్లోడ్ చేసే సమ యంలో ఏవైనా సమస్యలు తలెత్తితే సంర క్షక అధికారి సమస్యను పరిష్కరించాల న్నారు రైస్ మిల్లర్ కస్టమ్ మిల్లింగ్ రైస్ మిల్ పాయింట్ వద్ద స్వీ కరించిన ధాన్యం ట్రక్కులు,వాటి పరిమాణం మొద లైనవి రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్డిఓ అఖిల, జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ పౌర సరఫరాల జిల్లా మేనేజర్ పి శ్రీనివాస్ తాహ సిల్దార్ తేజేశ్వ రరావు వివిధ శాఖలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు

ప్రజాభూమి ప్రతినిధి, ఇబ్రహీంపట్నం:

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు బుధవారం ఆకస్మికంగా దాడులు చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి ఆరోపణలు రావడంతో అధికారులు మెరుపు దాడులు చేశారు.కార్యాలయంలోకి ఎవరిని లోపలికి రానివ్వకుండా, లోపలి ఉన్న వారు బయటకు రాకుండా గేట్లు మూసివేశారు. రిజిస్ట్రేషన్ కు వచ్చిన వారిని విచారించారు. రికార్డులు తనిఖీ చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగానే సోదాలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. తమ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఏకకాలంలో తనిఖీలు చేస్తున్నామని చెప్పారు.




## మంత్రి నారా లోకేష్ ను కలిసి పోలవరం సమస్యలను విలీన మండలాల్లో నిర్వాసితుల సమస్యలను వివరించిన గడేసుల రంజిత్ కుమార్

కునవరం ప్రజాభూమి ప్రతినిధి:-



తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ ఆర్ టి జి ఎస్ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ గారిని కలిసి పోలవరం విలీన మండలాలైన కూనవరం వి ఆర్ పురం చింతూరు ఏటపాక మండలాల్లో ఉన్న పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ లో వస్తున్న సమస్యల గురించి ఇంకా కొన్ని మండలాల్లో జరగవలసిన భూసేకరణ గురించి వాటి పరిహారం గురించి నారా లోకేష్ కి వివరించడం జరిగింది అదేవిధంగా ప్రతి సంవత్సరం వచ్చే శబరి గోదావరి నదుల వరదల వలన ఇబ్బందుల పడుతున్న గ్రామాల గురించీ ఆ గ్రామాలలో ఉన్న సమస్యలు గురించి వివరించి ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని లోకేష్ ని కోరడం జరిగింది అందేవిధంగామండలంలో మొదటి కాంటూరు 41.15 పరిధిలోకి రాని గ్రామాలు పోచవరం కాచవరం పంచాయతీలు వీటిని 2006 లో రెవెన్యూ శాఖ వారు కొన్ని గ్రామాలుగా ప్రకటించిన పిదప ఈ పంచాయతీలకు కాంటూరు లెక్కలు ప్రకారం కాకుండ సబ్ మెర్జ్ గ్రామాలుగా గుర్తించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ వర్తించేలా చూడాలని లోకేష్ ని కోరడం జరిగింది అదేవిధంగా వెంకటాయపాలెం కరకగూడెం చుచిరేవులగూడెం దూగుట్ట గొమ్ముగూడెం అదేవిధగా శబరి నది ప్రవాహం ఉన్న ప్రాంతం లో ఉన్న అభిచర్ల రేగులపాడు మరికొన్ని గ్రామాలులో శబరి నది వరద వలన తరచూ వచ్చే సమస్యలు గురించి వివరించడం జరిగింది అదేవిధంగా ఏటపాక మండలంలో మొదటి 41.15 కాంటూరు పరిధిలోకి ఒక్క గ్రామం కూడా రాకపోవటం చాలా బాధాకరం అని నందిగామ మురుమూరు గన్నవరం నెల్లిపాక చోడవరం ఇలా మరికొన్ని గ్రామాలను ప్రయారిటీ గ్రామాలుగా చేర్చి ఆ గ్రామాలలో భూసేకరణ చేసి పరిహారం మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇచ్చి అక్కడి ప్రజల సమస్యలను తీర్చాలని అందుకు తగినట్టుగా ఈ నాలుగు మండలాల్లో మరొక్క సారి క్షేత్రస్థాయిలో లైడార్ సర్వే చేసి గోదావరి శబరి నదుల వరదలకు ముంపుకు గురి అయ్యే గ్రామాల వాస్తవ లెక్కలు తీసి పోలవరం విలీన మండలాల ప్రజలను ఆదుకోవాలని నారా లోకేష్ ని కోరడం జరిగింది దీనికి నారా లోకేష్ స్పందించి పోలవరం విలీన మండలాల్లో పోలవరం ప్యాకేజ్ సమస్యలను మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## జగన్నాటకాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

### అవినీతి చేసి కులం కార్డు వాడుతారా. పార్థివ దేహాలపై చిల్లర ఏరుకునే రకం.. జోగి రమేష్ మీడియా సమావేశంలో మంత్రి సుభాష్.

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి



జగన్ ఆడే జగన్నాటకాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, వైసిపి నాయకుల వంకర బుద్ధి మారాలని దేవుని కోరుకుంటా నని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఆయన రామచంద్రపురంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్టంలో తుఫాన్ విలయ తాండవం చేసి అన్నదాతలు పుట్టెడు కష్టంలో ఉన్న రైతుల పరామర్శల పేరుతో జగన్ జె జే లు కొట్టించుకుంటూ బల ప్రదర్శన చేస్తున్నారని విమర్శించారు. ఒకప్పుడు జే బ్రాండ్(జగన్) కు తోడు. జే ఆర్( జోగి రమేష్) బ్రాండ్ తోడైందని ఎద్దేవా చేశారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడుకునే నకిలీ మద్యం తయారుచేసి ప్రభుత్వ షాపుల్లోనే విక్రయాలు జరిపారని అన్నారు. సిట్ అధికారులు పక్కా ఆధారాలతో జోగి రమేష్ ను అరెస్టు చేశారని అన్నారు. మరోపక్క జగన్ తన వికృత శేష్టలతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్కు లేదన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబు-లోకేష్ లు శ్రమిస్తుంటే, ఆరోపణలు చేసే పనిలో జగన్ నిమగ్నం అయ్యారని దుయ్యబట్టారు.

నిజాయితీ పాలనకు ప్రజలు అండగా ఉన్నారని అబద్దాలతో రాజకీయాలు చేసే జగన్ కాలం ముగిసిందని వివరించారు.రాష్ట్రానికి మంచి చేయడానికంటే అబద్ధాల ప్రచారమే ముఖ్యమని భావించే జగన్ రెడ్డి, ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడేంత నైతిక స్థాయి లేదన్నారు. పాలన అంటే ఏమిటో కూడా తెలియని జగన్, నాలుగేళ్ల లోపే రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల కష్టాలు పెరిగినా, యువతకు ఉద్యోగాలు రాకపోయినా, ప్రభుత్వ ఉద్యోగులకు హక్కులు దక్కకపోయినా జగన్ మాత్రం నాటకాలు, అబద్ధాలు, ప్రచారాలు మాత్రమే చేశాడన్నారు. తుఫాన్ సమయంలో ప్రజలకు అండగా నిలిచిందా జగన్ పార్టీ? ఒక్క వాటర్ ప్యాకెట్ కూడా పంపించలేదని ఇదేనా ప్రజల పక్షాన నిలవడం అంటే అని ప్రశ్నించారు. జగన్ హయాంలో తొమ్మిది తుఫాన్లలు వచ్చి రైతులు కష్టాలు పడిన తగు సహాయం రోజు చేయలేకపోయారని అన్నారు. జగన్ అంద చూసుకొని సహాయం రోజుమాజీ మంత్రి జోగు రమేష్ మట్టి, కరోనా టైం లో అక్రమ మందుల అమ్మకాలు, అగ్రిగోల్డ్ భూముల కబ్జాలు, తాజాగా కల్తీ మద్యం కేసులో పూర్తి ఆధారాలతో, జోగిరెడ్డి అతని సోదరుడు రాము ను అధికారులు అరెస్ట్ చేశారన్నారు. ఈ కేసులో ఎ1 ముద్దాయి వాంగ్మూలంలో పూర్తి వివరాలు వెల్లడించారన్నారు. అవినీతి చేసి బీసీ కార్డు కులం వాడుకోవడం చేతగానితనమని విమర్శించారు. అవినీతి చేయడంలో మీకు మీరే సాటి మీకు ఎవరూ లేరు పోటీ అని మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇకనైనా డ్రామాలకు తరలించకపోతే జగన్ అండ్ కో వారికి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## కాంటాక్ట్ కార్మికులను నేరుగా సంస్థలో విలీనం చేయాలి

### మంత్రి నారా లోకేష్ కు తెలుగు నాడు కాంట్రాక్ట్ సంఘం వినతి పత్రం

ప్రజాభూమి ప్రతినిధి,ఇబ్రహీంపట్నం



విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా సంస్థలు విలీనం చేయాలని కోరుతూ మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం లో ప్రజా దర్బార్ కార్యక్రమంలో విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ను తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం (కె - 215) సభ్యులు కలిసి వినతి పత్ర సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రాంతీయ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జానీ షరీఫ్ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలని, అరియర్స్ పేమెంట్ ను 12 వాయిదాలలో కాకుండా ఒకేసారి చెల్లించాలని కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద పది లక్షల రూపాయలు ఇప్పించాలని తమ సమస్యలను లోకేష్ కు వివరించారు. సానుకూలంగా స్పందించడం లోకేష్ త్వరలో కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని, తప్పకుండా కాంట్రాక్ట్ కార్మికులు అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం తరపున హామీ ఇచ్చారు. దీర్ఘకాల సమస్య అరియర్ పేమెంట్ ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, దానిని తిరిగి పునరుద్ధరించినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## కళా దృష్టి ఆధ్వర్యంలో డా.ఏ.బి.125 వ జయంత్యుత్సవం

ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి



చారిత్రక నేపధ్యంగల రాజమహేంద్రి పురపాలక సంఘం తొలి ఛైర్మన్, ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు తొలి కేబినెట్ మంత్రిగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన అకళంక దేశభక్తులు ప్రజానాయ కులు డా. ఏ.బి. నాగేశ్వరరావు అని హైకోర్టు న్యాయవాది ముషిణి రామకృష్ణారావు (అమలాపురం) ఘన నివాళి అర్పించారు. శాఖా గ్రంథాలయంలో జరిగిన డా. ఏ.బి. 125వ జయంతి సభలో ముఖ్య అతిథిగా వారు పాల్గొన్నారు.అతి నిరాడంబరంగా జరిగిన సభలో నిజమైన ప్రజానేతగా పలువురి మన్ననలు పొందిన డా. ఏ.బి. వ్యక్తిత్వానికి సాటి ఎవరూ లేరనీ. వేద వాఙ్మయం,పురాణ ఇతిహాసాలు ఆదర్శ ప్రజానాయకునిగా జనబాహుళ్యం మనసులలో నిలిచిపోయేవారు కారణజన్ములని అన్నారు. వారి కుమారుడు శ్రీ కృష్ణశర్మ తండ్రి స్మారక జయంతిని క్రమం తప్పకుండా నిర్వహించ డం ఎంతో గొప్ప విష యమని కొనియాడారు. వేద సారాన్ని కోకొల్లలుగా ఉదహరిస్తూ తన సుదీర్ఘ ప్రసంగాన్ని ఆసక్తికరమైన విషయాలతో విజ్ఞానాన్ని మేళవించి రామకృష్ణా రావు సోదాహరణంగా వివరించారు. అఖిల భారత వెనుకబడిన తరగతుల సమైక్య సంఘం అధ్యక్షునిగానుబీ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపక అధ్యక్షుడిగాను తాను డా. ఏ.బి. వంటి మహనీయ నేతలు నమ్మిన సిద్ధాంతాలను ప్రచారం చేస్తూ దేశమంతటా తన పరిధిలో సేవలు అందిస్తున్నానన్నారు. భారత ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ శాఖ టాస్క్ ఫోర్స్ జాతీయ మాజీ సభ్యునిగా కూడా ఎంతో నిబద్ధతతో పనిచేసే అవకాశం డా. ఏ.బి. వంటి నాయకులు స్ఫూర్తిగా సంభావిస్తానని వినమ్రంగా తెలిపారు. ఎం. ఉమాదేవి అధ్యక్షతన సంగీత, సాహిత్య,నృత్య కళా సంస్థ 'కళా దృష్టి' ఆధ్వర్యంలో డా. ఎ.బి. తనయుడు డా. ఎ. కృష్ణ దత్తాత్రేయ శర్మ నిర్వహించారు. సభలో ప్రసిద్ధ గాయని డా. ఎన్. హేమనళిని డా. ఎన్.సి. రమేష్,గెజిటెడ్ గ్రంథాలయోధికారి శ్రీ డి. వెంకటరమణ, సమాచారమ్ రవి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సామాజిక సేవాభిలాషులు, కళాకారులైన ముగ్గురికి డా. ఏ.బి. స్మారక పురస్కారాలను జ్ఞాపికలను కృష్ణశర్మ అతిథుల చేతులు మీదుగా ప్రదానం చేసారు. హైకోర్టు న్యాయవాది గానుబీ గత 50 ఏళ్ళుగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలు చేస్తున్న ముషిణి రామకృష్ణారావుకు మూగమనసులు చిత్రం 60 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా గాయకులు శ్రీ సామవేదం ఆదిత్య (కొంతమూరు) కు ఘంటశాల పురస్కారంబీ హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తూ ఆర్థికంగా వెనుకబడిన వారికి ఆసరాగా, అండగా వుండి ఉచిత న్యాయ సేవలు అందిస్తున్న జి.వి.ఎస్. లక్ష్మి తులసి (ధవళేశ్వరం)కు సేవా రంగానికిబీ డా. ఏ.బి. నాగేశ్వరరావు జయంతి సంఘం కోశాధికారిగా, వారి కుటుంబ శ్రేయోభి లాషిగా శ్రీ నల్లగొండ రవిప్రకాష్ దుశ్శాలువ, జ్ఞాపికలను పురస్కారంగా అందుకున్నారు. ఆదిత్య, నూకరాజు , డా. ఎన్.సి. రమేష్, డా. హేమ నళిని దంపతులు మూగమన సులు చిత్రం 60 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా ఆ చిత్రంలో పాటలు శ్రావ్యంగా ఆలపించారు. ఈ సందర్భంగా కృష్ణ శర్మను అతిథులు వక్తలు కూడా సముచితంగా సత్కరించారు.

## సమనస లాకు వద్ద చెత్త తొలగించండి మహా ప్రభో

ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి



అ వ ు ల ా ప ు ర ం సమీపంలోని సమనస ప్రధాన లాకు వద్ద కాలువలో కొట్టుకొని వచ్చిన చెత్తా పేరుకు పోయి దుర్వాసన వస్తుందని చుట్టు ప్రక్క జనవాసులు ఆ రో వి న్త న్నా ర ం . ఈకాలువగుండా దిగువ గ్రామాలకు వెళ్లే నీటిని ప్రధాన మంచి నీటి టాంక్ కు పంపుతు దిగువ గ్రామాలన్నింటికి నీటి సరఫరా చేస్తున్నారని నీరు కలుషితమైనందున ప్రజలకు అనారోగ్యాలు వచ్చే ప్రమాదం వుందని కాలువ దిగువ గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.లాకుల వద్ద కుళ్లిన వ్యర్థాలు చెత్తతో నిండి వున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని లాకు సూపరింటెండెంటు గాని లస్కర్లుగాని స్థానిక ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకొనడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈకాలువ నీరు క్రింది గ్రామస్తులు తాగడానికి పశువులకు వ్యవసాయ సాగుకు వాడతారు కావున పి డబ్ల్యు డి అదికారులు. రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ పొల్యూషన్ అధికారులు స్వయంగా పరిశీలన చేసి చెత్త లేకుండా చేయాలని క్రింద రైతులు.గ్రామస్తులు కోరుతున్నారు.కూటమి నాయకులు చల్లపల్లి కాలువ మీద దృష్టి పెట్టాలని క్రింద రైతులు కోరుతున్నారు .

## రావులపాలెం లో రోడ్డు పక్కన ఆక్రమణలు తొలగింపు పై అధికారులు సమీక్షా సమావేశం

### నవంబర్ 7 లోపు స్వచ్ఛందంగా తొలగించాలని సూచన

ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ హాల్లో రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఆక్రమణల తొలగింపు విషయమై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం టౌన్ సిఐ శేఖర్ బాబు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఐఎమ్ మేనేజర్ రమేష్, మేనేజర కోట మూర్తి పాల్గొన్నారు. రావులపాలెం మైయిన్ రోడ్డుకి ఇరువైపుల ఉన్న చిన్న వ్యాపారులు, తోపుడు బళ్ళు వ్యాపారులను, రోడ్డు సైడ్ ఎన్క్రోచ్మెంట్స్ తొలగింపు విషయమై సమావేశం నిర్వహించారు. సంబంధిత అధికారులకు నవంబర్ 7వ తేదీలోపు ఆ ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేసి స్వచ్ఛంగా కాలి చెయ్యాలని సూచించారు. అధికారుల సూచనలకు ఎన్క్రోచర్లు స్వచ్ఛందంగా తమ నిర్మాణాలను తొలగించడానికి అంగీకరించినట్లు తెలిపారు.



# టిడిపి బలోపేతం వైపు చిట్టమూరు మండలం

**ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 200 కుటుంబాల చేరిక**
**మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు అధ్యక్షతన**
**చిట్టమూరు మండలంలో టిడిపి జోరు – ఎమ్మెల్యే నేతృత్వంలో భారీ చేరిక**
**ప్రజల మద్దతుతో టిడిపి బలోపేతం –చిట్టమూరు 200 కుటుంబాల చేరిక**
**అభివృద్ధి వైపు అడుగులు – టిడిపి తీర్థం పుచ్చుకున్న 200 కుటుంబాలు**
**చిట్టమూరు లో పసుపు జెండా ఎగరేసిన 200 కుటుంబాలు**
**ప్రజలతో టిడిపి – పార్టీలో 200 కుటుంబాలతో కొత్త శక్తి**




**ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు**

తెలుగుదేశం పార్టీ బలోపేత దిశగా చిట్టమూరు మండలంలో చేరికల జోరు కొనసాగుతోంది. గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చిట్టమూరు పార్టీ ఆఫీసులో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణపర్తి పర్తి కిషోర్ నాయుడు సూచనల మేరకు 200 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. చిట్టమూరు టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి, మండల నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలుగుదేశమే ముందుందని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల శక్తి టిడిపికే ఉందని పేర్కొన్నారు. ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే పార్టీ ధ్యేయమని వెల్లడించారు. ప్రజల విశ్వాసం పునరుద్ధరితమవుతుంది, టిడిపి వైపు సాగుతున్న ఈ ప్రవాహం భవిష్యత్తులో పార్టీ విజయాలకు నాంది అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్ల తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు. ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడపడం పార్టీలోని ప్రతి నాయకుడి బాధ్యత అని పేర్కొన్నారు. టిడిపి పాలన ప్రజల జీవితాలను మార్చిందని, అందుకే ప్రజలు తిరిగి అదే దిశగా మద్దతు తెలుపుతున్నారన్నారు. ప్రజల మద్దతు రోజురోజుకూ పెరుగుతుండటం పార్టీ ప్రజాదరణకు నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకొని టిడిపి మరోసారి చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. మండల అధ్యక్షులు గణపర్తి పర్తి కిషోర్ నాయుడు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కొరకే టిడిపి అంగీకారం ఉందని, ప్రజల విశ్వాసం తిరిగి తెలుగుదేశం వైపు మళ్ళుతోందని పేర్కొన్నారు.

ప్రజలకు అభివృద్ధి చేసి చూపినవారికే టిడిపి విశ్వసనీయతకు నిదర్శనం అని తెలిపారు. గ్రామీణ స్థాయిలో పార్టీ విస్తారంగా బలోపేతం అవుతోందని వివరించారు. టిడిపి పాలనలో ప్రజలు సజీవ అభివృద్ధిని చూడగలిగారని, అదే విశ్వాసంతో ప్రజలు మళ్లీ టిడిపి వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతం జరుగుతుందని చెప్పారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో 200 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. ప్రత్యేకంగా పార్టీ జెండాలు ఎగురవేసి, నినాదాలతో పరిసర ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, వాకాడు ఏఎంసీ డైరెక్టర్ మారం రెడ్డి జనార్ధన్ రెడ్డి, పార్లమెంటరీ తెలుగు యువత అధ్యక్షులు నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, మల్లం మాజీ సర్పంచ్ కామిరెడ్డి సునీల్ రెడ్డి, మల్లం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భారతమ్మ, బీసీ సెల్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచు రామచారి, వ్యవసాయ కమిటీ చైర్మన్ గండు బోయిన కస్తూరయ్య , వేణు రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు శివ కోటారెడ్డి, మండల కార్యనిర్వాహణ కార్యదర్శి ఆరూరు గిరినాయుడు, ఆరూరు గ్రామ పార్టీ అధ్యక్షులు నేలమల్లి ముత్తు రాజా, ఆరూరు సర్పంచ్ కాకి చెంగమ్మ భర్త ఏడుకొండలు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బల్లి ఉదయ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లూరు మణి, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు రషీద్, మేరుగాల మధుసూదన్ యాదవ్, గుణపాడు మధు రెడ్డి,పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.చివర్లో కొత్తగా పార్టీలో చేరిన సభ్యులు పార్టీ కండువాలు ధరించి ప్రజా నినాదాలు గళమెత్తారు.

# కాలుష్యాన్ని నియంత్రించండి

**ఏపీ జెన్ కో ఎండి కు అక్కల గాంధీ వినతి పత్రం**
**ఎండి ను కలిసేందుకు మూడు గంటలు నిరీక్షించిన అక్కల గాంధీ**



**ప్రజాభూమి ప్రతినిధి,ఇబ్రహీంపట్నం**

డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ బూడిద కాలుష్యంతో స్థానిక గ్రామాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వీలైనంత త్వరగా కాలుష్యాన్ని నియంత్రించాలని కోరుతూ జెన్ కో ఎండి నాగలక్ష్మి కు వినతిపత్రం సమర్పించారు జనసేన మైలవరం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ). డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ సందర్శనకు బుధవారం నాడు ఏపీ జెన్కో ఎండీ నాగలక్ష్మి వచ్చారు. విషయం తెలుసుకున్న అక్కల గాంధీ మరియు జనసేన నాయకులు ఆమెను కలిసి స్థానిక గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్య సమస్యలను వివరించారు. ముఖ్యంగా తాగే నీరులో బూడిద కలవటం, స్థానిక లారీ ఓనర్స్, డ్రైవర్స్ ఫ్రీ లోడింగ్, కాలుష్య బాధిత గ్రామాలకు రావాల్సిన సిఎస్ఆర్ నిధులు పలు అంశాలపై ఆమెకు వివరించారు. సమస్యల పరిష్కారానికి నిధుల విడుదలకు తన వంతు కృషి చేస్తానని ఎండి అక్కల గాంధీకి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బోలియాశెట్టి శ్రీకాంత్, కార్యదర్శి చింత లక్ష్మి ,సెంట్రల్ ఆంధ్ర కమిటీ మెంబర్ యర్రంశెట్టి నాని, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ పోరాట యోధుల బాటలో నడిచి ఆశయాలు సాధిద్దాం..

**కూనవరం ప్రజాభూమి ప్రతినిధి:**



మండలంలోని శ్రీ మార్త శ్రీరాంమూర్తి భావన్ లో బత్తుల భీస్మా రావు 40 వర్ధంతి ఆవుల నాగమయ్య 24 వ వర్ధంతి ని నిర్వహించారు.ఆవుల నాగమయ్య చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య పూల మాల వేసి నివాళి అర్పించారు.బత్తుల భీస్మారావు చిత్ర పటానికి సీనియర్ నాయకులు తలగాని నాగరాజు పూల మాల వేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నాగమయ్య 4 సార్లు సొసైటీ ప్రెసిడెంట్ గా చేసారని 1 సారి వైస్ ఎంపీపీ గా పని చేసారని గుర్తు చేసారు. అటవీ హక్కుల చట్టాల కోసం పోరాడరని అన్నారు.గిరిజన చట్టాల అమలు కోసం కృషి చేసారని గుర్తు చేసారు. బ్యాంబు కార్మికుల పోరాటాలు,సంతల్లో గిరిజనులకు జరిగే మోసాల పట్ల స్పందించి పోరాటం చేసే వారని అన్నారు అటువంటి పోరాట వీరుల బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, మడకం నాగమణి గడ్డిపాటి షణ్ముకేశ్వరావు, తమ్మయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, గర్నేటి సీతయ్య, మడకం జోగయ్య,కన్నయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు: ముఖేష్ కుమార్ మీనా

## అమరావతిలో అబ్కారీ శాఖ పై రాష్ట్ర స్థాయి సమీక్ష

## అక్రమార్జనకు పాల్పడితే తీవ్ర పరిణామాలు

**అమరావతి ప్రజా భూమి ప్రతినిధి**

విధి నిర్వహణలో అలసత్వాన్ని ప్రదర్శించే వారిపై కఠిన చర్యలకు వెనుకాడబోమని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (సాధారణ పరిపాలన – రాజకీయం, అబ్కారీ, గనులు ) ముఖేష్ కుమార్ మీనా హెచ్చరించారు. ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. మంగళగిరి ఆబ్కారీ కమీషనర్ కార్యాలయంలో బుధవారం ఆయా జిల్లాల ఆబ్కారీ అధికారులు, అసిస్టెంట్, డిప్యూటీ కమిషనర్ల తో రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ ములకల చెరువు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. నేరం జరిగిన సందర్భంలో పాటించాల్సిన సాధారణ ప్రోటోకాల్ ను అనుసరించక పోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకపై రాష్ట్ర స్థాయిలో అబ్కారీ కమీషనర్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ లు 15 రోజులకు ఒకసారి, ముఖ్య కార్యదర్శిగా తాను నెలకు ఒకసారి అన్ని విషయాలపై సమీక్ష నిర్వహిస్తామన్నారు.

ఆబ్కారీ శాఖలో వ్యవస్థీకృత అవినీతి అంటూ పత్రికలలో కథనాలు వస్తున్నాయని, ఏ ఒక్కరు అక్రమార్జనకు పాల్పడినా తీవ్ర పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ వ్యవహారాలలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారని చెప్పారు. అబ్కారీ శాఖ అధికారులు అన్ని వ్యవహారాలలో సూక్ష్మ స్థాయి పరిశీలన అలవరుచుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో చేస్తున్న సమీక్షలు సర్కిల్ స్థాయిలో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కమీషనర్ ను ఆదేశించారు. అధికారులు సాధారణ వివరణలు ఇవ్వటం మానుకోవాలన్నారు. స్పష్టతతో కూడిన సమాధానాలను మాత్రమే ఇకపై ఆశిస్తానని హితవు పలికారు.




పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని అధికారుల పనితీరు సక్రమంగా లేకపోవటం పట్ల అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇదే తీరుగా ఉన్న మరో నాలుగు జిల్లాల అధికారులను సైతం మందలించారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలని కోరారు.అబ్కారీ శాఖ సంచాలకులు చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ వాస్తవ ఉత్పత్తి సామర్థ్యం , కల్లు విక్రయాల పరిణామం లను తరచూ గమనిస్తూ ఉండడం తప్పనిసరన్నారు. రానున్న రెండు రోజుల్లో ఈ అంశం పై జిల్లాస్థాయిలో పూర్తి డేటాతో నివేదిక కావాలన్నారు. వివిధ స్థాయిలలో ఉన్న క్రమ శిక్షణ కేసుల పరంగా నిబంధనల మేరకు విచారణ జరిపి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. పర్మిట్ రూమ్ లైసెన్స్ ఫీజు బకాయిలు వసూలు చేయాలని ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ రాష్టంలో విక్రయించే ప్రతి మద్యం సీసా తప్పని సరిగా సురక్షా యాప్ లో నమోదు చేయాలని సూచించారు. నవోదయం 2.0 అమలుకు సంబంధించి శ్రీకాకుళం, మన్యం జిల్లా లో కొంత బాధ్యతా రాహిత్యం కనిపిస్తుందన్నారు. సుంకం చెల్లించని మద్యం, నాటు సారా, నకిలీ మద్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కమీషనర్ దేవ కుమార్, సంయుక్త కమిషనర్లు అనుసూయ దేవి, నాగలక్ష్మి, అరుణ రావు, ఓఎస్డీ చంద్ర శేఖర నాయుడు, పూర్వపు జిల్లాల ఉప, సహాయ కమిషనర్లు, జిల్లా అబ్కారీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉంది

## - డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

**ప్రజాభూమి, వేంపల్లె**



కాంగ్రెస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని, రాబోవు రోజులు కాంగ్రెస్ పార్టీ అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.

కడప నగరానికి చెందిన అబ్దుల్ రవూఫ్ ఇటీవలనే యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా రవూఫ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖాజా మైనుద్దీన్ వేంపల్లి లో డాక్టర్ తులసి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, చట్టంలోని అంశాలు అమలు చేయకుండా తీరని ద్రోహం చేసిందని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, విభజన చట్టంలోని అంశాలు అమలు కావాలన్నా, రాష్ట్రం ప్రగతి పథంలో పయనించాలన్నా అది కాంగ్రెస్ తోనే సాధ్యమని తులసి రెడ్డి వారితో అన్నారు. క్రమశిక్షణతో, అంకితభావంతో, ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేయాలని తులసి రెడ్డి వారికి హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, రమణ, నాగరాజు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి నాడు అంధకారంలో అర్ధనారీశ్వరాలయం

**ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్**



శ్రీకాళహస్తి పట్టణం, కార్తీక పౌర్ణమి నాడు శ్రీ అర్ధనారీశ్వర స్వామి వారి దర్శనానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అక్కడి పరిస్థితులు చూసి తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మహిళలు అధిక సంఖ్యలో వచ్చే కార్తీకమాసం నాడు స్వామివారి ఆలయంలో కనీసం విద్యుత్తు సరఫరా కూడా లేకపోవడం చాలా బాధాకరమన్నారు. శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో ఉన్న శివాలయానికి చియ్యవరం గ్రామ నుండి విద్యుత్ సరఫరా ఇవ్వడం అందులో పర్వదినం రోజు విద్యుత్ లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామివారి ఆలయానికి వెళ్లే రోడ్డు సరిగ్గా లేక అక్కడికి వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జారిపడటం చూస్తుంటే ఈ పాపంకి కారకులైన వారిని శివయ్య కఠినంగా శిక్షిస్తాడని అన్నారు. స్వామివారి ఆలయానికి వెళ్లే రోడ్డుకు ఇరు వైపులా పది వేల లోడ్లు ఇసుక దోచుకుని కనీసం పది లోడ్లతో కూడా స్వామివారి ఆలయం రోడ్లు వేయాలనిపించలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి అనుబంధం ఆలయాల పై శ్రద్ధ లేని ఈవో దేవస్థానం ఏసి రూమ్ లో కూర్చుని కలెక్షన్లకే పరిమితమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శివయ్య భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్న దేవస్థానం ఈవో దీని పై 24 గంటల్లో సమాధానం చెప్పాలని లేకుంటే ధర్నాకి దిగుతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉత్తరాజి సర్వణ కుమార్, కంట.ఉదయ్ కుమార్, కొల్లూరు.హరి నాయుడు, టైలర్.శ్రీను తదితరులు పాల్గొన్నారు...

# కొత్త అంబులెన్సు బహూకరణ



**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**

ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తులకు ఆరోగ్యఅత్యవసర పరిస్థితి ఏర్పడితే ఆసుపత్రికి తీసుకెళ్లే నిమిత్తం ఆధునిక సదుపాయాలు గల కొత్త అంబులెన్సును ఈరోజు ఉదయం – హైదరాబాద్ కు చెందిన ఒక ఫార్మశీ కంపెనీ యాజమాన్యం దేవస్థానంకి అందించారు.ఉదయం 9 గంటలకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వాహణాధికారి వి. కె శీనా నాయక్ నూతన అంబులెన్సు కు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.చైర్మన్ రాధాకృష్ణ (గాంధీ )మాట్లాడుతూ ఇటీవల దేవస్థానంనకు ఒక అధునాతన అంబులెన్సు ఒక దాత ఇవ్వగా అది భక్తుల భద్రత నిమిత్తం ఘాట్ రోడ్ వైపు ఉంచామని, మహా మండపం వైపు కొండ దిగువున భక్తులకు ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే క్రింద నుండి అంబులెన్సు కావలసిఉండటంతో దేవస్థానం సిబ్బంది దాతలను సంప్రదించి విరాళం తేవడం హర్షనీయమని అన్నారు.ఈవో శీనా నాయక్ మాట్లాడుతూ....ఈ అంబులెన్సు మహా మండపం వద్ద ఉంటుందని, భక్తుల భద్రత కోసం స్వల్ప కాలం లో అన్ని సౌకర్యాలు ఉన్న రెండు అధునాతన అంబులెన్సుల ఏర్పాటు జరగటం అభినందనీయమని ఇద్దరు ఉద్యోగులు దీనికోసం శ్రమించారని వారికి అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలమండలి సభ్యులు గూడపాటి సరోజినీ దేవి, రాఘవ రాజు, దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శోభాయమానంగా ఇంద్రగిరి ప్రదక్షిణ

## విశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**



పౌర్ణమి సమయాన ఆది దంపతులు భక్త జనాలకు కనువిందు చేస్తూ అనుగ్రహిస్తూ పురవీధుల్లో విహరించారు. విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం ఇంద్రకీలాద్రి గిరిప్రదక్షిలు అత్యంత వైభవంగా శోభాయమానంగా కొనసాగింది. అమ్మవారి గిరి ప్రదక్షిణ ప్రారంభానికి ముందు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శ్రీనానాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించి, దృష్టి దోష నివారణకు గుమ్మడికాయను కొట్టారు. ఆలయ స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ ముఖ్య అతిధులు శ్రీనివాస్ శాస్త్రి తో కలిసి భక్తులతో శ్రీ అమ్మవారి గిర్ని ప్రదక్షిణకు పాద యాత్రగా ముందుకు సాగారు. వేకువజామునే వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



# కందుకూరి రాజ్యలక్ష్మి మహిళలందరికీ ఆదర్శం

## - హితకారిణి సమాజం చైర్మన్ డా. యాళ్ళ ప్రదీప్ సుకుమార్

**ప్రజాభూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం,**



శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి జయంతి సందర్భంగా హితకారిణి సమాజం చైర్మన్ డా. యాళ్ళ ప్రదీప్ సుకుమార్ ఘనంగా నివాళు లర్పించారు. బుధవారం ఉదయం స్థానిక వై. జంక్షన్ వద్దనున్న ఆనంద గార్డెన్స్‌లో కందుకూరి వీరేశలింగం మరియు కందుకూరి రాజ్యలక్ష్మి సమాధి మందిరం వద్ద బోర్డు డైరెక్టర్లతో కలిసి ఆయన జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ప్రదీప్ సుకుమార్ మాట్లాడుతూ, కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా సాధికారతకు మార్గదర్శకురాలన్నారు. కందుకూరి వీరేశలింగం చేసిన సమాజ సంస్కరణ కార్యక్రమాల వెనుక ఆయన సతీమణి రాజ్యలక్ష్మి తోడ్పాటు ఎంతగానో ఉందన్నారు. వితంతువులను చేరదీసి చదువు చెప్పేవారన్నారు. మహిళా అభ్యున్నతికి ఆమె చూపిన చొరవ మహిళలందరికీ ఆదర్శమన్నారు. తదుపరి ఎస్.కె.ఆర్ ఎంబీఏ మహిళా కళాశాల విద్యార్థినులతో మాట్లాడుతూ, విద్యతో పాటు సేవాభావం కలగలిపితేనే సమాజ అభివృద్ధి సాధ్యమని సూచించారు.ఈ కార్యక్రమంలో బోర్డు డైరెక్టర్లు మేడపాటి సాయి భాగ్యలక్ష్మి, అనంత సత్య నాగవల్లి, కిలారి లక్ష్మి, టిడిపి నాయకులు విశ్వనాథరాజు, హితకారిణీ సమాజం, ఎస్. కె.ఆర్ ఎం.బీ.ఏ, డి.యి.డి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 8న రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతి

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి**



ఈ నెల ఎనిమిదో తేదీన భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేసినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. భక్త కనకదాస జయంతిని రాష్ట్ర స్థాయి ఉత్సవాన్ని అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఉత్సవానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలని ఆ ఉత్తర్వులు ప్రభుత్వం పేర్కొనట్లు మంత్రి సవిత వెల్లడించారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనలతో సమాజంలో అసమానతులపైనా, కుల వ్యవస్థపైనా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కనకదాస చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. అటువంటి మహానీయుని జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఆనందకరమన్నారు. గతేడాది అనంతపురంలో భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయింతిని నిర్వహించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.

ప్రజాభూమి

జనరల్

గురువారం, నవంబరు 06, 2025 18

# పార్టీలకతీతంగా పట్టణాభివృద్ధి

## -త్వరలో రూ.92.5 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

## -సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాజకీయ పార్టీలకతీతంగా హిందూపురం పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తో కలిసి చైర్మన్ వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ ఎమ్యూనిటీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. హిందూపురం పట్టణ సమగ్రాభివృద్ధి కోసం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ.92.5 కోట్ల ప్రత్యేక నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో ఈ పనులకు బాలకృష్ణ భూమిపూజ చేసి ప్రారంభిస్తామన్నారు. ఈ నిధులతో వార్డుల్లో కనీసం మౌలిక సదుపాయాలైన రహదారులు, మురుగు కాలువలతో పాటు లైటింగ్ తదితర అభివృద్ధి పనులు చేపడతామన్నారు. దీనికి సంబంధించి వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఎమ్యూనిటీ కార్యదర్శులు వార్డ కౌన్సిలర్లు, ఇన్చార్జిలతో సమన్వయం చేసుకొని ఎక్కడెక్కడ ఏ అభివృద్ధి పనులు చేపట్టాలో నివేదికను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ప్రతిపక్ష నేత ఆసిఫుల్లా, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దస్తగిరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వాణి, లోకేష్, మదన్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్లు జనార్ధన్, శంకర్, సచివాలయ ఎమ్యూనిటీ కార్యదర్శులతోపాటు వార్డు ఇన్చార్జిలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ ఉమా మహేశ్వరుని కళ్యాణోత్సవం



## ఘనంగా గోపూజ మహోత్సవం

ప్రజాభూమి,పులివెందుల
పట్టణంలోని ఉమామహేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసంలో గురు జంగమ వీరశైవ లింగాయతి సంఘం ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆకు పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా బుధ వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని సిరిగిరి పెద్దమల్లప్ప కుటుంబ సభ్యులచే కన్నుల పండుగగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయ అర్చకులు మఠం భీమ లింగమూర్తి స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణతో పూజలు



నిర్వహించారు. అనంతరం శ్రీ ఉమామహేశ్వరుడి ఉత్సవ విగ్రహా లను ప్రత్యేకంగా అలంకరించి సిరిగిరి పెద్దమ్మ కుటుంబ సభ్యులు రెడ్డి బాబు అన్నపూర్ణ కిషోర్ బాబు దీప్తిల చేతులమీదుగా కళ్యాణాన్ని వేద పండితులు, అర్చకుల మంత్రోచ్ఛారణాల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తులకు విరుపాక్షి,బసవరాజు విరుపాక్షి శాంతి ఆధర్వంలో భోజనం ప్రసాదం ఏర్పాటు చేశారు.ఘనంగా గోపూజ మహోత్సవంస్థానిక ఉమామహేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భర్తల గంగాధర్, బత్తల మమత ల ఆదరణలో గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మఠం భీమలింగమూర్తి గోమాతకు ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోమాతను పూజించడం వలన సకల దేవుళ్ళను పూజించిన పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం.

# ఈనెల 11న అద్దెకు మున్సిపల్ గదులు బహిరంగ వేలం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించి మునిసి పల్ కాంప్లెక్స్ లో ఖాళీగా ఉన్న గదులను ఈనెల 11న అద్దెకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ముందుగా ఈనెల 7వ తేదీ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ప్రకటించామని కానీ, కొన్ని అనివార్య కారణాలవల్ల ఈ నెల 11 మంగళవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపా రు.ఆసక్తిగల వారు మున్సిపాలిటీలో 100 రూపా యలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు నియమ నిబంధనలు, ఖాళీ గా వున్న షాప్ రూముల వివరములు తెలుసుకునేం దుకు మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత రెవెన్యూ అధికారిని సంప్రదించాలని ఆయన కోరారు.

# నాగేంద్రను ప్రభుత్వం ఆదుకోవాలి

## అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ఫర్నిచర్ షాప్ యజమానిని పరామర్శించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఫర్నిచర్ షాప్ యజమాని నాగేంద్ర ను ఎంపీ అవినాష్ రెడ్డి బుధవారం పరామర్శించారు.అవినాష్ రెడ్డి అగ్ని ప్రమాదానికి గల కారణాలను నాగేంద్ర ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నాగేంద్ర పేదవాడని జీవనాధారమైన సోపాల దుకాణం షార్ట్ సర్క్యూట్తో కాలిపోవడం చాలా బాధాకరమన్నారు. వెంటనే ప్రభుత్వం నాగేంద్ర ను ఆదుకోవాలని, అధికారులు కాలిపో యిన దుకాణానికి సంబంధించిన అంచనాను వేసి ప్రభుత్వానికి నివేదికను పంపించాలన్నారు. త్వరగా నాగేంద్ర కు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ విషయాన్ని ఆయన చరవాణిలో అధికారులతో మాట్లాడారు.

# ఘనంగా ముగిసిన గండి అంజన్న పవిత్రోత్సవాలు



ప్రజాభూమి, చక్రాయపేట
రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం నాటికి స్వామి వారి పవిత్రోత్సవాలు ఘనంగా ముగిశాయని ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య, పాలకమండలి ఛైర్మన్ కావలి కృష్ణతేజ లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి నేతృత్వంలో తిరుమలకు చెందిన పాంచారాత్రాగమ పండితులు బీవీ రామానుజాచార్యులు వారి శిష్య బృందంచే వేద మంత్రోచ్చారణతో, తాలమేళాల నడుమ త్రికాల ఆరాధన, పంచసూక్త హోమం, మాన్యు సూక్త హోమం, ఆంజనేయ స్వామి మూల మంత్ర హోమం, సుదర్శన హోమం,పవిత్ర విసర్జన, సోమకుంభ, ఉద్వాసన,మహా పూర్ణాహుతి, మహా కుంభ ప్రోక్షణ, నివేదన, శాత్తుముర్రై, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగిందన్నారు. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు మధ్యాహ్నం అన్నదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, ముఖ్య అర్చకులు గోపాలాచార్యులు సహాయ అర్చకులు రఘు స్వామి, వేదపారాయణదార్ రామ్మోహన్ శర్మ, పాలకమండలి సభ్యులు బిందు సాగర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య పూజేశ్వర కోనలో భారీ వర్షం

## – తగ్గిన భక్తుల రద్దీ

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం కార్తీక పౌర్ణమి సందర్భంగా నిత్య పూజేశ్వర కోనకు వచ్చే భక్తుల రద్దీ ఈసారి భారీ వర్షాల కారణంగా తగ్గింది. ఈ విషయాన్ని ఆలయ ఇన్స్పెక్టర్ జనార్ధన్ తెలిపారు బుధవారం సాయంత్రం మండల కేంద్రమైన సిద్ధవటంలో మీడియాతో మాట్లాడిన ఆయన, "నిత్య పూజేశ్వర కోన ప్రాంతంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల ప్రభావంతో వంకలు ఉప్పొంగి రవాణా అంతరాయం ఏర్పడింది. దీంతో భక్తులు ఆలయానికి తక్కువ సంఖ్యలో చేరుకున్నారు" అని వివరించారు వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తులపై కడప ఆర్ అండ్ బి అధికారులతో చర్చలు జరిపామని, పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాపు నాయకుడు కేపి. వెంకట రమణ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు కడప జిల్లా అధ్యక్షులు కేపి. వెంకట రమణ పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఆయన అభిమానులు వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో అభిమానులు కేక్ కట్ చేసి, ఒకరినొకరు స్వీట్లు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ కేపి. వెంకట రమణ కాపు సమాజ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాటాలు సాగిస్తున్న ప్రజానేత అని తెలిపారు. పేదల కోసం, విద్యార్థుల కోసం, సమాజ



అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. అతని నాయకత్వం ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించే దిశగా ముందుకు సాగుతోందని, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో మరింత కీలక పాత్ర పోషించే వ్యక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అలాగే కాపు సమాజ హక్కుల సాధనలో, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన మరెన్నో ఉన్నత స్థానాలు అలంకరించి,



ప్రజలకు సేవ చేస్తూ పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దాసరి రవిశంకర్, శివ,రాజశేఖర్ రెడ్డి, హరి, నాగమల్లిఖార్జున, చిన్న, శివశంకర్, బాబా ఇనాయతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం

ప్రజాభూమి,పులివెందుల
మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయటం దుర్మార్గమని సింహాద్రిపురం మండలం వైసిపి నాయకులు పేర్కొన్నారు బుధవారం సింహాద్రిపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి,సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి జిల్లా కార్యదర్శి సాకం నీలవర్ధన్ రెడ్డి,మాజీ మార్కెట్యార్డ్ చైర్మన్ రాంమోహన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ చెన్నకేశవరెడ్డి,వి.సుదర్శన్ రెడ్డి, కృష్ణారెడ్డి,శ్రీనివాసుల రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి, తిరుమ ణి రెడ్డి , రఘునాథరెడ్డి , సర్పంచ్ రామ్మోహన్ , అన్నం సురేష్ , మైనారిటీ నాయకులు షబ్బీర్ , గౌస్ ,ముల్లా బిలాల్ , గౌస్ పీర్ , బహదూర్ , మాబు ఎస్సీ నాయకులు ప్రసాద్, గంగాధర్ ల ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



వైసీపీ శ్రేణులు మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మెడికల్ కళాశాలలో పేద, మధ్యత రగతి వర్గాల పిల్లలకు వైద్యం, విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటీ కరణ ఆలోచనతో వారు వైద్య, విద్యకు దూరమవుతారని గ్రామాల్లో అవగాహన కల్పించడం కోస మే ఈ కోటి సంతకాల సేకరణ అని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

ఇల్లు లేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు
కూటమి నాయకులైన ముందుకు వచ్చి ఈ ఇండ్లను పూర్తి చేయించాలి



పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని నిరుపేదల కోసం ఇల్లు నిర్మించేందుకు జగనన్న కాలనీ లో 8000 వేల పైచిలుకు ఇండ్లను శాంక్షన్ చేసి నిర్మాణం చేపట్టడం జరిగిందని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవ ర్గ ఇన్చార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి జగనన్న కాలనీలోని ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇండ్లను కూటమి నాయకులు ముందుకు వచ్చి వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఇండ్లు లేక చాలామంది బాడుగలు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కాలనీలో కొన్ని రూములకు స్లాబ్ లేచారని, మరి కొన్ని రూములకు గోడల వరకే నిలిచిపోయాయని, మరి కొంతమందికి సంబంధించిన స్థలాల్లో పునాదులు మాత్రమే వేయడం జరిగిందన్నారు. మరి కొంత మందికి సంబంధించిన స్థలాలలో వారికి కేటాయిం చిన నెంబర్ రాళ్లు మాత్రమే దర్శనమిస్తున్నాయ న్నారు. ఇన్ని వేల ఇళ్లను గత ప్రభుత్వంలో గుత్తే దారులు నిర్మించలేకపోవడం చాలా బాధాకరమ న్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు ముందు కొచ్చి అసంపూర్తిగా నిలిచిపోయిన ఇండ్లను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తే ప్రజలు జీవితాంతం తలుచుకుంటూ ఉంటారన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు ముందుకు వచ్చి అసంపూర్తిగా నిలిచిపోయిన ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండలాధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి, పులివెందుల మండలాధ్యక్షు లు శివ కళ్యాణ్ రెడ్డి,లింగాల మండలాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్దుల్, పులివెందుల పట్టణ మహిళా అధ్యక్షులు విజయ,నాయకులు మాబు, బద్రీనాథ్, రాఘవయ్య తుపాకుల సాయి కుమార్ తధీతరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాలతో ప్రైవేటీకరణను అడ్డుకుందాం

## – జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె
ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విధానాన్ని కోటి సంతకాలతో అడ్డుకుందామని, ప్రజా వ్యతిరేక పాలన పట్ల ఖండిస్తామని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి అన్నారు. బుధ వారం మండల పరిధిలోని బక్కన్నగారిపల్లి గ్రామం లో ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రజల నుంచి సంతకాల సేకరణ చేశారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మెడికల్ కాలేజీల నిర్వహణ బాధ్య త ప్రైవేట్ పరం చేయడానికి ఖండిస్తూ.. సంతకాల ద్వారా వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్ఆర్సీపి పాలనలో మాజీ సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి వైద్య, విద్యా రంగానికి పెద్ద పీట వేసిందన్నారు. అందుకు అనుగుణంగా సుపరిపాలన అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా, పేదల పట్ల చిత్తశుద్ధితో వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు 17 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని తెచ్చి, ఆ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తోందని, దీంతో పేద విద్యార్థులకు వైద్య విద్య, పేద ప్రజలకు ఉచిత వైద్యం దూరమయ్యే అవకాశం ఎంతైనా ఉందన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని, లేకుంటే భవిష్యత్ తరాలకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లయ్య, వైసీపీ జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు ఆర్ఎల్వీ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, ఎస్టీ సెల్ జిల్లా మెంబర్ బుక్కే శ్రీను, ఎస్టీ సెల్ కన్వీనర్ రవి నాయక్, ఎంపిటిసి వరాలు, నాయకులు శ్రీరాములు, నాగసుబ్బయ్య, బయన్న, చౌడయ్య, రామాంజీ, రమేష్, అంజీ, నారాయణ, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

## సమాజానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు చాలా అవసరం

## డీఎస్పీ మురళి నాయక్

ప్రజాభూమి,పులివెందుల
ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి అని డీఎస్పీ మురళి నాయక్ అన్నారు. బుధవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్వర్యంలో నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ క్యాంప్ యూనిట్ ఒకటి కార్యక్రమాల ముగింపు సభ కార్య క్రమానికి పులివెందుల డీఎస్పి మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలలో ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్ల కృషి ప్రశంసనీయని,నేటి సమాజం లో స్వార్థం పెరిగిపోయిందని, నేరాలు పెరిగిపోయాయని, వాటి అన్నింటి పై అవగాహన కలిగి ప్రజలను చైతన్యవంతులు చేయడం మన లాంటి విద్యావంతుల పాత్ర,బాధ్యత ఎంతో ఉందని పేర్కొన్నారు..స్పెషల్ క్యాంప్ ను విజయ వంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు, కో ఆర్డినేటర్, ట్రైనర్లను అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాసులు,ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత, జన విజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి పి. సనావుల్లా ఆధ్వర్యంలో మహిళా సాధికారత కార్యక్రమాలను నిర్వహించా రు.ఈ క్యాంప్ సర్టిఫికేట్ పత్రాల బహుకరణ కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక సనావుల్లా మాట్లాడుతూ గెలుపు నీ లక్ష్యం అయితే ప్రపంచం కూడా నీ ముందు తలవంచుతుంది. ఆడపిల్ల అంటే బలహీనత కాదని, ధైర్యానికి పట్టుదలకు నిర్వచనమని, లక్ష్యానికి కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ మనము నిలబడే ప్రదేశం చిన్నదైనా మనస్ఫూర్తిగా ఆకాశాన్ని తాకాలని, ఆడపిల్లలు తమ ప్రతిభతో ఇంటిని వెలిగించగలదని, తన పట్టుదలతో ప్రపంచాన్ని జయించగలరని. అలాగే వాలంటీర్లను ఉద్దేశించి సమాజానికి సేవ చేయడంతో పాటు విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలియ తెలియజేశారు.అనంతరం విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ సర్టిఫికెట్స్ బహుకరిం చారు.క్యాంప్ లో విద్యార్థినిలునృత్యాలతో, పాట లు, ప్రసంగాలు అందరిని అలరించాయి. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.బాల నారాయ ణ, ప్రధానోపాధ్యాయులు బి. సుధాకర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, యూనస్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



